ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 190 పేజీలు: 14 వెల: 8.00

**చెలామణిలో లేని 334 పార్టీలు రద్దు**

**భారీ వర్షాలకు గోడకూలి 8మంది మృతి**

5లో



శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న హోంమంత్రి అనిత

## రాష్ట్ర వ్యాప్తంగా 'రాఖీ' శోభ

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి శోభ కనిపించింది. రాఖీ పండుగ సందర్భంగా సుదీర ప్రాంతాలనుంచి అన్న,తముళ్ళ కోసం చెల్లెళ్ళు తరలివచారు.అక్కా తమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల అనురాగానికి గుర్తు రాఖీపండుగ. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రతీక. సోదరికి జీవితాంతం కష్ట సుఖాల్లో తోడుంటానని సోదరుడు ఇచ్చే అభయమే రక్షాబంధన్. తరాలు మారినా, యుగాలు గడిచినా వన్నె తరగనిది ఈ పర్వదినం. ఈ >>2

# ఇక పేదరికంలేని ఎపి



శనివారం నెల్లూరులో పట్టాలు పంపిణి చేస్తున్న మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**2029 నాటికి పేదరికాన్ని పూర్తిగా తరిమేస్తాం**

**రాఖీ పండుగరోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణి సంతృప్తినిచ్చింది**

**నెల్లూరులో 633 మందికి వర్చువల్‌గా పట్టాలు పంపిణి చేసిన సిఎం చంద్రబాబు**

**నెల్లూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త-వైద్యం:** తమది పేదల ప్రభుత్వమని, 2029 నాటికి పేదరికంలేని సమాజమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నెల్లూరు 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వర్చువల్‌గా వీక్షించారు. ఈ కార్యక్రమానికి భగత్ సింగ్ కాలనీ నుంచి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమీషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డిశ్రీనివాసులురెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ఇద్దరు మహిళలకు పట్టాలను పంపిణీ చేయగా, సచివాలయ సిబ్బంది మొగిలిన మహిళలకు పట్టాలు అందించారు. థాంక్యూ సీఎం సార్, థాంక్యూ నారాయణ సార్ అంటూ లబ్దిదారులు ప్లకార్డులు, పట్టాలు చూపిస్తూ తమ ఆనందాన్ని సీఎంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు భగత్‌సింగ్ కాలనీ ప్రజలను ఉద్దేశించి వర్చువల్‌గా మాట్లాడారు. భగత్ సింగ్ కాలనీ ప్రజల ఇంటి పట్టాల సమస్యను మంత్రి నారాయణ తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సుమారు 40 సంవత్సరాలుగా పట్టాలు లేకుండా పేదలు పడుతున్న ఇబ్బందులను మంత్రి నారాయణ వివరించిన వెంటనే కేబినెట్ ఆమోదంతో పట్టాల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ సమర్ధవంతంగా నిర్వహించారని కొనియాడారు. పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పింఛన్లను ఇచ్చిన మాటప్రకారం క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33వేల కోట్లను పింఛన్లకు ఖర్చు చేస్తున్నట్లు సీఎం వివరించారు. అలాగే ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం అందించామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినట్లు చెప్పారు. దీపం గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామన్నారు. అన్నా క్యాంటీన్ల తిరిగి ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నట్లు చెప్పారు. ఈనెల 15 నుంచి మహిళలకు ఉచితబస్సు ప్రయాణ హామీని నెరవేర్చను >>2

## పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి



### ప్రభుత్వ కార్యాచరణ సిద్ధం: మంత్రి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారులను పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్(పీపీపీ)విధానంలో అభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఏపీ రోడ్లు.భవనాలశాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పష్టం చేసారు.ఆయన నేడు మీడియా విడుదల చేసిన సమాచారంలో పలు కీలక ప్రాంతాల్లో, రద్దీఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. సీఎం ఆదేశాలతో అధికారులు డీపీఆర్‌లు సిద్ధం చేసిన అధికారులు త్వరలోనే టెండర్లు పిలిచి, పనులను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. పీపీపీ విధానంలో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేస్తున్న గుజరాత్‌లో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, అధికారుల బృందం అధ్యయనం చేశారు. రాష్ట్రంలోని రోడ్లను 3రకాలుగా విభజించి డీపీఆర్ తయారీ, సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారు. మొత్తం 12,653 కిలోమీటర్ల మేర రహదారులు ఉండగా 10,200 కిలోమీటర్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. ఫేజ్2 కింద వాహన రద్దీ అధికంగా ఉండే 18 రోడ్లను 1,307 కిలోమీటర్ల మేరఅభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. వీటికి సంబంధించి 7 ప్యాకేజీలుగా విభజించి పనులను కట్టబెట్టారు. పీపీపీ రోడ్లకు కేంద్రం సైతం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కింద సాయం అందించే అవకాశం ఉండటంతో దీని కోసం ప్రయత్నిస్తున్నారు. పీపీపీ విధానంలో తొలిదశలో చిలకలపాలెం రామభద్రాపురం రాయగడ 130 కిలోమీటర్లు, విజయనగరం పాలకొండ 72కిలోమీటర్లు, కళింగపట్నం శ్రీకాకుళం పార్వతీపురం 113 కిలోమీటర్లు, నరసాపురం అశ్వారావుపేట 100 కిలోమీటర్లు, ఏలూరు జంగారెడ్డి గూడెం 51 కిలోమీటర్లు, మంగళగిరి తెనాలి నారా కోడూరు 40 కిలోమీటర్లు, బెస్తవారి పేట - ఒంగోలు 113 కిలోమీటర్లు, దామాజీపల్లి నాయినపల్లి క్రాస్ తాడిపత్రి 99 కిలోమీటర్లు, రాజంపేట -గూడూరు 95 కిలోమీటర్లతో పాటు మరికొన్ని కీలక రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.ఫేజ్1లోనే మరో 67 రోడ్లను 3,854 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. వీటిని నాలుగు ప్యాకేజీలుగా విభజించి సాధ్యాసాధ్యాలు, ఫీజిబిలిటీ నివేదిక తయారీ కోసం టెండర్లు పిలిచి అధ్యయనం చేయించారు. వీటిలో చాలా రోడ్లు పీపీపీ విధానంలో అభివృద్ధి చేసేందుకు అనుకూలంగా ఉన్నట్లు అధ్యయన కమిటీ తేల్చింది. వీటన్నింటితో డీపీఆర్ నివేదిక సిద్ధం చేశారు. దీనికి సీఎంకు ఆమోదం తర్వాత టెండర్లు పిలవనున్నారు. ఫేజ్ 2 కింద 175 రోడ్లను 5039 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు అధ్యయనం చేశారు. వీటిలో పీపీపీ విధానానికి అనుకూలంగా ఉన్న రోడ్లపై నివేదిక సిద్ధం చేశారు. మరోవైపు సీఎం చంద్రబాబు సూచనల మేరకు యలమంచిలి గాజువాక, గాజులమాండ్యం శ్రీసిటీ మధ్య పీపీపీ విధానంలో రహదారుల అభివృద్ధికి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పిపిపి విధానంలో రోడ్ల >>2

## సత్వర న్యాయంలో అగ్రస్థానమే లక్ష్యం

**రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చిన సిఎం చంద్రబాబు**

**కూటమి ప్రభుత్వంలో చట్టబద్ధ పాలన సాగుతున్నదని 'ఇండియా జస్టిస్' నివేదిక**

**విజయవాడ, ఆగస్టు9.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు సత్వర న్యాయం అందించటంలో ఏపీని నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజలకు న్యాయసహాయం, పోలీసింగ్ సహా వివిధ కేటగిరీల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో నిలవటంపై వచ్చిన కథనాలపై స్పందించిన సీఎం రాష్ట్ర ప్రజలకు భరోసా ఇస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ అంశాల్లో దేశంలో రెండో స్థానంలో ఏపీ కీలకమైన మైలు రాయిని అందుకున్నా సంతృప్తి చెందటం లేదని ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేంత వరకూ నిర్విరామంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సత్వర న్యాయం,పటిష్టమైన పోలీసింగ్ సహా వివిధ అంశాల్లో దేశంలోనే ఏపీ >>2



శనివారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గిరిజన సంక్షేమానికి ఏడున్నరవేల కోట్లు

### అన్ని జిల్లాలలో ఘనంగా ఆదివాసి దినోత్సవం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం రూ.7,557 కోట్ల కేటాయించిందని, వెనుకబడిపోతున్న ఆదివాసీలలో చైతన్యం తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావులతో కలిసి ఏకలవ్యుడు, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్టీల ఆరాధ్యదైవం సేవాలాల్, చెంచులక్ష్మి, వెన్నెలకంటి రాఘవ >>2



## రాఖీ పండుగవేళ ట్రాఫిక్ కష్టాలు

**జాతీయ రహదార్లపై గంటలపాటు నిలిచిపోయిన వాహనాలు**

**హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలతో నిండిపోయిన హైవే**

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రక్షబంధన్ పండుగ ప్రభావంతో పెద్ద సంఖ్యలో సోదరిమణులు తమ సొంతూళ్ళ దేశ,విదేశాల నుంచి తరలివచ్చారు.ఆ ప్రభావం జాతీయరహదారులపై పడింది. విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు సొంతూళ్లకు బయలుదేరడంతో 65వ జాతీయ రహదారంతా వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగరద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హాయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. పంతంగి, గట్టుభీమవరం,కీసర తదితర ప్రాంతాల్లో వద్ద వాహనాలు ఆగిపోయాయి,పాస్ట్ ట్రాక్ ఉన్న ఇంత రద్దీ ఉండటంఆశ్యర్యమన్పించింది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్‌వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో >>2

## రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లు

**1336 మీటర్ల లైన్లు నిర్మాణం**

**రూ.32982 కోట్లతో డిపిఆర్**

**పురోగతిలో అమరావతి ప్రాజెక్టు పనులు**



**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ మార్గాల్లో కొత్త రైల్వేలైన్ల నిర్మాణం, ప్రస్తుతమున్న లైన్లకు అదనంగా మరికొన్నింటిని కలిపి మొత్తం 1,336.60 కి.మీ. మేర రైల్వేలైన్ల నిర్మాణానికి సంబంధిత శాఖ అధికారులు రైల్వేబోర్డుకు ప్రతిపాదనలు పంపారు. అనంతరం వీటికి దాదాపు రూ.32,982 కోట్ల ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు.ఇందులో భద్రాచలం-కొవ్వూరు 70.30 కిలోమీటర్లు, ముద్దనూరు ,పులివెందుల,ముదిగుబ్బ, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కిలోమీటర్లు, అట్టిపట్టుపుత్తూరు 30 కిలోమీటర్లు (ఏపీ పరిధిలో) కలిపి మొత్తం 205.61 కిలోమీటర్ల కొత్త లైన్లు ఉన్నాయి. మిగిలినవి వివిధ ప్రధాన మార్గాల్లో రద్దీ పెరగడంతో అదనంగా రెండు, మూడో, నాలుగో లైన్ల నిర్మాణానికి అధికారులు డీపీఆర్‌లు సిద్ధం చేసి రైల్వేశాఖకు పంపారు. భద్రాచలం కొవ్వూరు కొత్తలైన్‌లో సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు 118.9 కిలోమీటర్లు నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంది. భద్రాచలం రోడ్డు నుంచి సత్తుపల్లి వరకూ ఇప్పటికే లైన్‌ను నిర్మించారు. మిగిలిన 118.9 కిలోమీటర్లలో తెలంగాణ పరిధిలో 48.58 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్ పరిధిలో 70.315 కిలోమీటర్లు ఉంది. ఈ మార్గం సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, పొంగుటూరు, చిన్నయ్య గూడెం, దేవరపల్లి వైపుగా కొవ్వూరు వద్ద విజయవాడవిశాఖపట్నం రైల్వేలైన్‌లో కలుస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ.1,695.71కోట్లు వ్యయం అవుతుందని >>2



**ఐరన్ ట్రాలీ, వాహనం ఢీ**

**తిరుపతి దర్శనానికి వెళ్తూ**

## ఐదుగురు మృత్యువాత

**ఉలవపాడు (నెల్లూరు), ఆగస్టు 9, ప్రభాతవార్త :** ఐరన్ ట్రాలీని వెనుక నుంచి తుఫాన్ వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ ఘటన మండలంలోని జాతీయ రహదారిపై >>2

## జెడ్పీటీసీ 'ఉప' ప్రచారానికి నేడు తెర

**అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న 'స్థానిక' సమరం**

**అందరి దృష్టి పులివెందులపైనే**

**కడప, ఆగస్టు 9, ప్రభాతవార్త బ్యూరో:** జడ్‌పిటిసి ఉప ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు ఉప ఎన్నికలు ఈ నెల 12న జరగనున్నాయి. పులివెందుల మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత ఇలాఖా కావడంతోపాటు ఒంటిమిట్ట కూడా ఉమ్మడి జిల్లా పరిధిలోకే ఉండడంతో ఈ ఎన్నికలను ఆ పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అదేవిధంగా ఎలాగైనా ఈ రెండు స్థానాలకు దక్కించుకుని సత్తాచాటాలని అధికార పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఇరుపార్టీలకు చెందిన నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అధికార పార్టీ తరఫున స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికల బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. అటు వైకాపా తరఫున కూడా ఆ పార్టీకి చెందిన ఎంపి అవినాష్‌రెడ్డితోపాటు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తదితర నేతలు ప్రచార బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జడ్‌పిటిసి ఎన్నికలపై అధినేతలే దృష్టి పెట్టడంతో ఉపసమరం అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలుపించుకునేందుకు రాష్ట్ర మంత్రులు, స్థానికంగా మకాం పెట్టారు. అందరి దృష్టి పులివెందుల జడ్‌పిటిసి ఎన్నికపైనే కేంద్రీకృతమైంది. 1995 నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్, వైసిపి పార్టీల తరఫున వైఎస్ కుటుంబ సభ్యులు బలపరచినే అభ్యర్థులే విజయం సాధిస్తూ వస్తున్నారు. ఈ సారి టిడిపి గట్టి పోటీ ఇస్తుండడంతో అందరి దృష్టి ఈ ఎన్నకపైనే పడింది. 2021లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలు వైసిపికి ఏకగ్రీవమయ్యాయి.అంతేకాక ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న పులివెందుల, ఒంటిమిట్ట మండలాలు ఉండే పులివెందుల, రాజంపేట నియోజకవర్గాల్లో వైసిపి నేతలే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అభివృద్ధి నినాదంతో ఒంటిమిట్టలో కూటమి ప్రచారం ముమ్మరం చేసింది. మరోవైపు వైసీపీ కూడా మండలంలో అనాదిగా తమకున్న పట్టును కోల్పోకుండా సర్వశక్తులు వడ్డీ ప్రయత్నాలు చేస్తోంది. టిడిపి బట్టి ముద్దు కృష్ణారెడ్డి గెలుపు కోసం రాష్ట్రమంత్రులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ,బీసీ జనార్దన్ రెడ్డి, ఎండి ఫరూక్,ప్రచారం నిర్వహించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు నేతృతంలో మండలంలో విస్తృతంగా శాప్ చైర్మన్ రవి నాయుడు, చిన్నతరహా ఖాది పరి శ్రమ శాఖ చైర్మన్ కేకే చౌదరి, ఎమ్మెల్యే పసుమర్తి అనురాధ, మాజీమంత్రి ప్రతిపాటి పుల్లారావు, ఇక పలువురు నేతలు ప్రచా రం చేశారు. వైసిపికి బలంగాఉన్న సాలాబాద్, మంటపంపల్లె ,పెన్న పేరూరు పంచాయతీలలో వైసీపీ నేతలను తమ వైపు తిప్పుకునేలా చేసి కూటమి సమీకరణలు మార్చేసింది.టిడిపి కి పడే ప్రతి ఓటు మండలం అభివృద్ధి కి దోహదం చేస్తుందనీ,దక్షిణ అయోధ్యగా ఒంటిమిట్టను తీర్చి దిద్దే బాధ్యత మాదేనని ప్రచారం చేశారు. కొత్త మాధవరం పంచాయతీలో కూడా వైసిపి కీలక నేత కూటమి వైపు మొగ్గేలా చేశారు. మన వైపు వైసిపి అభ్యర్థి ఇరగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి గెలుపుకోసం ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి,రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి విస్తృత ప్రచారం చేశారు. అలాగే కడప మేయర్ సురేష్ బాబు, >>2

10-8pg2exHMNWJQE.qxd:10-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1





శనివారం నెల్లూరులో పట్టాలు చూపుతున్న మహిళలు

# ఇక పేదరికంలేని ఏపి

>> న్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి పేదలకు అండగా నిలిచేందుకు పీ 4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, సుమారు 15 లక్షల బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ఈనెల 19న ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం చెప్పారు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేర్చిన సీఎంకు భగత్ సింగ్ కాలనీ నిరుపేదల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో భగత్ సింగ్ కాలనీ వాసులకు పట్టాలు ఇస్తామని ఇవ్వలేదని, ఎన్నికలకు మూడు నెలల ముందు పట్టాలిచ్చారని, అవి బ్యాంకులకు తీసుకెళ్తే బ్యాంకు వారు చెల్లవని చెప్పిన విషయాన్ని మంత్రి సీఎంకు వివరించారు. ఈ సమస్యను మీ దృష్టికి తీసుకురాగా, తమరి ఆదేశాల మేరకు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 1430 మందికి పట్టాలివ్వాల్సి ఉండగా తొలి విడతలో 633 మందికి పట్టాలు ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే పట్టాలిస్తామన్నారు. అలాగే నెల్లూరులో చాలా మంది ప్రభుత్వ స్థలాల్లో ఉంటూ పట్టాలు కావాలని, తమరి దృష్టికి తీసుకెళ్లమని కోరారన్నారు. వారందరికి కూడా తమరి ఆదేశాల మేరకు కోర్టు సమస్యలు లేని భూములకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణ స్పష్టం చేశారు.

తొలుత షబిహా, మస్తానమ్మ అనే భగత్ సింగ్ కాలనీ మహిళలతో సీఎం వర్చువల్‌గా మాట్లాడారు. వారు పొందుతున్న ప్రభుత్వ పథకాలను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమకు పట్టాలిచ్చి తమ కలను నెరవేర్చిన సీఎంకు, మంత్రి నారాయణకు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు సూపర్ సిక్స్ హామీలైన పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందాయని వారు సీఎంకు వివరించారు. అసలు తమ ఇళ్లే పోతాయనుకుని భయం భయంగా గడుపుతున్న తమకు ధైర్యం చెప్పి ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు అందించిన సీఎంకి, మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని తమ కృతజ్ఞతలను తెలిపారు. చివరిగా మంత్రి నారాయణ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, తహశీల్దార్ షఫీ మాలిక్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, 53,54 డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇన్‌చార్జ్ ఖాదర్ భాష, యువత అధ్యక్షులు ముస్తాక్, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు, భగత్ సింగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఐరన్ ట్రాలీ, వాహనం ఢీ

>> చాగొల్లు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి 1.50 గంటలకు జరిగింది. అందిన వివరాల మేరకు పిడుగురాళ్ల మండలం కొత్తగణేషపురానికి చెందిన సుభాషిణి, వెంకటనర్సమ్మలు తుఫాన్ వాహనంలో తిరుపతికి వెళ్తున్నారు. మార్గమధ్యంలో చాగొల్లు సమీపంలోకి ప్రమాద స్థలంలో పడి ఉన్న మృతదేహం రాగానే ముందు వెళ్తున్న ఐరన్ ట్రాలీని ఢీకొట్టారు. దీంతో సుభాషిణి, వెంకట నర్సమ్మలు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు అంబులెన్స్‌లో కావలి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండటంతో మార్గమధ్యంలో అభిరాం(3)మృతి చెందారు. మరో ఇద్దరు క్షతగాత్రులు రుక్మిణి, శ్రీనివాస రావులను మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఇరువురు శనివారం ఉదయం మరణించారు. దీంతో మృతులసంఖ్య ఐదుకు చేరింది. ఉలవపాడు సీహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించి మృతుల బంధువులకు మృతదేహాలను అప్పగించారు. తుఫాన్ వాహనంలో మొత్తం 8మంది పెద్దలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై అంకమ్మ, రోడ్డు సేఫ్టీ సిబ్బంది అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# ఆడబిడ్డల అండే నాకు బలం: సీఎం చంద్రబాబు

### చంద్రబాబు కోసం 108 దేవాలయాల్లో సంకీర్తనా గానం చేసి మొక్కు చెల్లించుకున్న గాయని వరలక్ష్మి

**విజయవాడ ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీకి చంద్రబాబు సీఎం అయితే 108 దేవాలయాల్లో సంకీర్తనా గానం చేస్తానని మొక్కుకున్న గాయని వరలక్ష్మి ముఖ్యమంత్రిని కలిశారు. రాష్ట్రం విడిపోయాక ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలనేదే తన బలమైన నమ్మకమని తెలిపారు. అందుకే చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటూ 108 దేవాలయాల్లో సంగీత కచేరీలు చేస్తానని మొక్కుకున్నట్టు సీఎంకు వివరించారు. మంగళగిరిలో పుట్టిన తాను ముంబైలో స్థిరపడ్డానని.. కానీ జన్మభూమిపై మమకారాన్ని వదులుకోలేదని వరలక్ష్మిచెప్పారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొక్కు చెల్లించుకునేందుకు అన్నవరం దేవస్థానంలో తొలి కచేరీ నిర్వహించానని.. ఏపీతో పాటు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో తాను సంగీత కచేరీ నిర్వహించానని సీఎంకు చెప్పారు. చివరి కచేరీ దుర్గమ్మ సన్నిధిలో నిర్వహించానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాను నిర్వహించిన కచేరీల వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కచేరీలకు సంబంధించి వరలక్ష్మి రాసుకున్న పుస్తకాన్ని సీఎం పరిశీలించి సంతకం చేశారు. తన పట్ల వరలక్ష్మీ చూపిన అభిమానానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకున్న వరలక్ష్మీ లాంటి వాళ్లు తనకు అండగా నిలవడం, రాష్ట్రం కోసం, తన కోసం దేవుళ్లను ప్రార్థించడం వల్లే ప్రజల అభిమానానికి, కార్యకర్తల కష్టానికి దైవ కృప తోడైందని చంద్రబాబు అన్నారు. వరలక్ష్మీ లాంటి అభిమానులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. వరలక్ష్మితో పాటు ఆమె సోదరుడు శ్రీ భాష్యం రంగనాథ్ సీఎం చంద్రబాబును కలిశారు.

# సినీకార్మికుల వేతనాలపై తొలగని ప్రతిష్టంభన

### నిర్మాతల ఆఫర్‌ను తిరస్కరించిన ఫిలిం ఫెడరేషన్

### నేటి నుంచి ఆందోళనలు ముమ్మరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు9:** తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు విషయమై నిర్మాతలు,ఫిల్మ్ ఫెడరేషన్ నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. షరతులతో కూడిన వేతనాల పెంపు ప్రతిపాదనలు నిర్మాతలు ముందుకు తెచ్చినప్పటికీ,వాటిని అంగీకరించేది లేదని ఫెడరేషన్ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఫెడరేషన్ ప్రకటించింది. కాగా, గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు నిర్మాతలు తెరదించేందుకు యత్నించారు. మూడు విడతల్లో వేతనాలను పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే కొన్ని షరతులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో యాక్టివ్ ప్రొడ్యూసర్స్ మీడియా సమావేశం నిర్వహించి, తమ ప్రతిపాదనలను వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్మాతలు రెండు రకాల వేతన పెంపు విధానాలను ప్రకటించారు. రోజుకు రూ.2000 లేదా అంతకంటే తక్కువ వేతనం తీసుకునే కార్మికులకు మొదటి ఏడాది 15 శాతం, రెండవ ఏడాది 5 శాతం, మూడవ ఏడాది మరో 5 శాతం చొప్పున వేతనం పెంచడానికి సుముఖత వ్యక్తం చేశారు. అదేవిధంగా, రోజుకు రూ. 1000 లేదా అంతకన్నా తక్కువ వేతనం పొందుతున్న కార్మికులకు మొదటి ఏడాది 20 శాతం, మూడవ ఏడాది 5 శాతం పెంచనున్నట్లు తెలిపారు. వీరికి రెండవ ఏడాది వేతన పెంపు ఉండదని స్పష్టం చేశారు.అయితే, చిన్న బడ్జెట్ సినిమాలకు పాత వేతనాలే కొనసాగుతాయని, నాలుగు షరతులకు ఒప్పుకుంటేనే ఈ పెంపు అమలవుతుందని నిర్మాతలు తెలిపారు. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నిర్మాతలు ఇప్పటికే ఫెడరేషన్ ముందు ఉంచిన కొన్ని నిబంధనలకు వారు అంగీకారం తెలిపితేనే ఈ కొత్త వేతనాలు అమలవుతాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో బంతి ఫెడరేషన్ కోర్టులోకి వెళ్లినట్లయింది. ఈ మీడియా సమావేశంలో ప్రముఖ నిర్మాతలు విశ్వప్రసాద్, నాగవంశీ, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్, సుధాకర్ చెరుకూరి, రాధామోహన్, సాహు గారపాటి, ఎస్.కె.ఎన్, బాపినీడు, చెర్రీ తదితరులు పాల్గొన్నారు. అయితే, నిర్మాతల షరతులు ఫెడరేషన్‌నువిభజించేలా,యూనియన్లఐక్యతను దెబ్బతీసేలాఉన్నాయని ఫెడరేషన్‌నేతలు ఆరోపించారు.



శనివారం న్యూఢిల్లీలో రాఖీ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లు

>>డీపీఆర్‌లో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయంలో కొంత భాగం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు భరించాలని, లేకపోతే ఈ ప్రభుత్వాలే భూమిని సేకరించి ఇవ్వాలని రైల్వేబోర్డు తెలిపింది. కానీ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రాజెక్టును పూర్తిగా రైల్వే నిధులతోనే చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది.ఏపీకి ఈ సంవత్సరం రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పది రెట్లు పెంచామన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై ఢిల్లీలో ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. ఏపీలో మొత్తం రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. అమృత్ పథకం కింద దాదాపు 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏపీలో సైతం వంద శాతం రైల్వేలు విద్యుద్దీకరణ జరిగాయని కేంద్రమంత్రి అన్నారు. ఏపీ రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఏపీలో పది సంవత్సరాలలో 743 అండర్ పాస్‌లు, ఫ్లైవంతెనల నిర్మాణం జరిగిందన్నారు. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు మొదలు కానుందన్నారు.



శనివారం రాఖీపౌర్ణమి సందర్భంగా సీఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న మంత్రి సంధ్యారాణి

## పహల్గాం ఘటనతో నిలిచిపోయిన పోస్టల్ సేవలు

### పాక్ చెరలో ఉన్న సోదరుడికి రాఖీ పంపలేకపోతున్నానని ఓ సోదరి ఆవేదన

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఓ వైపు దేశవ్యాప్తంగా ప్రజలందరూ రక్షాబంధన్‌ను వేడుకగా జరుపుకొంటున్నారు. మరో వైపు తన సోదరుడికి రాఖీ కట్టేందుకు ఓసోదరి దాదాపు 14 ఏళ్లుగా ఎదురు చూస్తోంది. 14ఏళ్లుగా పాక్‌లోని సెంట్రల్ జైల్లో మగ్గిపోతున్న తన సోదరుడు తిరిగొచ్చే వరకు ఎవరికీ రాఖీ కట్టకుండా అతడి కోసం ఎదురు చూస్తుంటానని భీష్మించుకుని కూర్చుంది. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌కు చెందిన ప్రసన్నజిత్ రంగారీ అనే బిఫార్మసి విద్యార్థి కొన్నేళ్ల క్రితం ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా అతడి జాడ తెలియకపోవడంతో ఏదైనా ప్రమాదంలో మృతి చెంది ఉంటాడని కుటుంబం భావించింది. అయితే 2021లో పాక్ చెర నుంచి విడుదలైన ఓ భారత ఖైదీ ప్రసన్నజిత్ రంగారీ కుటుంబాన్ని కలిసి ప్రసన్నజిత్ మరణించలేదని 2019 నుంచి పాక్ చెరలో ఉన్నాడని తెలిపాడు. ప్రస్తుతం లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ జైల్లో ఉన్న అతడి పేరును కూడా అక్కడి అధికారులు మార్చేశారని పేర్కొన్నారు. ప్రసన్నజిత్ రంగారీ పాక్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సదరు వ్యక్తి పేర్కొన్నారు.

## రాఖీ పండుగ వేళ ట్రాఫిక్ కష్టాలు

>>ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శనివారం సాయంత్రం నుంచి ఈ పరిస్థితిలో మార్పు కన్పించింది.వాహనాల రద్దీ తగ్గింది.



శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న గిరిజన మహిళ

# రాష్ట్ర వ్యాప్తంగా 'రాఖీ' శోభ

>> క్రమంలోనే అల్లూరి జిల్లాలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి రాఖీ కట్టారు. చంద్రబాబు చేతికి రాఖీ కట్టే అదృష్టం తనకు కలిగిందని ఆమె చెప్పారు. ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్‌కి మంగళగిరి మహిళలు పెద్ద ఎత్తున రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ఆశీస్సులతో మంగళగిరిని నంబర్ 1గా తీర్చిదిద్దుతానని లోకేశ్ పేర్కొన్నారు. సోదరి లేని తనకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లని చెప్పారు. రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయని తెలిపారు. మంగళగిరి ఆడబిడ్డలందరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వివరించారు. ఇక్కడ త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయని లోకేశ్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు లోకేశ్ వివరించారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రాఖీ కట్టారు. సోదరి నుంచి బాలకృష్ణ ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన రోజు రక్షాబంధన్ అని పురందేశ్వరి తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోం మంత్రి అనిత రాఖీ కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నం ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆమె ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు. ఆయనకు ధైర్యం చెప్పిన అనిత సహాయం అందిస్తామని చెప్పారు. రాఖీ పండుగను ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతి మనిషికి వారు రక్ష కట్టారు.ఇది అన్ని వేళల్లో ఒక్కరికి ఒక్కరం తోడు ఉందామంటూ ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు.పలు మహిళా ఎన్జీవోలు జైళ్ళలో ఖైదీలకు రాఖీలు కట్టారు.ఆస్పత్రుల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు రాఖీలు కట్టారు.

# సత్వర న్యాయంలో అగ్రస్థానమే లక్ష్యం

>> రెండో స్థానంలో నిలిచింది. ప్రజలకు న్యాయ సహాయం అందించటంలో, శాంతిభద్రతల్లో ఏపీ టాప్ లో ఉందని ఇండియా జస్టిస్ రిపోర్టు 2025 వెల్లడించింది. రాష్ట్రంలో ప్రజలకు సత్వర న్యాయం అందటం శాంతిభద్రతలు, పోలీసింగ్, న్యాయవ్యవస్థ పనితీరు, సామాజిక, చట్టపరమైన పాలన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఇండియా జస్టిస్ సంస్థ ఏపికి ర్యాంకింగ్ ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా వివిధ పత్రికలు, వెబ్ సైట్లు కథనాలు వెలువరించాయి. జగన్ హయాంలో రాజకీయ ప్రతీకారాలు, ప్రతిపక్ష నాయకుల్ని టార్గెట్ చేసేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయటంతో ఏపీ ర్యాంకింగ్ దిగజారిపోయింది. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ ర్యాంకింగ్ పడిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చట్టబద్ధ పాలన తిరిగి వచ్చినట్టు ఇండియా జస్టిస్ రిపోర్టు పేర్కొంది. పోలీసింగ్ తో పాటు న్యాయ సహకారాన్ని అందించటంలో ఏపీ పనితీరు మెరుగైనట్టు ఆ నివేదిక వెల్లడించింది. ఇండియా జస్టిస్ రిపోర్టు లో 6.78 స్కోర్ తో కర్ణాటక రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. 6.32 స్కోర్ తో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక ఆ తదుపరి స్థానాల్లో తెలంగాణా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల సరైన నిర్వహణను కూటమి ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తుండటంతో ఏపీ మెరుగైన ర్యాంకింగ్ సాధించిందని మాధ్యమాల్లో కథనాలు వెలువడ్డాయి.

# పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి

>> నిర్మాణం వల్ల వర్షాలకు రోడ్లపై గుంతలు పడితే వాటిని పూడ్చేందుకు ప్రభుత్వం నుంచి నిధుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. రోడ్ల నిర్వహణ అంతా గుత్తేదారే చూసుకుంటారు. గుత్తేదారు టోల్ వసూలు చేసినా సామాన్యులపై భారం పడకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. టూ వీలర్లు, ఆటోలు, ట్రాక్టర్లు, వ్యవసాయానికి వినియోగించే ఇతర వాహనాలకు టోల్ ఛార్జీలు మినహాయింపు ఇస్తారు. భారీ వాణిజ్య రవాణా వాహనాలపైనే టోల్ విధిస్తారు. కూటమి సర్కార్ 22,299కిలోమీటర్ల మేర ధ్వంసమైన రోడ్లను 800 కోట్లకు పైగా నిధులు వెచ్చించి ఇప్పటికే మరమ్మతులు చేయించింది. అయితే దారుణంగా దెబ్బతిని మరమ్మతులకు సాధ్యపడని రోడ్ల స్థానంలో కొత్త రోడ్లువేయాలని నిర్ణయించింది. రోడ్లను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం విధానంలో అభివృద్ధి చేయనుంది.

## వారం - వర్జ్యం

10-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
కృ.పాడ్యమి మ.12.08
ధనిష్ఠ మ.1.50
వర్జ్యం : రా.8.46-10.19
దు.సా.4.50-5.41
శుభసమయం:సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు లాభం.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా అనుకూల స్థితి. జీవిత భాగస్వామి సలహా తీసుకుంటారు.

**సింహం:** ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. చాకచక్యంగా వ్యవహరించి కార్యక్రమాలు పూర్తిచేస్తారు.

**తుల :** నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** చేపట్టిన పనులలో కొద్దిపాటి ఒడిదుడుకులు ఎదురవుతాయి. అయినా ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోరు.

**ధనుస్సు:** ఆరోగ్యకరమైన నూతన ప్రణాళికలు రూపొందించుకుంటారు. ధనలాభం.

**మకరం:** కార్యాలయంలో సానుకూల వాతావరణం నెలకొని ఉంటుంది. వాహనయోగం.

**కుంభం:**మానసిక ప్రశాంతత లోపిస్తుంది. జాగ్రత్త వహించండి. ప్రయాణాలు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వివాదాలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెడ్పీటీసీ 'ఉప'నప్రచారానికి నేడు తెర

>> స్టీల్ డెవలప్‌మెంట్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, రైల్వేకోడూరు రాయచోటి సాధన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కూడా ముమ్మర ప్రచారం చేశారు. ప్రచారంలో ప్రారంభంలో వైసిపి ముందంజలో ఉండగా ఆ తర్వాత టిడిపి విస్తృత ప్రచారం నిర్వహించింది. గ్రామాల్లో పసుపు జెండాలు రెపరెపలాడేలా ప్రచారం చేసింది. వైసిపి పట్టు నిలుపుకుంటుందా, ఒంటిమిట్ట మండలంలో అధికార తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందా మూడు రోజులు ఆగితే తెలుస్తుంది. ఇటీవలే ఒంటిమిట్ట ఇంచార్జి ఎంపిపి లక్ష్మిదేవి, ఆమె భర్త శ్రీనివాసులరెడ్డితోపాటు మరో 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. అదేవిధంగా పులివెందులలో టిడిపి తరఫున రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, బిసి, జౌళిసంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిరువూరు ఎమ్మెల్యే కొల్లిపూడి శ్రీనివాస రావ్, పుంగనూరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి,విప్ కడప శాసన మండలి సభ్యురాలు మాధవి రెడ్డి, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కమలాపురం శాసనమండలి సభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి,రితీష్ రెడ్డి, అమలాపురం ఎంపీ సీఎం రమేష్, కామలాపురం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితర నాయకులు టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి తరుపున ప్రచారంలో పాల్గొన్నారు.వైకాపా అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యేలు అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాచమల్లు ప్రసాదరెడ్డి, అంజాద్ భాష, రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి రమేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రచారం ముగియడంతో నేతలంతా పోలింగ్‌పై దృష్టి సారించారు.

# గిరిజన సంక్షేమానికి ఏడున్నరవేల కోట్లు

>> య్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి గిరిజనులనుద్దేశించి మాట్లాడుతూ 1994 సంవత్సరం నుంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 దేశాలలో ఉన్న ఆదివాసీలు విభిన్న వర్గాలు, విభిన్న వృత్తులతో జీవిస్తున్నారన్నారు. వెనుకబడిపోతున్న ఆదివాసీల జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చి జనజీవన స్రవంతిలో వారిని కలపడానికి ఈ ఆదివాసి దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కేవలం రెండురోజుల్లోనే గిరిజన బాలికలు గిరిజన గీతాలు, నృత్యాలపై శ్రద్ధ పెట్టి నేర్చుకుని నేడు చాలా చక్కగా ప్రదర్శించడం అభినందనీయమని అంటూ వారికి నిరంతరం తర్ఫీదు ఇస్తే నిజంగా అద్భుతాలు సృష్టిస్తారన్నారు.

ఎప్పుడైనా గ్రామాలకు వెళితే గిరిజనులు కనపడరని, ముందుకు రావడానికి భయపడతారని ఇకనైనా వారు మారాలన్నారు. గిరిజన నాయకులు కూడా ముందుకు వచ్చి వారిలో భయం పోగొట్టి ముందుకు నడిపించాలన్నారు. వారికి కొన్ని వ్యసనాలు ఉన్నాయని, ఏ రోజు సంపాదన ఆరోజే ఖర్చు చేస్తారని, సాయంత్రం ఆనందంగా గడపాలని అనుకుంటారన్నారు. అల్లూరి సీతారామరాజు చేసిన స్వాతంత్ర పోరాటంలో గిరిజనులు ఆయనకు తోడ్పాటు అందించారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గిరిజనుల కోసం పార్లమెంటు, రాజ్యసభల్లో 7 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని గిరిజనులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మచిలీపట్నం మండలంలోని నారాయణపురం కాలనీకి జిల్లా కలెక్టర్ తో కలిసి వెళ్లిన సమయంలో అక్కడ ఎస్టీలకు ఆధార్ కార్డులు లేవని తమ దృష్టికి వచ్చిందన్నారు. అప్పటినుండి వారికి ఆధార్ కార్డులు ఇప్పించాలని ప్రయత్నాలు జరిగాయన్నారు. పోస్టల్ సూపరింటెండెంట్ చెప్పిన విధంగా 2500 మంది గిరిజనుల పేరిట తపాలా కార్యాలయంలో ఖాతాలు తెరిచేందుకు డివిజన్ వారీగా సమాచారం అందించిన ఎడల కృషి చేస్తామన్నారు. దేశంలో పోలీస్ శాఖలో షెడ్యూలు తెగలకు చెందిన పోలీసు అధికారులు పోలీస్ శాఖలో కీలక పదవుల్లో ఉన్నారన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయమని ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఒక్కో గిరిజన కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేసి వారిని ఆదుకుంటున్నామన్నారు గిజనులు తమ ఇంటి పైన పీఎం సూర్యా ఘర్ పథకం కింద సౌర ఫలకాలను పైసా ఖర్చు లేకుండా ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా ఒక ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలోని షెడ్యూల్ తెగల కుటుంబాలు ఆధార్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ ఓ పని ధూర్జటి మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని ప్రిన్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ఎస్టి సంఘాల నాయకులు నక్కవిజయబాబు, కొమరగిరి శ్రీనివాసరావ, సమీర్, వీరబాబు, పలువురు గిరిజన మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

10-08Pg3exHMNWJQERTK.qxd:10-08Pg3exHMNWJQERTK.qxd 1/1/02 6:58 AM Page 1



## ప్రధాని మోడీని కలిసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**విజయవాడ. ఆగస్టు9, ప్రభాత వార్తప్రతినిధి:** మాతృభాష తెలుగు ప్రాధాన్యం గురించి రాష్ట్ర పర్యటనల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్బోధించినట్లు ఏపీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. మాతృభాషలో చదువుల వల్ల శాస్త్రీయ జిజ్ఞాస పెరగడంతో పాటు,జ్ఞాపకశక్తి మెరుగు పడుతుందన్ని విషయాన్ని అందరికీ అర్ధమయ్యేలా ప్రచారం చేయాలని ప్రధాని సూచించారన్నారు. ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి ప్రధానమంత్రిని కలసి పార్టీకి,రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఆ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తోందని కితాబిచ్చారు. అధికారంలోకి వస్తే అంతు తేలుస్తామంటూ అధజకారులను బెదిరిస్తున్న వైకాపా నాయకులపై పోలీసులు కేసులు పెట్టడాన్ని సమర్ధించారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోడీని తొలిసారి కలిసిన సందర్భంలో రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ప్రజలకు ఎదురవుతున్న సవాళ్ళు ఏమిటనే దానిపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూలకూ వెళ్ళాఇ.ప్రతి వర్గానికి చేరువకావాలని ఆయన చెప్పారు. ప్రధానంగా మాతృభాషతెలుగును ప్రోత్సహించాలన్నారు.

## సత్వర న్యాయం, జాతీయ స్థాయిలో ఎపికి రెండో స్థానం

### - శాంతి భద్రతల పరిరక్షణలో ప్రథమ స్థానం ఇండియా జస్టిస్ రిపోర్టు 2025

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఇండియా జస్టిస్ రిపోర్టు 2025ను అనుసరించి ఏపీ పోలీసు శాఖ కీలకంశాల్లో జాతీయ స్థాయిలో ముందంజన నిలించింది.బాధితులకరు సత్వర న్యాయం, పటిష్ఠ పోలీసింగ్ లో దేశంలోనే ర్యాంకింగ్‌లో రెండో స్థానంలో సాధించింది.,ఏపీకి రాష్ట్రంలో శాంత్రిభద్రతల నిర్వహణ, ప్రజలకు న్యాయ సహాయంలో ఏపీ ప్రథమం స్దానంలో నిలిచింది. శాంతి భద్రతలు, పోలీసింగ్ .ఇతరం అంశాలను పరిగణనలోకి తీసుకుని ఇండియా జస్టిస్ రిపోర్టులో ఇచ్చిన నివేదికను అనుసరించి 6.78 స్కోర్ తో ప్రథమస్థానంలో కర్ణాటక . 6.32 స్కోర్ తో రెండో స్థానంలో ఏపీ తదుపరి స్థానాల్లో తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు నిలిచాయి.

## హైకోర్టును ఆశ్రయించిన 'మద్యం' కేసు నిందితుడు వెంకటేశ్‌రాయుడి భార్య వ్యాజ్యం

### - నా భర్త ఫోన్ లోని సమాచారాన్ని సిట్ లీక్ చేయకుండా అడ్డుకోండి

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:**తన భర్త విషయంలో మీడియాలో ప్రసారం చేసిన,ప్రచురించిన,వ్యాప్తి చేసిన సమాచారాన్ని తొలగించాలని, ఇకమీదట ప్రచురణ,ప్రసారం,వ్యాప్తి చేయకుండా నియంత్రించాలని కోరుతూ మద్యం కుంభకోణం కేసులో 34వ నిందితుడు వెంకటేష్‌రాయుడి భార్య వాసిరెడ్డి మహిత హైకోర్టులో వ్యాజ ం వేశారు. మీడియా ట్రయల్ నిర్వహిస్తూ న్యాయవిచారణ ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారన్నారు. దర్యాప్తు జరుగుతున్న కేసులో నోట్ల కట్లను సీజ్ చేసినట్లు సమాచారాన్ని లీక్ చేసి, దానిని వ్యాప్తి చేయడంపై స్వతంత్ర దరాయప్తు జరిపించాలని కోరారు.

తన భర్త నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్ లోని సమాచారాన్ని సేకరించి సిట్ అధికారులు మీడియాకు లీకుస్తున్నారని ఆరోపించారు. రహస్యంగా ఉండాల్సిన సమాచారాన్ని సంచలనం కోసం మీడియా ప్రసారం చేస్తోందన్నారు.

# అక్కచెల్లెళ్లకు నిరంతరం అందుబాటులో ఉంటా

### ' రాఖీ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్త ప్రతినిధి:** అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు మధ్య ఉన్న అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా సోదరీమణులకు మీ సోదరుడిగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాఖీ అంటే కేవలం ఓ దారం కాదు. అది మన అనుబంధాలకు ఓ భావోద్వేగాల సంకేతం. కూటమి ప్రభుత్వం మహిళలకు మేలు చేయడానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది. ఈ క్రమంలోనే దీపం2, తల్లికి వందనం పథకాలను విజయవంతంగా ఆచరణలోకి తెచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని స్వాతంత్ర్య దినోత్సవం నుంచి అమలు లోకి తీసుకు రాబోతున్నాము. గిరిజన ప్రాంతాల్లో సరైన రహదారులు లేక పోవడంతో గర్భిణీ లను ఆసుపత్రులకు తీసుకు వెళ్ళేందుకు డోలీలను ఆశ్రయిస్తున్నారనే వార్తలు కలచివేసేవి. అక్కడ డోలీలు లేకుండా ప్రయాణించేలా రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. అడవి తల్లి బాట పేరుతో రహదారులు వేసే పనులు సాగుతున్నాయి. ఈ ప్రజా జీవితంలో వేసే అడుగుల్లో ఆడపడుచులకు అండగా నిలిచి, వారి అభివృద్ధి గురించిన ఆలోచనలు ఎప్పు డూ ఉంటాయి. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలి. అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యసిద్ధి దిశగా అడవి తల్లి బాట అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృష్టిస్తుంది. ప్రకృతి ఒడిలో జీవిస్తూ.. నిరంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న నా ఆదివాసీ సోదర, సోదరీమణులకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు.

## ధర్మస్థలలో అమ్మాయిలపై అత్యాచారాలు జరిపి చంపారు

### - అక్రమాలపై ట్రస్ట్ ఛైర్మన్, సభ్యులను అరెస్ట్ చేయాలి

### - తిరుమలలో సిపిఐ జాతీయనేత నారాయణ



**తిరుమల,ఆగస్టు9ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం ధర్మస్థలంలో ఐదొందల అమ్మాయిలపై మానభంగం చేసి, హతమార్చి అదే ట్రస్ట్ ఆవరణలో పాతిపెట్టడం దారుణమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన పై ఆయన ఆందోళన చెందారు.ఈ దారుణాలకు ఒడిగట్టిన, దీనికి కారణమైన ట్రస్ట్ ఛైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన నారాయణ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. కర్నాటకలోని ధర్మస్థలం ట్రస్ట్ ఒకే కుటుంబం చేతిలో ఉందని, ఏడాదికి ట్రస్ట్‌కు వందకోట్లు రూపాయలు ఆదాయంవస్తుందన్నారు. ఆ ట్రస్ట్ ఛైర్మన్‌ను బిజెపి ఎంపిగా కూడా నామినేట్‌చేసిందని విమర్శించారు. 500మంది అమ్మాయిలను మానభంగం చేసి చంపి పూడ్చిపెట్టారన్నారు. శ్మశానవాటికలో ఉన్నట్లు అక్కడ అన్నీ పుర్రెలు, ఎముకలు బయటపడుతున్నాయని ఆరోపించారు. ధర్మస్థల ట్రస్ట్‌ను ఆ రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కావునే సిట్ విచారణకు వేశారని, అదే వేరే ప్రభుత్వం ఉంటే ఈ విషయం బయటకు వచ్చేది కాదని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలో ఆయన సిపిఐ కార్యాలయంలో పనిచేసే తన మిత్రుడు గోవింద్ కుమార్తె వివాహం జరిగిందని, అందుకే వచ్చానన్నారు. టిటిడి భక్తులకు చేస్తున్న సౌకార్యలు బాగున్నాయని కితాబిచ్చారు. ఇంకా తాను దేవుని దర్శనం చేసుకోలేదన్నారు. టిటిడి చాలా అద్భుతంగా పనిచేస్తోందని, దేశంలోనే టిటిడి బోర్డు మొదటిస్థానంలో ఉందన్నారు. అధికసంఖ్యలో భక్తులు వస్తున్నారు. అందరికీ సంతృప్తికరంగా సేవలందిస్తున్నారని అభినందించారు.

## బహుళ అంతస్తుల నిర్మాణాలకు 72 గంటల్లో అనుమతులు

### - పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** పుర,నగరపాలక సంస్థల్లో బహుళ అంతస్థుల నిర్మాణాలకు ధరఖాస్తు చేసిన 72 గంటల్లో అనుమతులిచ్చేలా గడువు నిర్ధేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ శుక్రవారం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. 12 అంతకంటే ఎక్కువ అంతస్థుల్లో (టిడిఆర్ ఫ్లోరుతో కలిపి) చేపట్టే భవన నిర్మాణాలకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా అనుమతుల విషయంలో తడువు నిర్ధేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ధరఖాస్తులకు సంబంధించిన సమాచారం వచ్చిన వెంటనే సంబంధజత కమీషనర్,పట్టణ ప్రణాళికా విభాగాధిపతి,ప్రతిపాదిత నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన సమాచారం,ఫొటోలు ఏపీడీపీఎంఎస్ పోర్టల్‌లో 36 గంటల్లో మొదట అప్‌లోడ్ చేయాలి. ఇందులో జాప్యమైతే రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం సంచాలకుడి కార్యాలయానికి సమాచారం వెళ్ళేలా ఏర్పాట్లు చేశాం. అప్‌లోడ్ చేసిన సమాచారంపై పట్టణ ప్రణాళికా విభాగం సంచాలకుడి కార్యాలయంలో పున:పరిశీలన రాష్ట్ర కమిటీ సమావేశమై సమీక్షించి అనుమతులివ్వాలి' అని సురేష్‌కుమార్ ఆదేశించారు. 'రెండు దశల్లోనూ పరిశీలన ప్రక్రియ 72 గంటల్లోగా పూర్తి చేయాల్సి ఉందే.

సీఆర్డీఏ,వీఎం ఆర్డీఏతో పాటు ఇతర పట్టణాభివృద్ధి సంస్థలు, పుర, నగరపాలక సంస్థలు అనుమతులు జారీ చేసే విషయంలో మార్గదర్శకాలు విధిగా పాటించాలి అని సూచించారు.

## రాష్ట్రంలో 649 కోర్టుల కంప్యూటీకరణ

### -18.57లక్షల కేసుల విచారణలో వీడియో కాన్ఫరెన్స్ వినియోగం

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని 849 కిందిస్థాయి కోర్టుల కంప్యూటరీకరణ పూర్తయినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్‌వాల్ తెలిపారు. ప్రస్తుతం ఇవన్నీ ఈ-కోర్ట్స్ ప్రాజెక్టుకు అనుసంధానమైనట్లు చెప్పారు. ఆయన శుక్రవారం లోక్‌సభలో టిడిపి ఏంపీలు పుట్టా మహేష్‌కుమార్, మాగుంట శ్రీనివాసులరెడ్డిలు అడిగిన రపశ్నకు సమాధానం చెప్పారు. రాష్ట్రంలోని 188 కోర్టులకు 10 నుంచి 100 ఎంబీపీఎస్ బ్యాండ్‌విడ్త్‌తో వాన్ సౌకర్యం కల్పించాం.18.57 లక్షల కేసుల విచారణలో వీడియోకాన్ఫరెన్స్ సైకర్యం వినియోగించారు. 8.4 కోట్ల కోర్టు రికార్డుల డిజటలీకరణ పూర్తయింది. ఈ కోర్టు కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్‌కు మూడు దశల్లో మొత్తం రూ.114.45 కోట్లు విడుదల చేయగా,రూ.75.41 కోట్లు ఖర్చయింది అని కేంద్రమంత్రి వివరించారు.



## కాణిపాకం ఆలయానికి రూ.3 లక్షలు విరాళం

**కాణిపాకం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఓ భక్తుడు శనివారం 3 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. తణకుకు చెందిన శ్రీలలితాంబికా ఫార్మా టెక్నో సర్వీసెస్ అధినేత రవిచంద్ర బాలబాలజీ అనే భక్తుడు శాశ్వత నిత్యఅన్నదాన పథకానికి రూ.1,00,016, ఆలయ అభివృద్ధికి రూ.1,00,016, గోసంరక్షణ ట్రస్ట్ పథకానికి రూ.1,00,016లను విరాళంగా అందజేశారు. విరాళ మొత్తంను దాత కుటుంబసభ్యులతో కలిసి ఆలయ సూపరిటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబులకు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

# తిరుమల సమాచారం

## శ్రీకృష్ణస్వామికి విశేష స్నపనతిరుమంజనం



**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణపౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ నూతన యజ్ఞోపవీతధారణ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటలకు శ్రీవారి ఆలయం నుండి శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తిని భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అక్కడ పాలు, పెరుగు,తేనె,చందనం, కొబ్బరిజలం,నీళ్ళు, పసుపుతో అభిషేకం చేశారు. అనంతరం శ్రీకృష్ణస్వామికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అక్కడ నుండి శ్రీకృష్ణస్వామి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో కుండపోతవాన - జలమయమైన కొండ

**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు తిరుమలలో భారీ వర్షం కురిసింది. గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు శనివారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో వాన కురిసింది. సాయంత్రం కూడా చిరుజల్లులు పలకరించాయి. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కమ్మేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో కాశ్మీర్ అందాలను తలపింపజేస్తోంది.కొండపైనా వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు.ఘాట్‌లోనూ వాహనాలు మెల్లగా ప్రయాణించాలని విజిలెన్స్ అధికారులు సూచనలు చేశారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రధానంగా ప్రభుత్వం కృషి

### - మంత్రి డోలాబాలవీరాంజనేయస్వామి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి



**తిరుమల, ఆగస్ట్ 9 ప్రభాతవార్తప్ర తినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమం అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబా బునా యుడు చొరవతీసుకున్నారని, ఇందుకు ఆయన ప్రత్యేకంగా శ్రమిస్తున్నారని రాష్ట్రమంత్రి డోలాబాలవీరాంజనేయ స్వామి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అభివృద్ధి పనులు పున: ప్రారంభమయ్యాయన్నారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్నీ మంచిజరగాలని, ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నామన్నారు. రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని ,అందరూ సంతోషంగా ఉండాలని పి4 అమలుచేయడం సంతోషకరమన్నారు.ఆ దిశగా పూర్తిశక్తిసామర్థ్యాలు ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్న వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : తిరుమలలో న్యాయమూర్తులు



**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండా లని, శుబాలు కలగాలని పలువురు న్యాయమూర్తులు స్వామివారిని వేడుకున్నారు. శ్రవణానక్షత్రం,శనివారం రోజున ఉదయం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ తుహిన్‌కుమార్, మరో న్యాయమూర్తి జస్టీస్ విజగోపాలకృష్ణారావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సూరిపల్లినంద కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హుబ్లీ వర్క్‌షాప్‌కు బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్

### - నిర్ధారణకాని యాంత్రిక లోపం

### - సందిగ్ధంలో రైల్వే యంత్రాంగం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 9,ప్రభాతవార్త** రైల్వే యంత్రాంగానికి, ప్రజలకు గత ఐదు రోజులుగా నిద్రాహాలు లేకుండా ముప్పుతిప్పలు పెడుతున్న బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించేందుకు రైల్వే యంత్రాంగం హుబ్లీ రైల్వే వర్క్‌షాప్‌కు తరలించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 5వ తేదీ మైసూరు నుండి బాగల్ కోట్‌కు బయలుదేరిన నెంబర్ 17307బసవ ఎక్స్‌ప్రెస్ మాండ్యా,మద్దూరుల మధ్య యాంత్రిక లోపంతో మొరాయించడం మొదలైంది. తిరుగుప్ర యాణంలో బాగల్ కోట్ నుంచి మైసూర్‌కు బయలుదేరి నెంబర్ 17308బసవ ఎక్స్‌ప్రెస్ అనేకమార్లు మొరాయించి ముందుకు కదలలేక, వెనక్కు వెళ్లలేక అనేక చోట్ల నిలిచిపోవడం ద్వారా గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రానికి దాదాపు 15గంటల ఆలస్యంగా నడుస్తుండటంతో డివిజనల్, జోనల్,రైల్వేబోర్డు అధికారులు శతవిధాలుగా ప్రయత్నించి విధిలేని పరిస్థితుల్లో ప్రయాణికులకు రిలీఫ్ రైలులో మైసూరుకు పంపించారు. అయితే అప్పటికే ఆదోనిలో నిలిపివేసిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌ను పూర్తిస్థాయి మరమత్తులకై రైల్వే బోర్డు ఆదేశాల మేరకు గురువారం రాత్రి హుబ్లీ రైల్వే వర్క్‌షాప్‌కు తరలించారు. ప్రస్తుతం హుబ్లీ రైల్వే వర్క్‌షాప్‌లోని సిబిఆర్,అండర్‌బాడీ/అండర్ ట్రక్,ఏయిర్ బ్రేక్ వంటి కీలక సెక్షన్‌లకు చెందిన సిబ్బంది ఈ రైలులో ఏర్పడిన లోపాలను గుర్తించే పనిలో ఉన్నట్లు సమాచారం. హుబ్లీ వర్క్‌షాప్‌కు చెందిన మెకానికల్ ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు నిష్ణాతులైన టెక్నీషియన్‌లు బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు ఎలాంటి రిమార్క్ కనిపించలేదని తెలుస్తోంది. సంబంధిత సెక్షన్లకు చెందిన మెకానికల్ ఇంజనీర్‌లు,సీనియర్ సబార్డినేట్లు, టెక్నీషియన్ క్యాడర్ సిబ్బంది ఖాళీ ఫార్మేషన్‌లో ఉండి ఒకటికి రెండుసార్లు రైలును నిర్ణీత వేగంతో నడిపించి పరిశీలిస్తే యాంత్రిక లోపం వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## రాష్ట్ర ప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి: మాజీమంత్రి రోజా

**తిరుమల,ఆగస్ట్9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసం శనివారం ఆపై శ్రీవేంకటేశ్వర స్వామి జన్మనక్షత్రం శ్రవణానక్షత్రం రోజు స్వామివారిని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని మాజీమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. తమ కుటుంబానికి, రాష్ట్రప్రజలకు శ్రీవారి ఆశీసుఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.రోజా, ఎమ్మెల్సీ కల్యాణితో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనసమయంలో ఆలయంలోపలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

# దేశంలో దొంగ ఓట్ల రాజ్యం నడుస్తోంది!

### - వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు - రాహుల్‌గాంధీ

### దొంగ ఓట్లపై ప్రశ్నిస్తే కొట్టిపారేయడం సిగ్గుచేటు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




**గుంతకల్లు, ఆగస్టు 9 ప్రభాతవార్త** దేశంలో దొంగ ఓట్ల రాజ్యం నడుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శనివారం సిపిఐ 14వ పట్టణ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన పాత బస్టాండ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ఎన్నికల కమీషన్‌తో కుమ్మక్కై లక్షల దొంగ ఓట్లు రానుకుంటున్నారని ఆరోపించారు. బెంగళూరులోని సెంట్రల్ నియోజకవర్గంలో దాదాపు లక్ష దొంగ ఓట్లు రాసుకోవడమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దొంగ ఓట్లపై నిలదీస్తే ఎన్నికల కమీషన్ అధికారి కొట్టి పారేయడం సిగ్గుచేటన్నారు. దొంగ ఓట్ల ద్వారానే మోడీ మూడోసారి అధికారం చేపట్టారన్నారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని బీహార్‌లో కూడా 65 లక్షల ఓట్లు తొలగించారన్నారు. మోడీ 11 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు ఏమాత్రం మంచి జరగలేదన్నారు. పేదరిక నిర్మూలన, బ్లాక్ మనీ వెలికితీస్తానన్న మోడీ మాట తప్పారని ధ్వజమెత్తారు. కార్పోరేట్ సంస్థలతో పాటు ఆదాని, అంబానీలకు మాత్రం లక్షలాది కోట్లు దోచి పెట్టారన్నారు. దేశంలోని అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టబోతున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ అప్పులు చేయడంలో స్పీడ్ పెంచిందని చురకలు అంటించారు. కేవలం ఏడాది కాలంలోనే ఒక లక్ష 75 వేల కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. కేవలం అమరావతికే 31 వేల కోట్లు వెచ్చించారన్నారు. ప్రతి మంగళవారం 4 నుండి 5 వేల కోట్లు అప్పు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లంచాలు లేకుండా ఏ ఒక్క పని జరగడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి పెట్రేగిపోతోందన్నారు.

# పిఠాపురంలో వితంతు మహిళలకు చీరెలు పంపిణీ

### - డి.సిఎం పవన్ రాఖీ పండుగ కానుక

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగస్టు 9, ప్రభాతవార్త :** అన్నాచెల్లెల పండుగ రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గంలో సుమారు 1500 మంది వితంతు మహిళలకు జనసేన నాయకులు చీరలను పంచారు. నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ రాఖీ పండుగను పంపించిన కానుకలను నాయకులు గ్రామాలలో పంపించారు. వివిధ కారణాలతో భర్తను కోల్పోయిన వితంతులకు సోదరుడిగా నేనున్నాను అనే భరోసా కల్పించడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రతి ఆడపడుచులను గౌరవిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాలని ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక నాయకులకు ఆదేశించారు. నాయకులు పవన్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రక్షాబంధన్ కానుకగా పంపించిన చీరలను పార్టీ నాయకులు క్రియాశీలక సభ్యులు ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తరపున రక్షాబంధన్ కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం శాసనసభ్యుడుగా మాత్రమే కాకుండా ఒక సోదరిగా, కుటుంబ సభ్యుడిగా ఈ కానుకలు పంపించినట్లు వారు తెలిపారు. ఊహించిన రక్షాబంధన్ కానుకతో మహిళలు ఉద్వేగానికి గురై ఆనందంలో తేలారు. భర్తలను కోల్పోయిన తరువాత బంధువులు కూడా చిన్నచూపు చూస్తున్న ఈ రోజుల్లో తమను గౌరవిస్తూ అక్కాచెల్లెలుగా స్వీకరించి చీరల పంపించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ ఆడపడుచులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి గొప్ప వ్యక్తి తమ నియోజకవర్గానికి శాసనసభ్యులు ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు.



హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్
టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం 2025-2026
అస్ట్రానమీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో
జూనియర్ సైన్స్

ఈ ప్రోగ్రాంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ, ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT) చే నవంబరు 22 మరియు 23, 2025న నిర్వహించబడుతున్న సంబంధిత నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్స్ (NSEs) (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు)కు తప్పనిసరిగా హాజరు కావలెను.
2026 యొక్క సంబంధిత ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్‌లో పాల్గొనే వైపు, NSE లో అర్హత పొందడం మొట్ట మొదటి మెట్టు.
ఎన్‌రోల్ అవటానికి :
NSEs: https://www.iapt.org.in (ఆగస్ట్ 21- సెప్టెంబరు 14, 2025) మరిన్ని ఎక్కువ వివరాల కొరకు : https://olympiads.hbcse.tifr.res.inm, https://www.iapt.org.in
CBC 48143/12/0005/2526

10-08pg6exHMNWJQE.qxd:10-08pg6exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# నయనానందకరం.. శ్రీనివాస కల్యాణం

## - ఉదయగిరిలో కల్యాణంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు



**ఉదయగిరి (నెల్లూరు), ఆగస్టు 9, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణం శనివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. ప్రాచీన రంగనాయకుల స్వామి ఆలయంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అత్యద్భుతంగా జరిగిన శ్రీనివాస కళ్యా ణంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఎంపీ వేమిరెడ్డి.. ఆలయ అభివృద్ధికి తప్పకుండా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ప్రాచీన ఆలయాలు భారతీయ సాంస్కృతిక వైభవానికి అద్దం పడతాయన్నారు. హిందూ సమాజాన్ని ఏకం చేయడమే లక్ష్యంగా శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో తొలిసారిగా శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవం నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని ఆయన అభినందించారు. విజయ నగర రాజులైన రాయలవారి పాలనలో ఉదయగిరి ప్రాంతం 365 ఆలయాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిందన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ 600 ఏళ్ల క్రితం శ్రీకృష్ణ దేవరాయలు వారు నిర్మించిన రంగనాథ స్వామి ఆలయం మన ప్రాచీన శిల్ప కళా వైభవానికి ప్రతిరూపం అన్నారు.

శ్రీనివాసుని ఆశీస్సులతో ప్రజలందూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

టీడీపీ నేతలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో వైభవంగా గిరిప్రదక్షిణ



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 9, ప్రభాతవార్త** శ్రావణ మాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ వైభవంగా శనివారం జరిగింది. శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద రథం ప్రదక్షణకు నిర్వహించిన పూజాదికాల్లో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ జరిగిన గిరి ప్రదక్షణకు ముందు ప్రదర్శనగా కళాకారుల బృందాలు తప్పెట్లు, మేళతాళాలు, కోలాటాలు, నృత్యప్రదర్శనలు ప్రదర్శిస్తూ సాగుతుండగా గిరి ప్రదక్షణ జరుగుతున్న దారిలో భక్తులు టెంకాయలు కొట్టి, హారతులతో స్వాగతం పలికారు. - దుర్గమ్మవారికి బంగారు హారం కానుక: దుర్గమ్మవారికి శనివారం గుంటూరుకు చెందిన జీఎస్ కామరాజ్ దంపతులు సుమారు ఐదు లక్షలు విలువచేస 48 గ్రాముల బంగారు హారాన్ని ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. వారికిదుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మను దర్శించుకున్న కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి : దుర్గమ్మవారిని శనివారం కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలిత దంపతులు శనివారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఇఓ వికె శీనా నాయక్ వారికి దర్శన ఏర్పాట్లు చేశారు. - దుర్గమ్మను దర్శించుకున్న వివిపిలు: దుర్గమ్మ వారిని శనివారం కర్నాటక రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి లలిత దంపతులు శనివారం దర్శించు కున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటలిజెన్స్ డైరెక్టర్ జనరల్ మహేష్‌చంద్ర ల డ ా వా దర్శించుకున్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి మనోహార్ లాల్ మన్ను కోరి, బిజెపి నేతలు ఎా త ా ం ు నాగభూషణం, ప్రముఖ జ్యోతిష్యులు కృష్ణమాచార్యులు దుర్గమ్మను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వారికిదుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిత్యాన్నదానానికి విరాళం : దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన వంక మామిడి వేంకట రామమోహన్ రావు, కృష్ణకుమారి దంపతులు రు.1,01,016 విరాళం శనివారం అందించారు. దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికిదుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు.



# బసవ కోసం లక్నో నుండి పరిశోధన బృందం రాక

## - యాంత్రికలోపం నిజనిర్ధారణే కీలకం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 9,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్-బాగల్‌కోట్- మైసూర్ మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించేందుకు లక్నోలోని రీసెర్చ్ డిజైన్ స్టాండర్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్ఓ)కోచింగ్ విభాగం డైరెక్టరెట్ ప్రత్యేక బృందం వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత ఐదురోజులుగా ఎవరికీ అంతుబట్టని బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించేందుకు గుంతకల్లు, షోలాపూర్, బెంగళూరు డివిజన్‌ల సిబ్బంది విశ్వప్రయత్నాలు చేసింది. అయితే లోపం విషయం ఎవరికీ అంతుపట్టలేదు. దీంతో రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌ను శుక్రవారం రాత్రి హుబ్లీ రైల్వే వర్క్‌షాప్‌కు తరలించారు. మైసూర్-బాగల్‌కోట్-ఆదోని చేరే వరకు ఈ కారణంగా బసవ ఎక్స్‌ప్రెస్ 28చోట్ల మొరాయించి నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టరెట్ బృందంతో పాటు హుబ్లీ వర్క్‌షాప్, డివిజన్‌కు చెందిన మెకానికల్ ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు యాంత్రిక విభాగంలో నిష్ణాతులైన టెక్నీషియన్‌లు బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు.

# డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా పాత టైర్ల నుంచి తీసిన ఆయిల్

**విజయవాడ.ఆగస్టు9.ప్రభాతవార్తప్రతినిధి:** తారు తయారీ రంగంలో డిజిల్‌కు ప్రత్యామ్నయంగా పాత టైర్ల నుంచి తయారు చేస్తున్న ఆయిల్‌ను వినియోగిస్తున్నారు.దీంతో ఎందుకు ఉపయోగపడవనుకున్న పాత టైయిర్లకు డిమాండ్ పెరిగింది.పాత టైర్ల నుంచి వీటిని తీసే పరిశ్రమలు విశాఖపట్నం, విజయవాడల్లో ఉన్నాయి. పాత టైర్లను సేకరించి, వాటిని ముక్కలుగా కోస్తారు. ఆ టైర్లలో ఉండే ఇనుమును వేరు చేస్తారుఈ టైర్లు నుంచి ఇనుము, ఆయిల్, కార్బన్, ఇవన్నీ వాటి నుంచే వస్తున్నాయి. అనంతరం వాటిని యంత్రంలో వేసి, 250 నుంచి 370 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడకబెడతారు. తర్వాత అందులో నుంచి కార్బన్ వేరుచేసి, ఆ ద్రవాన్ని కండెన్సర్‌లోకి పంపించి చల్లబరుస్తారు. తద్వారా వచ్చే ఆయిల్‌ను వడకట్టి నిల్వ చేస్తారు. ఇలా చేయడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చు. అదే విధంగా ఆయిల్ ను పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చు. ఇలా వేరు చేసిన ఆయిల్ ను, ఇనుమును, కార్బన్ ను ఎలా ఉపయోగిస్తారు అనే దిశలో ఆలోచిస్తే ముందుగా టైర్ ఆయిల్‌ను తారు తయారీలో డీజిల్‌కి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తున్నారు. డీజిల్ లీటర్ 100 రూపాయలకి పైగా ఉండటంతో, ఈ తారు నుంచి తీసిన ఆయిల్ అయితే కేవలం రూ.65కే వస్తుంది. దీంతో పెట్టుబడి భారీగా తగ్గుతుంది. ఇంకా, అల్యూమినియం పాత్రలు, బెల్లం తయారీకి బాయిలర్స్‌లోనూ దీనిని వాడతారు. అదే విధంగా ఇనుమును రాయపూర్, ఛత్తీస్‌గఢ్ లోని పరిశ్రమలకు ఎగుమతి చేస్తారు. ఇక కార్బన్‌ను సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపిస్తారు. సిమెంట్ తయారీలో సున్నపురాయి, లేటరైట్‌ను వేడి చేసేందుకు బొగ్గుతో పాటు కార్బన్‌ను సైతం వేస్తారు. ఇలా చేయడం వలన పెట్టుబడి భారం తగ్గుతుంది. లీటర్ ఆయిల్ నాణ్యత, డిమాండ్‌ను బట్టి 65 రూపాయల వరకు విక్రయిస్తారు. 3,000 లీటర్లకు 1.95 లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుంది. ఆయిల్ 3000 లీటర్లు రాగా, ఇక ఇనుము కేజీ 16 రూపాయల చొప్పున రూ.12,000, కార్బన్ కేజీ రూ.6 చొప్పున రూ.17,850 ఆదాయం వస్తుంది. మొత్తంగా 2.25 లక్షల రూపాయల వరకు ఆదాయం సమకూరుతుంది. ఈ పరిశ్రమలు విజయవాడలోని ఆటోనగర్‌లో నాలుగు ఉన్నాయి. ఇక ఇబ్రహీంపట్నం మండలంలో రెండు పరిశ్రమలు ఉన్నాయి. విశాఖపట్నంలోనూ ఒకట్రెండు చోట్ల టైర్ల రీసైకిల్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ మొత్తం ప్రక్రియలో ఏదీ వృథా కాదు, అదే విధంగా పర్యావరణానికి సైతం ఎటువంటి కీడు జరగడం లేదని నిర్వాహకులు చెప్తున్నారు. పాతటైర్ల వల్ల కలిగే కాలుష్యాన్ని సైతం ఈ విధంగా నివారించవచ్చు.

# గుడిమల్లం ఆలయ పాలకమండలి నియామకానికి గ్రీన్ సిగ్నల్

## చైర్మన్‌గా గిరిబాబునాయుడు పేరును ప్రకటించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లం ఆలయానికి పాలకమండలి నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారి చేసారు. గతంలో 9 మంది సభ్యులతో ఉన్న పాలకమండలిని ఈ సారి 12 చేయవచ్చుననే ఊహాగానాలు సాగుతున్నాయి. పాలకమండలి చైర్మెన్‌గా బత్తల గిరిబాబునాయుడు పేరును శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రకటించారు. అంతేకాక సుధీర్‌రెడ్డి శాసనసభ్యుడుగా గెలిచినప్పటి నుంచి గుడిమల్లం, శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మెన్ పగ్గాలకు సంబంధించి పార్టీ కోసం పాటు పడిన పార్టీలో తనతో నడిచిన గిరినాయుడు,చెంచయ్యనాయుడుల పేర్లను ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారం చేపట్టి సుమారు 15 నెలలు గడిచింది.నామినేటెడ్ పదవులు అదిగో ఇదిగో అంటూ ప్రభుత్వం,పెద్దలు కాలయాపన చేస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రభుత్వం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లం ఆలయానికి ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ జారి చేసారు. 20రోజుల లోపల దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆశావహుల్లో ఆశలుచిగురించాయి. దరఖాస్తులను సమర్పించుటకు శాసనసభ్యుని ఆశీస్సుల కోసం క్యూకడుతున్నారు. పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉన్న గుడిమల్లం ఆలయం అభివృద్ధికి ప్రత్యేక నిధుల సాధన కోసం శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచినప్పటి నుంచి ప్రయత్నిస్తున్నారు. పురావస్తుశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గుడిమల్లం అభివృద్ధి ఒడిగట్టిన దీపంలా ఉండేది. 2014కిపూర్వం ధూప దీప నైవేద్యాలకు కూడా లేకుండా ఉండేది. 2014లో అప్పటి మంత్రి, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలకమండలిని నియమించారు. పగ్గాలను బత్తల గిరిబాబునాయుడుకు అప్పగించారు.ధార్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న గిరిబాబు నాయుడు తన సహచరులతో,గ్రామస్తులకు కలిసి అభివృద్ధికి బాట వేసారు. వీరు బాధ్యతలు స్వీకరించుటకు ముందు ఆలయ ఆదాయం కేవలం రూ.15వేలు ఉండేది. అలాంటిది ప్రచారాలతో ఆలయ ప్రాధాన్యతను పెంచారు. అంతకు ముందు ఎప్పుడు శివరాత్రి నిర్వహించారో తెలియదు కానీ వీరి హయాంలో 'మహాశివరాత్రిని' పున: ప్రారంభించారు. 2019 నాటికి వీరి పాలకమండలి పదవి కాలం పూర్తి అయ్యే సరికి నెలకు రూ.2లక్షల ఆదాయం వచ్చేటట్లు తీర్చి దిద్దారు. ఆలయ ఆస్తుల పరిరక్షణ బాధ్యత స్వీకరించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకున్నారు.2019 నుంచి 2014 వరకు పరిపాలించిన వారి హాయంలో ఏం జరిగిందో పరశురామేశ్వరునికే ఎరుక.తెలుగుదేశం హాయాంలో పాలకమండలి నెలకు రూ.2లక్షలు ఆదాయం వచ్చేటట్లు చేస్తే ఐదేళ్ళ పాటు పరిపాలించిన పాలకమండలి బాధ్యతలు అప్పగించే నాటికి కేవలం రూ.8లక్షలు నిధులు అందించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత ఈ ఆలయాభివృద్ధిపై దృష్టి సారించారు. ఆలయానికి రాక పోకలకు చక్కటి రోడ్డును నిర్మింపజేసారు. గతంలో పరిపాలించిన తెలుగుదేశం నాయకులు అనధికారికంగా చైర్మెన్ చొరవతో ఆలయాభివృద్ధి దిశగా పరుగులు తీయించారు.



# కారు ఢీకొని యువకుడు మృతి

## - మరో ఇద్దరికి గాయాలు

**ఉలవపాడు (నెల్లూరు), ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండలంలోని రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం భీమవరం గ్రామానికి చెందిన దేవండ్ల ప్రశాంత్, బాలుడు సాయి, కళ్యాణ్ ముగ్గురు ద్విచక్ర వాహనంపై ఉలవపాడు వచ్చి తిరిగి భీమవరం గ్రామ వెళ్లే క్రమంలో రాజుపాలెం అడ్డరోడ్డు దాటుతుండగా ఒంగోలు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులు ముగ్గురిని 108లో ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేవండ్ల ప్రశాంత్(25) చికిత్స పొందుతూ మృతి చెందగా, 8 ఏళ్ల సాయికి కాలు విరిగింది. మరో వ్యక్తి కళ్యాణ్ తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదే క్రమంలో ప్రమాదాన్ని కారణమైన కారు రాజుపాలెం నుంచి హైవే మీదుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజుపాలెంకి చెందిన ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేద పిల్లలకు విద్యనే ఆస్తిగా అందిస్తాం

## - పి4 కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలను ఆధునీకరిస్తాం
## - వీర్సీలో కార్పొరేషన్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో మంత్రి నారాయణ సమీక్ష



**నెల్లూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త-వైద్యం :** కార్పొరేషన్ పరిధిలోని 11 ప్రభుత్వ హైస్కూల్స్‌ను వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని హంగులతో సిద్ధం చేస్తామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మూలపేటలోని బాలికల ఉన్నత పాఠశాల, వీఆర్సీ పాఠశాల, ఆర్ఎస్ఆర్ పాఠశాలను మంత్రి నారాయణ పరిశీలించారు. వీఆర్సీ తరహాలోనే పాఠశాలలు మారుస్తానని మంత్రి నారాయణ తెలిపారు. ముందుగా మూలపేట బాలిక ఉన్నత పాఠశాల సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆధునీకరణ పనులను చేపట్టిన డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత సుధాకర్ రెడ్డితో మాట్లాడారు. శరవేగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. నూతన భవన నిర్మాణాలపై అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం వీఆర్‌సీ పాఠశాలలో కార్పొరేషన్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. హైస్కూల్ నిర్వహణపై వారందరికి సూచనలు అందజేశారు. పాఠశాల మెయింటెన్స్‌పై నిర్లక్ష్యం వహించవద్దని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పేరెంట్స్ అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్లాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఎంపీ వీపీఆర్ దత్తత తీసుకున్న ఆర్ఎస్ఆర్ స్కూల్‌ని ఆధునీకరణకు సిద్ధం చేసిన డిజైన్‌ను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014-19లో వీఆర్ హైస్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ ఇచ్చామని జిలాన లవిద్యార్థులకు 50 శాతం, ఇతర జిల్లాలకు 50 శాతం కల్పించామన్నారు. ఖర్చును కార్పొరేషన్ భరించిందన్నారు. నెలకి ఆరు లక్షల జీతాలు టీచర్‌లకి నారాయణ గ్రూపు చెల్లించిందని మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులతో అప్పటి మేయర్ అజీజ్ ర్యాలీ కూడా నిర్వహించారని, మా మీద కోపంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దాన్ని మూసేసిందని మండిపడ్డారు. నగర నడిబొడ్డులోని స్కూల్‌ని కూడా మూసేశారని, స్కూల్‌ని పున:ప్రారంభిస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చామని, అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసి మాట నిలబెట్టుకొన్నామన్నారు. పేదపిల్లలకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు. పీ 4 కార్యక్రమం ద్వారా అన్ని స్కూల్స్‌ని ఆధునీకరిస్తామన్నారు. మూలపేట బాలికోన్నత పాఠశాల, ఆర్ఎస్ఆర్ స్కూల్స్‌ని డిఎస్సార్ బ్రదర్స్, ఎంపీ వేమిరెడ్డిలు ఆధునీకరిస్తున్నారని, మరి కొంత మంది కూడా ముందుకు వస్తున్నారన్నారు.

# లారీ, బైక్ ఢీ ఒకరు మృతి

మర్రిపాడ (నెల్లూరు), ఆగస్టు 9, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మర్రిపాడు పెట్రోల్ బంక్ సమీపంలో నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేట్టూరి మహమ్మద్‌బాషా (22) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. మహ్మద్‌బాషా బద్వేల్ నుంచి రామస్వామిపల్లిలోని బంధువుల పెళ్ళికి వెళ్ళి తిరిగి బద్వేల్ కు వెళుతున్న సమయంలో లారీ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌లో వెళుతున్న ఇద్దరు వ్యక్తుల్లో చేట్టూరి మహమ్మద్‌బాషా అక్కడికక్కడే చనిపోయాడు. మరో వ్యక్తి కి తీవ్ర గాయాలైనాయి. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో హాస్పెటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మర్రిపాడు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పోస్టుమార్టంకై మహమ్మద్‌బాషా బాడీని ఆత్మకూరు హాస్పెటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రౌండ్‌ట్రిప్ ప్యాకేజీలో రైలుఛార్జీల్లో రాయితీ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దసరా పండుగ నేపథ్యంలో ప్రయా ణికుల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ రౌండ్ ట్రిప్ ప్యాకేజీని ప్రకటిం చింది. 20శాతం వరకు ఛార్జీల్లో రాయితీ ఉంటుందని భారత రైల్వేశాఖ శనివారం పేర్కొంది. ఆగస్టు 14నుంచి ఈ కొత్త పథకం బుకింగ్‌లు ప్రారంభమవుతాయని, ఒకసారి కన్‌ఫర్మ్ అయితే రీఫండ్ ఉండదని తేల్చిం ది. ప్రయాణికులకు ఇబ్బందులు లేని బుకింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో రౌండ్‌ట్రిప్ ప్యాకేజీ సరికొత్త పథకాన్ని ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసినట్లు వివరించింది. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే ప్రయాణికులు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, వెళ్లే ప్రయాణానికి, తిరుగు ప్రయాణానికి ఒకేసారి టికెట్లు బుక్ చేసు కోవాలని వెల్లడించింది. ప్రయాణీకుల వివరాలు, క్లాస్, బయలుదేరే స్థానం,గమ్యస్థానం రెండింటికీ ఒకేలా ఉండాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట తేదీలలో ప్రయాణించే వారికి స్కీం వర్తిస్తుంది. అక్టోబర్ 13 నుంచి 26 నడుమ వెళ్లే ప్రయాణీకులకు అందుబాటులో ఉంటుంది. అనంతరం నవంబర్ 17 నుంచి డిసెంబర్ 1 మధ్య తిరుగు ప్రయాణానికి కనెక్టింగ్ జర్నీ ఫీచర్‌ను ఉపయోగించి టికెట్లు రిజర్వ్ చేసుకోవాలి. అయితే అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఏఆర్‌పీ) వర్తించదని రైల్వే స్పష్టం చేసింది. రీఫండ్, టికెట్లలో ఎలాంటి మార్పులు చేయడానికి వీలుండదని, రెండు వైపులా కన్ఫర్మ్ అయిన టికెట్లకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది.

ఫ్లెక్సీ ఫేర్ విధానం ఉన్న రైళ్లు మినహా అన్ని రైళ్లు, అన్ని క్లాసులలో ప్రయా ణించవచ్చిని వివరించింది.ఆన్‌లైన్, ఆఫ్‌లైన్.. ఏ పద్ధతిలోనైనా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. అయితే రెండు టికెట్లనూ ఒకే విధానంలో బుక్ చేయాల్సి ఉంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

# రాష్ట్రంలో సోలార్ టెండర్లకు స్టే

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోలార్ టెండర్ల వ్యవహారంపై హైకోర్టు స్టే విధించింది. పీఎం సూర్యఘర్ కింద 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లతో పాటు, పీఎం కుసుమ్ పథకంలో భాగంగా 7.5 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో) గత నెలలో ఈ టెండర్లను పిలిచింది. అయితే ఈ టెండర్లకు సంబంధించి నాలుగు బడా కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడంపై తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ టెండర్ల కేటాయింపు కోసం పలు గ్రామాలను కలిపి ఒకే క్లస్టర్‌గా రెడ్కో అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌కు ఇద్దరు బిడ్డర్లు మాత్రమే ఎంపిక చేశారు. ఫైనాన్షియల్ అర్హతల పేరుతో ఇతరులను పక్కనపెట్టారు. ఈ నేపథ్యంలో కొందరు బిడ్డర్లకు రెండు క్లస్టర్లను కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో అసోసియేషన్ రిట్ పిటిషన్లు దాఖలు చేసింది. వాటిపై విచారించిన హైకోర్టు స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణం

**పెంచలకోన (రాపూరు, నెల్లూరు), ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు .సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి ఉన్నారు.

# వందే భారత్ ఢీకొని వ్యక్తి మృతి

## - 10 కి.మీ. మేర మృతదేహాన్ని ఈడ్చుకెళ్లిన రైలు



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... వెంకటాచలం వేదాయపాలెం రైల్వేస్టేషన్లో నడుమ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మృతుడు ట్రెన్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడ నుంచి నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ వరకు మృతదేహాన్ని లాక్కొని వచ్చింది. ప్రధాన రైల్వే స్టేషన్ వద్ద సుమారు 15 నిమిషాలకు పైగా రెస్క్యూ టీం శ్రమించి రైలు ఇంజన్ నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్ట్ మార్టానికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 50 ఏళ్ల వయసు ఉంటుందని, పచ్చ రంగు గీతల చొక్కా, నలుపు రంగు లుంగీ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే ఎస్సై జి హరిచందన కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇకపై నిమిషానికి లక్ష రైలు టిక్కెట్లు

## పిఆర్ఎస్ విధానంలో మార్పులు
## బుకింగ్ కష్టాలకు చెక్ పెట్టనున్న కేంద్రం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రైల్వే ప్రయాణీకులకు బుకింగ్ సౌకర్యం మరింత సులభతరం కానుంది. కేవలం నిమిషంలో లక్ష టిక్కెట్లు బుకింగ్ చేసుకునే వీలును పెంచనుంది. గతంలో ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టం (పీఆర్ఎస్) 25వేల చొప్పున ఉండేదని, అదే నాలుగురెట్లకు చేరువలో కేంద్ర యోచిస్తుంది. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్రమంత్రి కూడా ప్రకటించింది తెలిసిందే. 2010 నుంచి వాడుకలో ఉన్న పాత టెక్నాలజీ సర్వర్లు, సాఫ్ట్‌వేర్‌ల స్థానంలో అత్యాధునిక క్లౌడ్ టెక్నాలజీ ఆధారిత వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్క్, భద్రతాపరమైన అంశాలను పూర్తిగా ఆధునీకీకరించనున్నారు. ప్రయాణికుల దృష్ట్యా మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇక సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (సీఆర్ఐఎస్) ఆధ్వర్యంలో ఈ మొత్తం వ్యవస్థను సమూలంగా మార్పు చేస్తున్నట్లు వెల్లడించారు. రైలు టికెట్ల అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఏఆర్‌పీ)ను 120 రోజుల నుంచి 60 రోజులకు తగ్గించింది. అదేవిధంగా టికెట్ బుకింగ్ ట్రెండ్‌ను పరిశీలించడం, ఊహించని కారణాల వల్ల ప్రయాణాలు రద్దు చేసుకునే వారి సంఖ్యను మరింత తగ్గించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

ప్రయాణికులకు టికెటింగ్ సేవలను సులభతరం చేసేందుకు 'రైల్ వన్' అనే కొత్త మొబైల్ యాప్ ప్రవేశపెట్టింది తెలిసిందే.దీంతో రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్లను నేరుగా స్మార్ట్‌ఫోన్లలో బుక్ చేసుకోవచ్చు. ప్రస్తుతం రైళ్లలో దాదాపు 70 శాతం కోచ్‌లు నాన్ ఏసీవే అని, రాబోయే ఐదేళ్లలో మరో 17,000 జనరల్, స్లీపర్ కోచ్‌లను అదనంగా తయారు చేయనున్నట్లు ప్రకటించింది. గత ఏడాదిలో దూరప్రాంత రైళ్లకు 1,250 జనరల్ కోచ్‌లను అదనంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

# కవ్వాల్ అటవీప్రాంతంలో అధికారులు, గిరిజనుల మధ్య ఘర్షణ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులుల సంరక్షణ కేంద్రం పరిధిలో గల జన్నారం అటవీ డివిజ న్‌లో గిరిజనులకు, అటవీ శాఖ అధికారులకు మధ్య శుక్రవారం సాయంత్రం పోడు భూమి విషయమై ఘర్షణ తలెత్తింది. కవ్వాల్ సెక్షన్‌లోని పాలగోరి అటవీ ప్రాంతంలో సిర్పూర్ (యు)కు చెందిన కొందరు గిరిజనులు గుడిశెలు వేసుకోవడం, వాటిని అటవీ శాఖ అధికారులు తొలగించ డం జరుగుతోంది. ఇదే క్రమంలో శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ అధికారులు మరోసారి ఇక్కడ వెలసిన గుడిశెలను తొలగించేందుకు వెళ్లగా గుడిసెల్లో వున్న గిరిజనులు అధికారులపై దాడికి యత్నించారు. దీంతో అటవీ శాఖ అధికారులు కొంత వెనక్కు తగ్గి దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఫిర్యాదు మేరకు మంచిర్యాల డిఎస్‌పి భాస్కర్‌తోపాటు దండేపల్లి పోలీ సులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలికి చేరుకుని గిరిజనులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ గల సర్వే నంబర్ 112లో గల భూమి తమదేనని గిరిజనులు వాదిస్తుండగా ఈ భూమి రికార్డుల ప్రకారం అటవీ శాఖకు చెందినదని ఈ విభాగం అధికారులు చెబుతున్నారు.

10-8Pg5exN.qxd:10-8Pg5exN.qxd 1/1/02 5:54 AM Page 1



# చెలామణిలో లేని 334 పార్టీలు రద్దు

## రాజకీయ వ్యవస్థ నప్రక్షాళన దిశగా ఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, దేశంలో చెలామణీలోలేని 334రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది. ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది. అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి. గుర్తింపులేని పార్టీల జాబితాలో తెలుగు రాష్ట్రాలనుంచి 18 పార్టీలున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదు, తెలంగాణ నుంచి పదమూడు పార్టీలున్నట్లు ఈసీ తెలిపింది. ఆరు జాతీయ పార్టీలపరంగా బిజెపి, ఐఎన్‌సి అంటే






## భారతీయ పౌరసత్వం వదిలేసిన రెండులక్షలమంది పౌరులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారత పౌరసత్వాన్ని వదులుకుని విదేశీ పౌరసత్వం స్వీకరిస్తున్న వారి సంఖ్యఏటా పెరుగుతూనే ఉంది. గతేడాది కూడా రెండు లక్షల మందికి పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభకు తెలియజేసింది. వరుసగా మూడో ఏడాది కూడా ఈ సంఖ్య రెండు లక్షల మార్కును దాటడం గమనార్హం. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆయన వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2024లో 2,06,378 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారు. గత నాలుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2020లో 85,256 మంది, 2021లో 1,63,370 మంది, 2022లో అత్యధికంగా 2,25,620 మంది, 2023లో 2,16,219 మంది పౌరసత్వాన్ని త్యజించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు రెట్టింపు అయింది. 2011 నుంచి 2014 మధ్య ఏటా సుమారు 1.2 లక్షల మందే పౌరసత్వాన్ని వదులుకున్నారు.అయితే, పౌరసత్వాన్ని వదులుకోవడానికి గలకారణాలు పూర్తిగా వ్యక్తిగతమైనవని,అవి ఆయా వ్యక్తులకు మాత్రమే తెలుస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.43 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నారని, వారిలో 1.71 కోట్లు భారత సంతతికి చెందిన వారు కాగా, మరో 1.71 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఎన్‌ఆర్‌ఐలని ప్రభుత్వం తెలిపింది.




## ఎయిరిండియా ఉద్యోగులు,పైలట్ల వయోపరిమితి పెంపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా సంస్థ తమ ఉద్యోగులకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలోని పైలట్లు, ఇతర సిబ్బంది పదవీ విరమణ వయసును పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో పైలట్ల రిటైర్మెంట్ వయసు 65 ఏళ్లకు, పైలట్లు కాని ఇతర సిబ్బంది (నాన్ ఫ్లయింగ్ స్టాఫ్) రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెరగనుంది. ప్రస్తుతం ఈ రెండు విభాగాల ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 ఏళ్లుగా ఉంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఇటీవల జరిగిన ఒక టౌన్‌హాల్ సమావేశంలో ఎయిరిండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు.

## బైద్యనాథ్ ఆలయంలోకి చొచ్చుకెళ్లిన బిజెపి ఎంపిలపై కేసు

**రాంచీ,ఆగస్టు 9:** బీజేపీ ఎంపీలు నిశికాంత్ దూబే, మనోజ్ తివారీతో పాటు మరికొంత మందిపై జార్ఖండ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేవఘడ్‌లోని బాబా బైద్యనాథ్ జ్యోతిర్లింగ క్షేత్రంలోని ప్రధాన గర్భగుడిలోకి ఆ ఎంపీలు చొచ్చుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆగస్టు 2వ తేదీన ఆ ఎంపీలు మతపరమైన మనోభావాలను గౌరవించకుండా ప్రవర్తించినట్లు కేసులో పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. ఆలయ ప్రధాన పూజారి కార్తీక్ నాథ్ థాకూర్ ఆ ఇద్దరు ఎంపీలపై ఫిర్యాదు చేశారు. ఆగస్టు 2వ తేదీన రాత్రి 8.45 నిమిషాల నుంచి 9 మధ్య వీఐపీలకు కానీ, వీఐపీలకు కానీ ఎంట్రీ లేదు. శ్రావణ మాసం సందర్భంగా ఆ సమయంలో గర్భగుడిలో ప్రత్యేక పూజాలు నిర్వహిస్తుంటారు. ఎంపీలు ఇద్దరూ దూసుకు రావడం పట్ల బాబా బైద్యనాథ్ మందిర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విధుల్లో ఉన్న పోలీసులతోనూ దురుసుగా ఆ ఎంపీలు ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# రాహుల్ విందులో చివరి వరుసలో థాకరేలు

## అస్త్రంగా మలుచుకున్న బిజెపి, షిండే సేన!



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఏర్పాటు చేసిన విందు సమావేశంలో శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చివరి వరుసలో కూర్చోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపింది. ఈ ఫొటోను ఆధారంగా చేసుకుని బీజేపీ, ఏక్‌నాథ్ షిండే వర్గాలు ఉద్ధవ్‌పై తీవ్ర విమర్శలకు దిగగా, శివసేన (యూబీటీ) అంతే దీటుగా బదులిచ్చింది. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఇటీవల జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన విందులో ఉద్ధవ్ థాకరే, ఆయన కుమారుడు ఆదిత్య థాకరే, ఎంపీ సంజయ్ రౌత్ చివరి వరుసలో కూర్చున్నారు. ఎన్నికల కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ఫొటోను మహారాష్ట్ర బీజేపీ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి ఈ చిత్రంలో ఆత్మగౌరవాన్ని వెతకండి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఈ విషయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఘాటుగా స్పందించారు. శివసేన ఎన్డీఏలో ఉన్నప్పుడు ఉద్ధవ్ థాకరేకు ఎప్పుడూ ముందు వరుసలోనే గౌరవం దక్కేది. ఢిల్లీకి తలవంచేది లేదని చెప్పిన ఆయన పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో చూడండి. ఇది మాకు బాధ కలిగిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా స్పందిస్తూ బాలాసాహెబ్ థాకరే ఆశయాలను, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వారికి ఇలాంటివి ఏమీ అనిపించవు. కాంగ్రెస్ వారికి వారి స్థానం ఏమిటో చూపించింది అని ఎద్దేవా చేశారు. బీజేపీ, షిండే వర్గాల విమర్శలపై శివసేన యూబీటీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ నిజానికి మాకు ముందు వరుసలోనే సీట్లు ఇచ్చారు. కానీ ప్రజెంటేషన్ ఇస్తున్న టీవీ స్క్రీన్ సరిగా కనిపించకపోవడంతో మేమే వెనక్కి వెళ్లి కూర్చున్నాం. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మాకు ఎంతో గౌరవం ఇచ్చారు. బిజెపి అనవసరంగా ఎవరు ఎక్కడ కూర్చున్నారనే దానిపై రాద్ధాంతం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదిత్య థాకరే స్పందిస్తూ కొంత మంది ముందు వరుసలో సీటు కోసం పాకులాడుతారు. కానీ అది మాకు అవసరం లేదు. అక్కడ స్నేహపూర్వక వాతావరణం ఉంది. ఎన్నికల కమిషన్ బిజెపికార్యాలయం నుంచి నడుస్తోందన్న నిజం రాహుల్ గాంధీ ప్రజెంటేషన్‌లో బయటపడటమే వారి ఆగ్రహానికి కారణమని విమర్శించారు.

# భారీ వర్షాలకు గోడకూలి ఎనిమిది మంది మృతి

## ఇద్దరు చిన్నారులు, మహిళలు కూడా..



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నారులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరినగర్ మురికివాడలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. మృతులను ముట్టు అలీ (45), రబీబుల్ (30), షబీబుల్ (30), రుబీనా (25), డాలీ (25), హాషిబుల్, రుఖ్సానా (6), హసీనా (7)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే వారు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాత ఇనుము వ్యాపారులు నివసించే ఈ మురికివాడలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. స్తంభించిన జనజీవనం, విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. రాఖీ పండుగ రద్దీకి తోడు వర్షం కూడా తోడవడంతో పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మధుర రోడ్, కన్నాట్ ప్లేస్ సహా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావం విమాన సర్వీసులపైనా పడింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 130కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్‌రాడార్ డేటావెల్లడించింది. ఇండిగో, స్పైస‌జెట్, ఎయిర్ ఇండియా వంటి విమాన యాన సంస్థలుప్రయాణికులకుసూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు విమానస్టేటస్ చెక్ చేసుకోవాలని,తగినంత సమయంతో విమా నాశ్రయానికి చేరుకోవాలని ఎక్స్ వేదికగా కోరాయి.

# తనను తానే నాశనం చేసుకుంటున్న ట్రంప్

## జాన్ హాప్‌కిన్స్ వర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకే



**వాషింగ్టన్, ఆగస్టు 9:** భారత్‌తో వాణిజ్య యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనను తానే నాశనం చేసుకుంటున్నారని ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకే తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ దేశాలపై ట్రంప్ ఏకపక్షంగా విధిస్తున్న టారిఫ్‌లు అర్థరహితమని, ఆయన ఆర్థికవిధానాలు పూర్తిగా తప్పని ఆయన అభిప్రాయపడ్డారు. భారత ఉత్పత్తులపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు పూర్తిగా చెత్త నిర్ణయమని, అది ఇసుక మీద కట్టిన మేడలాంటిదని ఆయన టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. నెపోలియన్ చెప్పినట్టు, శత్రువు తనను తాను నాశనం చేసుకుంటున్నప్పుడు మనం జోక్యం చేసుకోకూడదు. ప్రస్తుతం ట్రంప్ అదే పని చేస్తున్నారని హాంకే అన్నారు. ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుందని, కాబట్టి ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కాస్త వేచి చూసే ధోరణి అవలంబించాలని ఆయన సూచించారు. రష్యా నుంచి భారత్ నిరంతరాయంగా చమురు దిగుమతి చేసుకుంటుండటాన్ని కారణంగా చూపుతూ, భారత వస్తువులపై అమెరికా మొదట 25 శాతం, ఆ తర్వాత దానిని అదనంగా మరో 25 శాతం పెంచి మొత్తం 50 శాతానికి చేర్చింది. బ్రెజిల్‌తో పాటు భారత్ కూడా ఇప్పుడు అమెరికా నుంచి అత్యధికంగా 50 శాతం టారిఫ్‌లను ఎదుర్కొంటున్న దేశంగా నిలిచింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది అన్యాయమైన, అసమంజసమైన చర్య అని పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల దేశంలోని టెక్స్‌టైల్స్, మెరైన్, లెదర్ వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థిక ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మరోవైపు, భారత్‌పై అక్రమంగా ఒత్తిడి తెస్తున్నారంటూ రష్యా, చైనాలు కూడా ట్రంప్‌పై విరుచుకుపడ్డాయి. అయితే, ఈ విమర్శలను ట్రంప్ తోసిపుచ్చారు. టారిఫ్‌ల వల్ల దేశ ఖజానాకు వందల బిలియన్ డాలర్లు వస్తున్నాయని, స్టాక్ మార్కెట్‌పై కూడా సానుకూల ప్రభావం చూపుతోందని ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు. టారిఫ్‌లపై వివాదం పరిష్కారమయ్యే వరకు భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని కూడా ఆయన తేల్చి చెప్పారు.

# ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలని ఐదుదేశాల మద్దతు

**వాషింగ్టన్, ఆగస్టు 9:** నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అధ్యక్షుడిగా పాలనా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే ట్రంప్ అద్భుతాలు చేశారని పలు దేశాధినేతలు పేర్కొంటున్నారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు అమెరికా అధ్యక్ష భవనంకూడా ఇటీవలే మీడియాకు ఓ ప్రకటనకూడా విడుదల చేసింది. ఆరు నెలల కాలం లో దాదాపు నెలకు ఓ యుద్ధం చొప్పున ఆరు యుద్ధాలను ట్రంప్ నివారించారని, ప్రపంచ శాంతి కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొంది. తాజాగా ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ అజర్ బైజాన్, ఆర్మేనియా దేశాధినేతలు ప్రతిపాదించారు. దీంతో ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్న దేశాల సంఖ్య ప్రస్తుతం ఐదుకు చేరింది. పాకిస్తాన్, ఇజ్రాయెల్ దేశాలు చాలా రోజుల క్రితమే ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలని ప్రతిపాదించాయి. రెండు రోజుల క్రితం కాంబోడియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. ట్రంప్ నివారించిన యుద్ధాలు ఇవేనని కూడా వైట్‌హౌస్ ప్రకటించింది. థాయ్ లాండ్- కాంబోడియా, అజర్ బైజాన్-ఆర్మేనియా,ఇండియా- పాకిస్థాన్, ఇజ్రాయెల్- ఇరాన్, రువాండా- కాంగో, సెర్బియా- కొసావో, ఈజిప్ట్- ఇథియోపియా దేశాల్లో జరుగుతున్న యుద్ధాలను ఆపి హింసను నివారించినట్లు శ్వేతసౌధం ప్రతినిధి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.



## భోపాల్‌లో చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**భోపాల్, ఆగస్టు 9:** దేశవ్యాప్తంగా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరుగుతున్నాయి. ఈ పండుగ సందర్భంగా మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ వినూత్న కార్యక్రమంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన సంప్రదాయానికి భిన్నంగా ఓ చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను చాటారు. భోపాల్‌లో జరిగిన రాఖీ వేడుకల్లో పాల్గొన్న శివరాజ్ సింగ్ చౌహాన్, ఓ వృక్షానికి రెండు రాఖీలు కట్టి, హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'వృక్షాలు మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. పక్షులు, ఇతర జీవరాశులు కూడా చెట్లనే జీవనాధారంగా చేసుకుని బతుకుతాయి.అలాంటి ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత' అని సందేశమిచ్చారు. మానవ సంబంధాలతో పాటు ప్రకృతితో బంధాన్ని కూడా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం, అక్కడికి వచ్చిన పలువురు మహిళలు, యువతులు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కురాఖీలుకట్టారు.ఆయన వారిని ఆప్యాయంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకలో సంప్రదాయం, సామాజిక సందేశం కలగలిసి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# శాంతి కోసం భూభాగాన్ని వదులుకోం: జెలెన్‌స్కీ


## డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడి మండిపాటు

**కీవ్, ఆగస్టు 9:** మూడున్నరేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెర పడేలా చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే వచ్చేవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీకి సిద్ధమవుతున్న ఆయన శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి ఉంటుందనే సంకేతాలిచ్చారు. అయితే దీనిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తోసిపుచ్చారు. శాంతి కోసం భూభాగాన్ని వదులుకోబోమని తేల్చిచెప్పారు. ఈ నెల 15న అలస్కా వేదికగా పుతిన్‌తో భేటీ కానున్నట్లు ట్రంప్ తన ట్రూత్ ఖాతాలో వెల్లడించారు. దీనిపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'అందుకు (శాంతి ఒప్పందం కోసం) కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, మార్చుకోవడంజరుగుతుంది. ఇరుపక్షాలకు మేలు జరిగేలా ఈ భూభాగాల మార్పిడి ఉంటుంది' అని ట్రంప్‌వెల్లడించారు. అయితే, ఏయే ప్రాంతాలను మార్చుకుంటారు? ఎవరు ఏ భూభాగాలను తీసుకుంటారు? అనే వివరాలను ఆయన చెప్పలేదు. వాస్తవానికి అలస్కాలో పుతిన్, జెలెన్‌స్కీతో త్రైపాక్షిక భేటీ నిర్వహించాలని ట్రంప్ భావించారు. ఇటీవల యుఎస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యా పర్యటన సమయంలోనూ ఇదే విషయాన్ని ప్రతిపాదించారు. కానీ, దీనిపై క్రెమ్లిన్ నుంచి ఏ స్పందన రాలేదని సమాచారం. దీంతో తొలుత పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీజరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

**అవి ఫలితం లేని చర్చలే: జెలెన్‌స్కీ**

ట్రంప్-పుతిన్ భేటీ వార్తలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోం. శాంతి స్థాపన కోసం నిర్వహించే సమావేశాల్లో మా గళాన్ని వినిపించాల్సిందే. అంతేగానీ, ఆక్రమణదారులకు ఉదారంగా మా భూభాగాన్ని వదులుకోలేం. ఉక్రెయిన్ లేకుండా జరిపే చర్చల్లో ఏ పరిష్కారాలు నిర్ణయించినా అవన్నీ శాంతికి వ్యతిరేకమే. వాటితో సమస్య తీరదు. ఆ నిర్జీవ పరిష్కారాలు ఏమాత్రం పనిచేయవు' అని జెలెన్‌స్కీ మండిపడ్డారు.

# గగనతలం మూసివేతతో పాక్‌కు రూ.126 కోట్ల నష్టం



**ఇస్లామాబాద్, ఆగస్టు 9:** జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో భారత విమానాలు తమ గగనతలం మీదుగా వెళ్లకుండా పాకిస్థాన్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయంతో దాయాదికే భారీ నష్టం ఎదురైంది. దీని వల్ల పొరుగు దేశానికి దాదాపు రూ. 126 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అసెంబ్లీలో సమర్పించిన నివేదికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయని పలు మీడియా కథనాలు వెలువడుతున్నాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 వరకు పాక్ తమ గగనతలాన్ని మూసివేయడంతో 4.10 బిలియన్‌ల పాక్ రూపాయలు (భారత కరెన్సీలో దాదాపు రూ.126 కోట్లు) నష్టం వాటిల్లిందని పాక్ ఎయిర్‌పోర్ట్సు అథారిటీ పేర్కొన్నట్లు తెలుస్తోంది. భారత్‌పై ఆంక్షల నేపథ్యంలో రోజుకు 100-150 విమానాలపై ప్రభావం పడిందని తెలిపింది. దీని కారణంగా విమానాల రాకపోకలు 20 శాతం తగ్గిపోయాయని వెల్లడించింది. ఫలితంగా పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు భారత విమానాలపై విధించే ఛార్జీలపై వచ్చే ఆదాయంపై తీవ్ర ప్రభావం పడినట్లు వివరించింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం చోటుచేసుకున్న దౌత్యపరమైన ఉద్రిక్తతల్లో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయడంతో తాము గగనతలాన్ని మూసివేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ ఆంక్షలను ఈ నెల 24 వరకు పొడిగించారు. దీనికి ప్రతిగా భారత్ కూడా పాక్ విమానాలకు తమ గగనతలాన్ని మూసివేసింది.

పహల్గాంలో ఉగ్రదాడి ఘటనపై దేశమంతా ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.దీంతో ఉగ్రవాదులను పోషిస్తున్న పాక్‌పై కఠినచర్యలు తీసుకుంది. అందులో భాగంగా సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్‌ను విడిచి వెళ్లాలని ఆదేశించింది. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది.

## సంక్షిప్తంగా..

### రజనీ స్టయిల్‌లో సింగపూర్ పోలీసు పవర్‌హౌస్.. నెటిజన్లు ఫిదా




**సింగపూర్‌సిటీ,ఆగస్టు 9:** అగ్రహీరో రజనీకాంత్‌కు ఉన్న ఫేమ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ తలైవాకు అభిమానులు ఉన్నారు. సినిమాల్లో రాజకీయ నేతగా, పోలీసు ఆఫీసర్‌గా ఆయన నటనలోని స్టయిల్, గ్రేస్ మరెవరికీ సాధ్యం కాదు. తాజాగా సింగపూర్ నేషనల్ డే పెరేడ్ సందర్భంగా అక్కడి పోలీస్ ఫోర్స్ రూపొందించిన విడియో తలైవాకు ప్రపంచ దేశాల్లో ఉన్న అభిమానాన్ని మరోసారి చాటిచెప్పింది. సింగపూర్ పోలీసులు విడుదల చేసిన విడియోలో త్వరలో ప్రజల ముందుకు రానున్న రజనీకాంత్ 'కూలీ' చిత్రంలోని పవర్‌హౌస్ మ్యూజిక్ ప్లే అవుతుండగా అక్కడి పోలీసు అధికారులు ఒకరి తర్వాత ఒకరు తలైవా శైలిలో పోజులిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. పోలీసుల పరాక్రమానికి గుర్తుగా రూపొందించిన ఈ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రజనీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### 'రుద్రాస్త్ర' గూడ్స్ రైలు 4.5 కి.మీల పొడవు

**హైదరాబాద్, ఆగస్టు9, ప్రభాతవార్త:** భారత రైల్వేశాఖ చరిత్రలో తొలిసారిగా 'రుద్రాస్త్ర' పేరిట అతిపెద్దగూడ్స్ రైలునుప్రారంభించారు. సుమారు 4.5కిలోమీటర్ల పొడవు, 354వ్యాగన్లు, ఏకంగా ఏడు ఇంజిన్లతో ప్రత్యేకంగా తయారు చేశారు. 200కి.మీటర్ల దూరం రవాణ సామర్థ్యం పెంచేందుకు ప్రయోగాన్ని అమలు చేశారు. కేంద్ర రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ నప్రశంసించిన రైల్వే యంత్రాగానికి కితాబునందించారు. భారత రైల్వేచరిత్రలో రికార్డుఅని, పొడవైన గూడ్స్ రైలును విజయవంతంగా నడిపి సరికొత్త అధ్యయమని పేర్కొన్నారు. అయితే ఈస్ట్ సెంట్రల్ రైల్వేపరిధిలోని పండిత్‌దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ డివిజన్ ఈ ఘనతనుసాధించింది. గంజ్ కవాజా స్టేషన్‌నుంచి గర్వా రోడ్‌స్టేషన్ వరకు 200కిలోమీటర్ల దూరాన్ని ఈరైలు కేవలం ఐదుగంటల్లోనే పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆరు ఖాళీ బాక్సన్ ర్యాక్‌లను అనుసంధానించి సిద్ధం చేశారు. గంటకు సగటున 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిందని వివరించారు.

### పాక్ జెట్‌లను ఐదింటిని కూల్చేశాం: ఎయిర్‌ఫోర్స్ చీఫ్ అమర్‌ప్రీత్ సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు భారీగా నష్టం వాటిల్లిందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తాజాగా వెల్లడించారు. పక్కా ప్రణాళికతో పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడానికి క్షిపణులు వినియోగించామని చెప్పారు. ప్రతిదాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రయత్నించగా మన సేనలు సమర్థమంతంగా అడ్డుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ యుద్ధ విమానాలు మన సరిహద్దుల్లోకి రాగా ఐదు ఫైటర్‌జెట్లను కూల్చేశామని చెప్పారు. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 డిఫెన్స్ మిసైల్ లాంచర్‌తో ఈ ఐదు విమానాలతో పాటు మరో భారీ విమానాన్ని కూడా కూల్చేశామని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు. వీటన్నింటినీ గాల్లోనే ఎదుర్కొన్నామని చెప్పారు. అదే సమయంలో ఎయిర్ బేస్‌లో పార్క్ చేసిన మరో రెండు విమానాలను కూడా మన క్షిపణులు ధ్వంసం చేశాయని వివరించారు.

### ఉగ్రదాడిలో ఇద్దరు సైనికులు మృతి

**కుల్గాం, ఆగస్టు 9:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో జరుగుతున్న పోరులో మరో ఇద్దరు భారత సైనికులు ప్రాణాలు అర్పించారు. దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్ అఖల్‌లో శనివారం ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా గాయపడ్డారు. వీరమరణం పొందిన వారిని లాన్స్ నాయక్ ప్రీత్‌పాల్ సింగ్, సిపాయి హర్మిందర్ సింగ్‌గా సైన్యం గుర్తించింది. వారి త్యాగానికి నివాళులు అర్పిస్తున్నట్టు భారత సైన్యానికి చెందిన చీనార్ కోర్ ఓ ప్రకటనలో తెలిపింది.

### ఇడ్లీ వ్యాపారిపై ఎంఎన్‌ఎస్ నేతల దౌర్జన్యం

**ముంబయి, ఆగస్టు 9:** మహారాష్ట్రలో మరోసారి భాషా వివాదం రాజుకుంది. మరాఠీ మాట్లాడే వారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఓ ఇడ్లీ వ్యాపారిపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. కల్యాణ్‌లోని దుర్గామాత మందిరం సమీపంలో ఉన్న రాయల్ స్టార్ ఇడ్లీవాలా వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా 'అన్నా' అని పిలువబడే సదరు ఇడ్లీ వ్యాపారి, మరాఠీ ప్రజల గురించి అవమానకరంగా మాట్లాడారని కొందరు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎన్‌ఎస్ కార్యకర్తల బృందం ఆయనపై దాడి చేసినట్టు తెలుస్తోంది. వ్యాపారితో బలవంతంగా చేతులు జోడించి బహిరంగంగా క్షమాపణ చెప్పించారు.

10-8pg4.qxd:10-8pg4.qxd 1/1/02 6:59 AM Page 1



ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ముమ్మరంగా సాగుతున్న తరుణంలో అందుకు అవసరమైన పెట్టుబడుల కింద రుణాలు మంజూరు చేయడంలో రైతులకు బ్యాంకులు షాక్ ఇస్తున్నాయి. లక్ష్యాలు ఘనంగా నిర్ణయించుకున్నా వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో బ్యాంకులు చేతులెత్తేస్తున్నాయి. రైతులుపంట రుణాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరగడంతో పాటు, సిబిఎల్ స్కోరు పేరుతో పెట్టుబడిని ఇవ్వకపోవడమే కాకుండా రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలను సైతం పలు బ్యాంకులు తుంగలో తొక్కుతున్నాయి. బ్యాంకర్ల నుంచి సరైన సహకారం లేకపోవడం, వడ్డీ వ్యాపారులపై ఆధారపడటం వంటి ప్రాధాన్యతాంశాలు రైతులకు పెను సమస్యగా మారాయి. బ్యాంకులు రుణాలు మంజూరు చేయడంలో జాప్యం చేస్తుండడంతో రైతులు పెట్టుబడి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. దీంతో రైతులు ప్రత్యామ్నాయంగా వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తులు, సంస్థల వద్ద అప్పులు చేస్తుండటంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పంట రుణాలు అడుగుతుంటే ఎందుకు ఇవ్వట్లేదని ఇటీవల రైతులు బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలవద్ద నిరసనలుచేశారు. మరో పక్క కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి రైతులకు సరైన అవగాహన లేకపోవడం, డబ్బును తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు తలెత్తడంతో కార్డుల వినియోగం తక్కువగా ఉంది. ఇకకౌలు రైతులపరిస్థితి దయనీయంగా ఉంది. దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్యతా రంగాల రుణాల పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని, కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్‌స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా బ్యాంకులు వారికి మొండి చెయ్యి చూపుతున్నాయి.

# రైతులకు బ్యాంకుల షాక్

**సిహెచ్ వి వి రఘుబాబు**

వ్యవసాయంలో అత్యంత కీలకమైన ఖరీఫ్, రబీ సీజనుకు సంబంధించి రుణాల విషయంలో రైతుల పట్ల బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు ఘోరంగా విఫలమవుతున్నాయి. వార్షిక లక్ష్యాలను గొప్పగా ప్రకటిస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో చేరుకోవడం లేదు. ఈ నేపథ్యంలో బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోంది. ప్రస్తుత యాసంగితో పాటు, వానాకాలం సీజనులో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చెయ్యి చూపించాయి. లక్ష్యాలు ఘనంగాఉన్నా, వాటి ఆచరణలో మాత్రం వెనుకబడిపోతున్నాయి. ఈ సీజన్లలో కలిపి ఎస్ఎల్‌బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ)రూ.90,795.19 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యాలను నిర్ధారించింది. ఇందులో ఖరీఫ్ (వానాకాలం)లో 60 శాతం, రబీ (యాసంగి)లో 40 శాతం చొప్పున రైతులకు పంట పంపిణీ చేయాలని బ్యాంకర్లకు నిర్దేశించింది. అయితే గడచిన ఖరీఫ్‌లో రూ. 54,480 కోట్ల లక్ష్యం పెట్టుకోగా, బ్యాంకులు 24 లక్షల 5 వేల 419 మంది రైతులకు రూ.44,438 కోట్ల రుణాలు మాత్రమే అందించాయి. దీంతో ఆ సీజన్లో లక్ష్యాల కంటే రూ.10 వేల కోట్లను కోత పెట్టింది. ఇక ఇటీవల ముగిసిన యాసంగి సీజనులో రూ.36,315.19 కోట్ల లక్ష్యం పెట్టుకోగా రూ.22,744.92 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చాయి. ఇలా 2 సీజన్లలో 39లక్షల 90 వేల191 మంది రైతులకు రూ.67,182.92 కోట్ల రుణాలు (74 శాతం) అందించాయి. అయితే ఈ మేరకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు చెబుతున్నా, వ్యవసాయ పెట్టుబడికి కొత్తగా రుణాలు ఇవ్వక, వడ్డీలు కట్టించుకుని ఎక్కువగా బుక్ అడ్జిష్‌మెంట్లు చేయడం విశేషం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తున్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. ఇక జనవరి చివరి నాటికే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేస్తోంది. అయితే బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అలాగే రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలను ఆమోదించడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో పంట



రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేయక తప్పడం లేదు. వరి, పత్తి లాంటి ఏ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40 వేల రూపాయలకు మించిన పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడంతో సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇక కౌలు రైతులకూ రుణాలు అందే పరిస్థితి లేకుండా పోయింది. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్య రంగాల రుణాల (పీఎస్ఎల్) పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఈ రుణాలు మంజూరుకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 196జిల్లాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, అందులో తమిళనాడులో నుంచి అత్యధికంగా 34, హరియాణాలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాలు, పంజాబ్‌లలో 15 చొప్పున, తెలంగాణలో 7 జిల్లాలుఉన్నాయి. రాష్ట్రంలోని ఈ ఏడు జిల్లాల్లో జనగామ, హన్మకొండ, సూర్యాపేట, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపింది. పీఎస్ఎల్ అతి తక్కువగా ఉన్న 196 జిల్లాలను ప్రకటించగా వీటిలో తెలంగాణ నుంచి ఆదిలాబాద్, ఏపీలోని అల్లూరి సీతారామరాజు ఉన్నాయి. వడ్డీ వ్యాపారుల వద్ద ఎవరైనా ఒక వ్యక్తి అధిక వడ్డీకి అప్పు తీసుకుంటే అతడిని ఆదుకునేందుకు రూ.లక్ష రుణం కల్పించాలని నిర్దేశించింది. సన్న, చిన్నకారు రైతులకు పంట రుణాలను పీఎస్ఎల్ కింద ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ కార్మికులకు, రాతపూర్వక ఒప్పందం లేకుండా నోటిమాటగా భూమి యజమాని నుంచి పొలం కౌలుకు తీసుకుని సాగుచేసే రైతులకూ, పంటను పంచుకునే ఒప్పందంతో సాగు చేసే రైతులకు కూడా సన్న, చిన్నకారు రైతులకు ఇచ్చినట్లే క్రాప్ లోన్ ఇవ్వాలి. అయితే బ్యాంకులు వీటిని పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా పంట రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు సవాలక్ష నిబంధనలు విధిస్తున్నాయి. ఈ ఖరీఫ్ నుండి పంట రుణాలకూ బ్యాంకులు సిబిల్ స్కోర్ వర్తింప చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పంటరుణాలను మంజూరు చేయడంలో బ్యాంకులు ఈ కొత్త నింబధనలను తెరముందుకు తెస్తున్నాయి. సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నాయి. కచ్చితంగా అమలు చేస్తున్న ఈ సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రుణాలు ఇస్తున్నాయి. అది తక్కువ ఉన్న రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదు. సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్న, సన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రిక వరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలుమంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణా ల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది. దీంతో పలువురు చిన్న, సన్నకారురైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేక పోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదేవిధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాదివరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడిపోయింది. దీంతో లక్షలాది మంది చిన్న, సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగా తేలారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిగణనలోకి తీసుకుంటుండడంతో రైతుల్లో కలవరం మొదలైంది.

---

కర్ణాటక

# నేరము.. శిక్ష

**ఎ.వి.వి ప్రసాద్**

తప్పు చేసిన వారు తప్పించుకోలేరు. అది మామూలు వ్యక్తికైనా, సమాజంలో గౌరవ, హోదాలు ఉన్నవారికైనా వర్తించే న్యాయమే. పార్లమెంటు సభ్యునిగా, ఒక మాజీ ప్రధాని మనవడుగా సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు పొందుతూ తన స్థాయికి భిన్నమైన అనాగరిక చర్యలకు పాల్పడిన ప్రజ్వల్ రేవణ్ణ ఇవాళ ఊచలు లెక్కపెట్టుకోవలసిన పరిస్థితికి వచ్చాడు. అత్యాచార కేసులో అరెస్టయిన రేవణ్ణ ఏదోవిధంగా శిక్ష నుంచి తప్పించుకొనడానికి పెద్ద ప్రయత్నమే చేశాడు. పోలీసులకు, సిట్ అధికారులకు దొరికిన సాక్ష్యాధారాలను 'నకిలీ'విగా నమ్మించే ప్రయత్నం కూడా ఎక్కువే చేశాడు. తాను మాజీ ఎంపి, మాజీ ప్రధాని మనవడు కావడంతో తద్వారా లభించిన 'అదనపు గౌరవ, హోదా'లను దుర్వినియోగం చేసే ప్రయత్నాలు కూడా విరివిగానే చేశాడు. అయితే శిక్ష పడకుండా తప్పించుకోలేకపోయాడు. గత శనివారం (2, ఆగస్టు) ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.11.35 లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పడంతో దోషిగా ప్రజల ముందు నిలబడ్డాడు. అతడిది చిన్న వయసనీ (34), మెకానికల్ ఇంజినీరింగ్ చదివి రాజకీయాలపై ఆసక్తితో ఎంపిగా పోటీచేసి గెలిచాడనీ, రెండోసారి పోటీ చేసినప్పుడు (2024) ప్రత్యర్థులు కుట్ర పన్ని అతడిని రకరకాల కేసుల్లో ఇరికించారనీ, ప్రజ్వల్‌కు ఉన్న ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పును సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాలనీ, తక్కువ శిక్షవిధిస్తే పాప ప్రక్షాళన చేసుకుంటాడనీ అతడి తరఫున వాదించిన న్యాయవాది జి. అరుణ్ పేర్కొన్నారట. ఈ వాదన మరింత చోద్యంగా కనిపిస్తుంది. అతడు చేసిన నేరాలు సాధారణమైనవి కావు. ఏ చిల్లర దొంగతనమో అయితే న్యాయమూర్తి క్షమించి తక్కువ శిక్ష వేయవచ్చు. కానీ రేవణ్ణ నేరాలు అసాధారణమైనవి. పైగా అతడొక ఉన్నత స్థాయి పార్లమెంటేరియన్. కానీ పనిమనిషి పైనే అత్యాచారం జరిపిన అవినీతిపరుడు. మైసూరు జిల్లా కె.ఆర్. నగర్‌కు చెందిన బాధితురాలు ఇచ్చినఫిర్యాదుతో పోలీసులు కేసు పెట్టారు. ప్రజ్వల్ ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఆమెకు కొడుకు, కోడలు, మనవడు కూడా ఉన్నారు. హాసన్ జిల్లాలోఉన్న ఒ ఫాంహౌస్‌లోను, బెంగళూరు నివాసం లోను ప్రజ్వల్ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని కేసులు నమోదయ్యాయి. కేసు దర్యాప్తు మొదలవగానే బాధితురాలిని ప్రజ్వల్ తల్లిదండ్రులు కిడ్నాప్ చేసినట్లుగా అప్పట్లో వార్తలు వచ్చాయి. సిట్ పోలీసులు 2024 సెప్టెంబర్‌లో ఆమెను రక్షి ంచడంతో



ప్రజ్వల్ రేవణ్ణ

కేసు కూడా అసలైన మలుపు తిరిగిం ది. పలువురు మహిళలపై లైంగికవేధింపులకు పాల్పడిట్లు ఆరోపణలున్నకొన్ని విడియోలు అంతకు ముందే వెలుగులోకి రావడంతో ప్రజ్వల్ జర్మనీకి పారిపోయాడు. అతడిని రప్పించడానికి రెడ్‌కార్నర్ నోటీసు కూడా జారీ అయింది. ఎట్టకేలకుతిరిగి వచ్చిన అతడిని బెంగళూరు విమానాశ్రయంలోనే పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత సిట్ అతడిపై గల అన్ని కేసులను విస్తృతంగా దర్యాప్తు జరిపి 1632 పేజీల నివేదికను గత డిసెంబర్‌లో సమర్పించింది. దానిపై విచారణలు జరిగిన తర్వాత కోర్టు తీర్పుచెప్పింది. రెండువేలు పైగా విడియో సాక్ష్యాలు కోర్టుకు లభించడం, రేవణ్ణ నేర సంబంధాలను అవి బలహీనపరచలేకపోవడంతో కోర్టు కూడా శిక్షనుంచి అతడిని తప్పించలేకపోయిందనే భావించాలి. ఎంపీగా ఉన్నప్పుడు తనవద్దకు వివిధ సమస్యలతో వచ్చిన యువతులు, గృహిణులతో ప్రజ్వల్ పరిచయం పెంచుకొని వారితో 'సన్నిహితం'గా మెలిగేవాడనీ, కొందరిపై అత్యాచారాలకు పాల్పడ్డాడనీ ఆరోపణలు వచ్చాయి. ఒక ప్రజాప్రతినిధిగా అటువంటి నేరాలకు పాల్పడిన వారికి ఎలాంటి శిక్ష వేయాలి! ఎన్నికల వేళ ప్రత్యర్థులు ఈ రహస్యాలు బట్టబయలు చేశారన్నది నిజం కాదు. అంతకు ముందే రేవణ్ణపైకొన్ని కేసులు నమోదయ్యాయి. పోలీసులు, కేంద్రంలోని 'పెద్ద'నేతలు తనకు అనుకూలమే అనేఅధికార గర్వంతో చాలాఅనుచితాలకు ఆయనపాల్పడ్డాడు. ప్రజ్వల్ ఫోన్, పెన్‌డ్రైవ్‌లలో 2296 అశ్లీల విడియోలు, ఫొటోలను పోలీసులు గుర్తించారంటే అతడి మానసిక దౌర్బల్యమేమిటో తేలికగానే అర్థమవుతుంది. తానుచేసే లైంగిక దాడినిస్వయంగా విడియోలు తీయడం అతడికున్న మరో దురలవాటు కావడంతో అవే అతడి శిక్షకు కారణమయ్యాయి. పనిమనిషిని కిడ్నాప్ చేసిన కేసులో రేవణ్ణ తండ్రికూడా అరెస్టయి ప్రస్తుతం బెయిలు మీద ఉన్నారు. అరెస్టయిన తర్వాత గత 14 నెలలుగా జైల్లో ఉన్న రేవణ్ణ బెయిలు కోసం ఎంతో ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి సుప్రీంకోర్టు కూడా ఆయన బెయిలు పిటిషన్‌ను తిరస్కరించింది. రేవణ్ణపై నాలుగు అత్యాచారం కేసులు నమోదు కాగా ఇది మొదటి కేసులో తీర్పు. మరోమూడు కేసుల విచారణ ఇంకా సాగుతోంది. అతడి తాత మాజీ ప్రధాని, పిన తండ్రి కేంద్ర మంత్రి, తండ్రి ఎమ్మెల్యే, తల్లి గతంలో కార్పొరేటర్. నిజానికి ఎంతోహుందాగా, మరెంతో గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఎంతో అవకాశం ఉంది. రాజకీయ కుటుంబం కావడం వల్ల తానుకూడా ఎంపి కాగలిగాడు. దానితో గొప్ప అధికారం కూడా చేతుల్లోకి వచ్చింది. కానీ వాటన్నిటినీ అనేక రకాలుగా దుర్వినియోగం చేసుకొని ఇవాళ శాశ్వతంగా జైలులోనే గడపవలసిన దుస్థి తిని తెచ్చుకున్నాడు. హైకోర్టుకు అప్పీలు చేయ నున్నట్లు ప్రకటించాడు కానీ సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరాభియోగాలున్న అతడిని హైకోర్టు మాత్రం క్షమించగలదా! తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లినా శిక్ష నుంచి తప్పించుకోలేక పోవచ్చు. సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండవ లసిన నాయకులే నేరగాళ్లయితే ఫలితం ఎలా ఉంటుందో చెప్పడానికి రేవణ్ణ ఉదంతమే ఉదా హరణ. ఇలాంటి గోముఖ వ్యాఘ్రాలు ఇంకా ఉన్నాయి. కోర్టులు వారికి కూడా తగిన

---

అమెరికా

# ట్రంప్ 'మాగా'కు వారసుడొచ్చాడు!

**గన్ని మోహన్**

అన్నీ నేనే, అంతానేనే ఉండాలని సర్వదా ప్రయత్నించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఎట్టకేలకు తన రాజకీయ వారసుడిని ప్రకటించారు. అమెరికా పౌరులు, సెనేట్, ప్రతినిధుల సభల్లో ప్రజాప్రతినిధులందరూ విస్తుపోతున్నా ట్రంప్ మాత్రం తమ మేక్ అమెరికా గ్రేట్ అగైన్(మాగా)వారసత్వం కొనసాగించాలంటే ప్రస్తుత ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ ఒక్కరికే ఆ సమర్థత ఉందని ప్రకటించారు. అంతేకాకుండా జెడీవాన్స్ ఇటీవలి కాలంలో తాను కృషిచేసిన శాంతి ఒప్పందాలు, యుద్ధవిరమణ ఒప్పందాలు వంటి వాటికి కీలక భూమిక పోషించారని, ప్రపంచశాంతికి అవసరమైన కృషి చేయగలిగే సామర్థ్యం ఆయన ఒక్కరికే సొంతం అన్నట్లుగా ట్రంప్ చెప్పారు. ఆయనతోపాటు అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రుబియోకు సైతం ఆ సామర్థ్యాలు ఉన్నాయని, వీరిరువురూ కలిస్తే అమెరికాను తన నినాదం 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'ను సార్థకం చేయగలుగుతారన్న విశ్వాసం తనకు ఉందన్నట్లు ట్రంప్ చెప్పారు. న్యాయంగా చెప్పాలంటే జెడీవాన్స్ మాగా ఉద్యమానికి సుస్పష్టమైన వారసుడని అన్నారు. అధ్యక్ష పదవిలోకి వచ్చి ఆరునెలలు పూర్తిచేసుకున్న ట్రంప్ వివిధ దేశాలపై అంటే సుమారు 90కిపైగా దేశాలపై సుంకాలు విధించి వివాదాస్పదుడయ్యారు. అమెరికా కోశాగారాన్ని నింపడమే పనిగా పెట్టుకున్న ట్రంప్ చివరకు తన మిత్రదేశాలు, వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలను కూడా వదల్లేదు. దీనిపై అటు రిపబ్లికన్స్, సెనేట్ లలో తీవ్రనిరసన వ్యక్తం అవుతున్నా తన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఈ సుంకాల అమలుకు శ్రీకారం చుట్టారు. ఇక రాజకీయంగా చూస్తే ఎన్నికలకు ముందునుంచి కూడా ఫక్తు అమెరికన్ రాజకీయాలను అమలు చేస్తున్న జెడివాన్స్ భారత మూలాలున్న ఉషా చిలుకూరినివివాహం చేసుకున్న తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకి రావడం ప్రారంభించారు. 2023నుంచి 2025 వరకూ అమెరికాలోని ఒహియో నుంచి సెనేట్‌లో ప్రాతినిధ్యం వహించారు. అమెరికాకకు 50వ ఉపాధ్యక్షుడిగా అనూహ్యంగా వచ్చారు. జేమ్స్ డేవిడ్ వాన్స్ 1984 ఆగస్టు 2వ తేదీన వాన్స్ జన్మించిన తర్వాత విద్యా అనంతరం రిపబ్లికన్ పార్టీలో చేరి అమెరికా క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. రాజకీయ నాయకుడేకాకుండా రచయిత, అటార్నిగాను మైరైన్‌కార్ప్స్‌లో పనిచేసిన ప్రముఖుడైన వాన్స్ సెనేట్ ప్రతినిధిగా రాజకీయాల్లో వెలుగులోకి వచ్చారు. రిపబ్లికన్ నేషనల్ కమిటీకి ఆర్థికవిభాగం చీఫ్‌గా కూడా వ్యవహరించారు. యేల్ లాస్కూలు నుంచి లా డిగ్రీ పొందిన తర్వాత కార్పొరేట్ లాయర్‌గా కొన్నాళ్లే కొనసాగారు. వెంచర్ క్యాపిటలిస్ట్‌గా కూడా ఉన్నారు. 2016లో ఆయన రచించి



జెడివాన్స్

హిల్‌బిల్లీ ఎలిగీ పుస్తకంతో ఒక్కసారిగా అమెరికా పౌరుల దృష్టిని ఆకర్షించారు. అమెరికా చరిత్రలో అత్యంత పిన్నవయసులో ఎన్నికైన మూడో ఉపాధ్యక్షుడిగా కూడా ఆయన రికార్డు సాధించారు. అమెరికా మెరైన్ కార్ప్స్‌లో ఆయన మిలిటరీజర్నలిస్టుగాపనిచేస్తూ 2005లో జరిగిన ఇరాక్ యుద్ధభూమిలో కూడా పనిచేసారు. యుద్ధఫోటోలు తీసి వ్యాసాలు రాస్తుండేవారు. లాస్కూలులో చదివిన తర్వాత వాన్స్ రిపబ్లికన్ సెనేటర్ జాన్ కార్నిన్‌కకు పనిచేసారు. జడ్జి డేవిడ్ బన్నింగ్‌వద్ద లా గుమస్తాగా కూడాచేసారు. ఆ తర్వాత శాన్ ఫ్రాన్సిస్కోకుమకాం మార్చి టెక్ ఇండస్ట్రీలో చేరి వెంచర్ క్యాపిటలిస్ట్‌గా పనిచేసారు. 2016లో ఓహియోకు మకాం మార్చి ఇక అక్కడి నుంచి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. విద్య, మాదకద్రవ్యాల నిరోధకం, ఇతర సామాజిక దుష్ఫలితాలపై ఎక్కువ పనిచేసారు. ఇక రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్ లో ట్రంప్ ఉపాధ్యక్షుడిగా వాన్స్ పేరునుప్రకటిం చిన వెంటనే ఇక అమెరికా రాజకీయాల్లో జేమ్స్‌డేవిడ్ వాన్స్‌పేరు మారుమోగిపోయింది. ఫ్లోరిడా సెనేటర్ మార్కో రుబియోతోపాటు దక్షిణ కరోలినా సెనేటర్‌టిమ్‌స్కాట్ పేర్లు కూడా వచ్చినా చివరకు వాన్స్‌కే ట్రంప్ మొగ్గు చూపించడంతో ఎన్నిక అనివార్యంగాజరిగి పోయింది. ఇక అప్పటినుంచి ట్రంప్‌నుఅంటి పెట్టుకునే నడిచిన వాన్స్ అమెరికా రిపబ్లికన్ రాజకీయాల్లో కీలకనేతగామారిపోయారు. అమెరికా అధ్యక్షుడిని కలిసేందుకు ఏ ఇతర ప్రపంచదేశాధినేత వచ్చినా ట్రంప్‌తోపాటే ఉంటూ తమ దేశ ప్రయోజనాలుచెడిపోని రీతిలోవ్యూహాత్మక బంధాల్లో కీలకంగా నిలిచారు. యువతరంలో జెడివాన్స్ ధోరణులు ఇతరసీనియర్లనే అబ్బురపరిచే స్థాయికి చేరాయంటే వాన్స్‌లో రాజకీయ పరిపక్వత మెండుగా కనిపిస్తోంది. ఒకదశలో ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై వివిధ కోర్టుల్లో జడ్జిలు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీచేస్తే వాన్స్ నిర్మొహమాటంగా తన అభిప్రాయాలు చెప్పారు. జడ్జిలు కార్యనిర్వాహక వ్యవస్థపై నియంత్రణ సాధించే వీలులేదని పాలకవ్యవస్థదే ఫైనల్ అని తేల్చిచెప్పేసారు. గ్రీన్‌ల్యాండ్‌ను సొంతంచేసుకుంటామని చెప్పిన ట్రంప్ ఆకాంక్షకు అనుగుణంగానే ఉపాధ్యక్షుడుగా మొట్టమొదటి పర్యటన గ్రీన్‌ల్యాండ్‌లో జరిపారు. చైనా, రష్యాలు గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమించాయని ఆరోపణలు కూడా చేసారు. డెన్మార్క్‌ను తీవ్రంగా హెచ్చరించారు కూడా. మ్యూనిచ్ భద్రతా సదస్సుల్లో కూడా యూరోప్ రక్షణాత్మక విధానాలపైనా కలవరం వ్యక్తం చేసారు. చైనా, రష్యాల నుంచే కాకుండా ఇరుగుపొరుగునుంచి కూడా ముప్పు ఉంటుందని తేల్చిచెప్పారు. అన్నింటికంటే కీలకంగా యుద్ధ మోడుతున్న ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనలో శ్వేతసౌధం చర్చల్లో వాన్స్‌లో జరిపిన సంవాదం కూడా ప్రపంచ వ్యాప్తంగా మీడియాను ఆకర్షించింది. నిరంతరం తనను వెన్నంటే నడుస్తున్న వాన్స్‌కు ట్రంప్ ప్రాధాన్యత నివ్వడానికి ఇవే కారణాలై ఉండొచ్చన్న భావన కూడా వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే జెడివాన్స్ ట్రంప్ ప్రకటించిన 'మాగా' వారసత్వ పగ్గాలు చేపడతారన్నది మాత్రం స్పష్టమైంది. అయితే ట్రంప్ కొనితెచ్చుకున్న వివాదాలు కొనసాగిస్తారా, తనదంటూ ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తారా అన్నదే ఇప్పుడు వేచిచూడాల్సిన

---

# డిజిపిన్ తో పిన్ కోడ్ కు చెల్లుచీటీ

**యేచన్ చంద్ర శేఖర్**

సాంకేతిక విప్లవం పుణ్యమా అన్ని వాణిజ్య కార్యకాలాపాల తీరుతెన్నులు పూర్తిగా మారిపోతున్న నేటి తరుణంలో ఆన్‌లైన్ కొనుగోళ్లు సర్వసాధారణమైపోతున్నాయి. ఆన్‌లైన్‌లో వస్తువులు బుక్ చేసిన వెంటనే కొన్ని రోజుల్లో లేదా గంటల్లోనే, ప్యాకేజీలు మన ఇంటికి వచ్చి చేరుతున్నాయి. అయితే, సమాచార వ్యవస్థ అంతగా వృద్ధి చెందని గతంలో పరిస్థితులు ఇంత సౌకర్యవంతంగా ఉండేవి కావు. ఘనమైన చరిత్రగల భారతీయ తపాలా వ్యవస్థ కూడా మోర్యుల కాలం నాటి మాదిరిగానే దూతలు (మెసెంజర్) పావురాల నుండి నేటి ఆధునిక నెట్‌వర్క్ వరకు విప్లవాత్మక పరిణామాలకు గురైంది. 18, 19వ శతాబ్దాలలో తపాలా కార్యాలయాలు ఏకరీతి తపాలా రేట్లను ప్రవేశపెట్టిన బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో అధికారికీకరణ ప్రారంభమైంది. భారతదేశంలోని తపాలా వ్యవస్థ తూర్పు ఇండియా కంపెనీ ఆధ్వర్యంలోని ప్రాథమిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగతపాలా సేవ అయిన ఆధునిక ఇండియా పోస్ట్ గా పరిణామం చెందింది. 1852లో మొట్టమొదటి తపాలా బిళ్ల విడుదల, 1854లో పోస్ట్ ఆఫీస్ చట్టం రూపకల్పన, అంచెలంచలుగా 160,000కు పైగా తపాలా కార్యాలయాల విస్తరణ, అంతకు మించి ఆగస్టు 15, 1972న ప్రవేశపెట్టబడిన ఆరు అంకెల పిన్ కోడ్ (పోస్టల్ ఇండెక్స్ నంబర్) వ్యవస్థ భారతీయ తపాలా వ్యవస్థలో ముఖ్యమైన మైలురాళ్లుగా అభివర్ణించవచ్చు. దాదాపు ఐదున్నర దశాబ్దాల 'పిన్ కోడ్' మనుగడ అనంతరం, దాని కొన్ని పరిమితుల దృష్ట్యా, మే 27, 2025న దేశవ్యాప్తంగా ప్రతి 44 చదరపు మీటర్ల ప్రాంతానికి 10 సంఖ్యల అంకెలు, అక్షరాల గుర్తింపును (ఆల్ఫాన్యూమరిక్ ఐడెంటిఫైయర్) ఉపయోగించే 'డిజిపిన్ అనే డిజిటల్ అడ్రస్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీరామ్ భికాజీ వేలంకర్ చొరవతో భారతీయ పిన్ కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టగా ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా ఉత్తరాలు పార్సిళ్ల విభజన (మెయిల్ సార్టింగ్) బట్వాడాను (డెలివరీ) క్రమబద్ధీకరించడానికి ఆగస్టు 15, 1972న ప్రవేశపెట్టారు. స్థలాల పేర్లలో సారూప్యత, అక్షర దోషాలు చిరునామాలలో ఉపయోగించే విభిన్న భాషల వల్ల ప్రాంతాల వారీగా ఉత్తరాలు పార్సిళ్ల విభజన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఇది అభివృద్ధి చేయబడింది. పిన్ కోడ్‌తో విస్తారమైన భౌగోళిక ప్రాంతాలను చిన్న, జోన్‌లు, సబ్‌జోన్‌లు, జిల్లాలు, వ్యక్తిగత పోస్టాఫీస్ ప్రాంతాలుగా విభజించడంతో పోస్టల్ కార్మికులు ఆటోమేటెడ్ సిస్టమ్‌లు మెయిల్ గమ్యస్థానాన్ని త్వరితగతిన గుర్తించి సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తరలించేలా మొత్తం విభజన ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ప్రతి పిన్ కోడ్ నిర్దిష్ట డెలివరీ పోస్టాఫీసుకు ప్రత్యేకమైనది కావడంతో స్థలాల పేర్లలో సారూప్యత, అక్షర దోషాలు చిరునామాలలో ఉపయోగించే విభిన్న భాషల వల్ల కలిగే అస్పష్టతను ఇది చాలా వరకు కట్టడి చేయగలిగింది. యంత్రంచదవగలిగే ఆధునిక ఆటోమేటెడ్ మెయిల్‌సార్టింగ్ వ్యవస్థల ప్రవేశం మాన్యువల్ సార్టింగ్‌లో లోపాలు తగ్గించి మెయిల్ సరైన చిరునామాదారుకు చేరవేయడంలో ఎంతో కీలకంగా మారింది. పిన్ కోడ్‌లు, ప్రధానంగా మెయిల్ డెలివరీ కోసం రూపొందించబడినప్పటికీ, ఇప్పుడు ఇకామర్స్ వంటి ఇతర రంగాలలో షిప్పింగ్ ఖర్చులను మదింపు వేసేందుకు చిరునామా లను ధృవీకరించడానికి కూడా ఉపయోగించబడడం గమనార్హం. డిజిపిన్ అనేది ఓపెన్‌సోర్స్, జియోకోడెడ్, గ్రిడ్‌ఆధారిత డిజిటల్ అడ్రస్ వ్యవస్థ. ఇది పిన్ కోడ్‌ల కంటే మరింత ఖచ్చితత్వంతో స్థానాలను గుర్తించడంలో ఉపకరిస్తుంది. ఈ అధునాతన వ్యవస్థ ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్, ఐఐటి హైదరాబాద్ ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ల ఉమ్మడి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడుతోంది. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ, ఇకామర్స్, విపత్తు ప్రతిస్పందన ప్రజా సేవాడెలివరీ వంటి సేవలను మెరుగుపరచడం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. డిజిపిన్‌లను



అధి కారిక పోర్టల్ 'నో యువర్ డిజిపిన్" కానీ (మాపల్స్) యాప్ ద్వారా కానీ ఏదైనా చిరునామాను గుర్తించవచ్చు. ప్రభుత్వ లింకును ఉపయోగించి మొదట మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్‌లో ఒక స్థానం ఖచ్చితమైన స్థాన ప్రాప్యతను మ్యాప్ ఇంటర్‌ఫేస్‌ని ఉపయోగించడం ద్వారా కానీ లేదా చిరునామాను మాన్యువల్‌గా నమోదు చేయడం ద్వారా కానీ గుర్తించవచ్చు. స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించిన తర్వాత, సిస్టమ్ ఆ 4 4 చదరపు మీటర్ల నిర్దిష్ట స్థానానికి అక్షాంశం రేఖాంశం ఆధారంగా ప్రత్యేకమైన 10అక్షరాల ఆల్ఫాన్యూమరిక్ డిజిపిన్‌ను స్వయంచాలకంగా ఉత్పత్తి చేస్తుంది. డిజిపిన్‌ను రూపొందించే ప్రక్రియ అత్యంత సరళంగా ఉండేలా రూపొందించబడినప్పటికీ, సరైన డిజిపిన్ ఉత్పత్తి కావడానికి స్థానాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం లేదా పిన్ పాయింట్ చేయడం చాలా ముఖ్యం. ఈస్ట్ ఇండియా కంపెనీ, మొదట వారి స్వంత పరిపాలనా అవసరాల కోసం భారతదేశంలో 1766లో మొట్టమొదటి తపాలా వ్యవస్థను స్థాపించింది. 1766లో రాబర్ట్ క్లైవ్ ఒక సాధారణ తపాలా వ్యవస్థను ఏర్పాటు చేయగా వారెన్ హేస్టింగ్స్ 1774లో కలకత్తా జనరల్ పోస్ట్ ఆఫీస్ (జిపిఒ)ను స్థాపించాడు. దీంతో రుసుముతో కూడిన తపాలా (పోస్టల్) సేవలు క్రమంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. దేశంలో మొదటి పోస్టాఫీసులు కలకత్తా1774, మద్రాస్1786, బొంబాయి 1794లలో స్థాపించబడ్డాయి. లార్డ్ డల్హౌసీ ప్రవేశపెట్టిన 1854 పోస్ట్ ఆఫీస్ చట్టం, పోస్టల్ రేట్లను ప్రామాణికం చేయడంతో పాటు ఏకరీతి పోస్టల్ స్టాంపులను ప్రవేశపెట్టడంతో అది పోస్టల్ వ్యవస్థ పరిధిని గణనీయంగా విస్తరించింది. భారతీయులకు 160 సంవత్సరాల పాటు అత్యవసర మంచి చెడు వార్తలను అందించిన టెలిగ్రామ్ సేవలు ఏప్రిల్ 27,1854న ముంబై నుండి పూణేకు పంపబడిన మొదటి టెలిగ్రామ్‌తో ప్రారంభమైంది. ముఖ్యంగా 1980 దశకం భారతదేశంలో టెలిగ్రామ్ సేవలకు స్వర్ణయుగమని చెప్పవచ్చు. కేవలం ఒక్క ఢిల్లీ ప్రధాన పోస్టాఫీసులోనే రోజుకు ఒక లక్ష టెలిగ్రామ్‌లు పంపించడం అందుకోవడం జరిగేది. ఇండియా పోస్ట్‌మరొక ప్రజాదరణ పొందిన 'మనీ ఆర్డర్" వ్యవస్థ జనవరి 1, 1880న తొలినాళ్లలో నిధుల బదిలీని సులభతరం చేయడానికి, ముఖ్యంగా ఆదాయాలు అద్దె చెల్లించాల్సిన వ్యక్తుల కోసం ప్రవేశపెట్టబడింది. కాలక్రమంలో, ఇది పోస్టల్ వ్యవస్థ ద్వారా డబ్బు పంపడానికి విస్తృతంగా ఉపయోగించే పద్ధతిగా మారింది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకారం, 1854లో దాదాపు 700 ఉన్న పోస్టాఫీసుల సంఖ్య, 1900 నాటికి 12,970కి పైగా పెరిగింది. ముఖ్యంగా క్లిష్ట ప్రాంతాలలో మెయిల్ డెలివరీ చేయడంలో డాక్ రన్నర్లు (దూతలు) కీలక పాత్ర పోషించగా రైల్వేలు డెలివరీ సమయాలను మరింత మెరుగుపరిచింది. ఆసియాలోని మొట్టమొదటి అతికించే పోస్టల్ స్టాంపులు, సిండే డాక్, 1852లో సిండే (సింధ్) ప్రావిన్స్‌లో ప్రవేశపెట్టబడిందని ది పోస్టల్ మ్యూజియం ద్వారా తెలుస్తోంది. భారతదేశం 1876లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్‌లో చేరడం ద్వారా ప్రపంచ నెట్‌వర్క్‌లో తన ఉనికిని మరింతగా చాటుకుంది. 1947లో స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చిన తపాలా వ్యవస్థ తన నెట్‌వర్క్ సేవలను మరింతగా విస్తరించి పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది. 1986లో 'స్పీడ్ పోస్ట్', ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్ పార్సెల్ పోస్ట్, ఇతర సేవలు ప్రవేశపెట్ట బడ్డాయి. ఇండియాపోస్ట్ ఏప్రిల్ 1,2015న దేశవ్యాప్తంగా దాని అత్యంత ప్రజాదరణ పొందిన సాంప్రదాయ మనీ ఆర్డర్ వ్యవస్థను నిలిపివేసింది. దీనితో పోస్టాఫీసుల ద్వారా నిధులను ఇంటింటికి చేరవేసే 135సంవత్సరాల పురాతన సేవకు కాలం చెల్లిపోయింది. అయితే, ఇండియా పోస్ట్ సాంప్రదాయ మనీ ఆర్డర్‌వ్యవస్థను ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్లు (ఈఎంఒ) ఇన్‌స్టంట్ మనీ ఆర్డర్లు (ఐఎంఒ)తో భర్తీచేసింది. 1990 దశకం ఆరంభంలో డిజిటల్ సమాచారవ్యవస్థ ఇంటర్నెట్ విజృంభణతో టెలిగ్రామ్ సేవలద్వారా తపాలాశాఖకు అనేక నష్టాలు సంభవించడంతో 160సంవత్సరాల పాటు ఎంతో విలువైన సేవలను అందించిన ఈ సేవను భారత ప్రభుత్వం జూలై 15, 2013న శాశ్వతంగా నిలిపివేసింది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూఇండియా పోస్ట్ ఇ చెల్లింపు సేవలు, ఇకామర్స్ డెలివరీ, డిజిటల్ పరిష్కారాలతో పోస్టాఫీసులను ఆధునీకరించింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
ఆదివారం 10, ఆగస్టు 2025



## సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ



**నిత్య అన్న ప్రసాదానికి రెండు లక్షల విరాళం**

8లో

## ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం



8లో

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి










**అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు -ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం -అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్ -టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి -గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం -రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు -రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు -అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**పాడేరు, ఆగస్ట్9, ప్రభాతవార్త**

ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెం.3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నెం.3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో 8వ పేజీలో

## స్పీకర్ అయ్యన్నకు రాఖీ కట్టిన బ్రహ్మా కుమారీలు



**నర్సీపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

రాఖీ పౌర్ణమి సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని శనివారం సాయంత్రం ఆయన నివా సంలో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు లక్ష్మి, కృష్ణవేణిలు కలిశారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో స్పీకర్‌కి రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర సోదరీమణుల బంధం మరింత బలపడాలని, సమాజంలో ప్రేమ, ఐకమత్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ అనుబంధాలను, విలువలను, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పర్వదినమని స్పీకర్ అన్నారు.

# సర్వత్ర ఉత్కంఠ..!

**ఫిరాయింపు కార్పొరేటర్ల భవితవ్యం ఎలా ఉండునో - రేపే హైకోర్టు తీర్పు.. గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న వైఎస్ఆర్సిపి -తీర్పు తర్వాత కూటమి బలం తగ్గుతుందా..? వైసీపీ బలం పుంజుకుంటుందా..!**




**(విశాఖపట్నం - ప్రభాతవార్త)**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఫిరాయింపు కార్పొరేటర్ల భవితవ్యం మరో కొన్ని గంటల్లో తేలబోతుంది.. వైసిపి కిరాయింపు కార్పొరేటర్‌లపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. సోమవారం హైకోర్టు ఇచ్చే తీర్పుతో మొత్తం లెక్కలు తేలనున్నాయి.. గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఆ తర్వాత కొందరు కార్పొరేటర్లు వైసీపీని వీడడంతో 'కూటమి'కి బలం పెరిగి అవిశ్వాస తీర్మానం నెగ్గిన సంగతి తెలిసిందే.. మేయర్ హరి వెంకట కుమారిని గద్దె దించే సమయంలో వైసిపి కార్పొరేటర్లు వ్యవహరించిన తీరుతో ఆ పార్టీ విప్‌గా ఉన్న తైనాల విజయ్ కుమార్ విప్ జారీ చేశారు. వైసీపీ గుర్తుపై గెలిచిన సభ్యులెవరూ సమావేశానికి హాజరుకావడానికి వీల్లేదంటూ విప్ జారీ చేశారు. అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించాలని, వైసీపీ గుర్తుపై గెలిచిన సభ్యులెవరూ సమావేశానికి హాజరుకావడానికి వీల్లేదంటూ విప్ జారీ చేశారు.ఎవరైనా ధిక్కరిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయంటూ పార్టీ హెచ్చరించింది.. అయితే ఆ ఎన్నికలకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన కలెక్టర్ ఎటువంటి నిర్ణయాలు తీసుకోపోవడంతో వైసిపి అధిష్టానం కోర్టును ఆశ్రయించారు.. అప్పటినుండి ఇప్పటి వరకు కోర్టు అనేక వాయిదాలు వేసి సోమవారం తీర్పు ఇవ్వడానికి నిర్ణయించింది.ఇదిలా ఉండగా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీలలో కాక రేపుతోంది. తమ పార్టీ నుంచి బయటికి వెళ్లిన కార్పొరేటర్ల మద్దతుతో కూటమి 9 స్థానాలను దక్కించుకోవడంతో వైసిపి నేతలు ఒక పక్క గుర్రుగా ఉన్నప్పటికీ ఈ ఎన్నికలో పోటీ చేసిన వైసీపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఆ పార్టీకి బలం చేకూర్చినట్టు అవుతోంది. పార్టీ ఫిరాయింపు కార్పొరేటర్లను ఓటింగ్‌కు వాడుకున్నా కానీ కూటమికి భంగపాటు తప్పలేదు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పద్మా రెడ్డి 50 ఓట్లతో విజయం సాధించగా ఇదే పార్టీకి చెందిన లెక్కల లక్ష్మికి 39 ఓట్లు, పల్లా అప్పలకొండకు 38, ఇమ్రాన్ కు 38, కోడిగుడ్ల పూర్ణిమకు 38, రెయ్యి వెంకటరమణకు 37, గుండాపు నాగేశ్వరరావుకు 35, ఉరుకూటి రామచంద్రరావు 35, కె.వి.ఎన్ శశికళకు 35 బిపిన్ జైన్ కు 33 ఓట్లు వచ్చాయి. జీవీఎంసీలో వైసీపీకి ఉన్న ఓట్లు కన్నా ఎక్కువ ఓట్లు ఎలా వచ్చాయి? అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ ఓట్లను బట్టి చూస్తే వైసిపి బలం పుంజు కుంటోందా? ? కూటమి బలం సన్నగిల్లుతోందా? అన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి.మేయర్ మీద అసంతృప్తితో టీడీపీకి చెందిన కార్పొరేటర్లు వైసీపీ మద్దతు ఇచ్చారని ప్రచారం జరుగుతుంది.. మరోపక్క జనసేన కార్పొరేటర్లు పరోక్షంగా వైసీపీకి మద్దతు ఇచ్చారనే ప్రచారం కూడా జోరుగా సాగుతుంది..? ఏది ఏమైనా అప్పటికే టిడిపి, జనసేన పార్టీలకు సంబంధించిన కార్పొరేటర్ల నిర్వాకం కారణంగానే వైసీపీకి లెక్కకు మించి ఓట్లు వచ్చాయని సర్వత్ర చర్చించుకుంటున్నారు..దీంతో కూటమి కార్పొరేటర్లు తమ పార్టీకి ఓటు వేశారని వైయస్సార్సీపి నాయకులు ఇప్పటికే జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు.. కూటమి ప్రభుత్వం పనితీరుకు వ్యతిరేకంగానే వైయస్సార్సీపీకి లోగుట్టుగా ఓటు వేసి కార్పొరేటర్లు తమ మద్దతును తెలిపినట్టుగా వైసిపి ప్రచారం చేస్తుంది.. పోనీ నిజాలు తేలుద్దామని అనుకుంటే సీక్రెట్ బ్యాలెట్ కావడంతో వైసిపి కి ఇన్ని ఓట్లు ఎలా వచ్చాయని అడిగితే తమకు తెలియదంటే తమకు తెలియదు అంటూ టిడిపి, జనసేన కార్పొరేటర్లు తప్పించుకుంటున్నారు. ఈ సమయంలో సోమవారం హైకోర్టు ఇచ్చే తీర్పుపై పార్టీ ఫిరాయింపు కార్పొరేటర్ల భవితవ్యం నెలకొంది. కోర్టు తీర్పు ఫిరాయింపుదారులకు వ్యతిరేకంగా వస్తే వారి సభ్యత్వం రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే కలెక్టర్ వీరికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్న కూడా సభ్యత్వం రద్దు అయ్యే అవకాశం ఉంది. వైసీపీ ఫిరాయింపు కార్పొరేటర్లు తమకు వ్యతిరేకంగా తీర్పు వస్తే ఏ విధంగా దాని నుంచి ఎలా బయట పడాలన్న వ్యూహాన్ని రచిస్తున్నట్లు తెలుస్తుంది... ఇదిలా ఉండగా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కార్పొరేటర్లు ఇచ్చిన తీర్పు కూటమి పాలనకు చెంప పెట్టు అని వైసిపి 8వ పేజీలో

## సిలిండర్ పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

**ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం -మృతుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేసిన హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్**



8లో

## పోలీసులకు, ఖైదీలకు, ఆటో డ్రైవర్‌కు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

రక్షాబంధన్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోంమంత్రి అనిత రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆటోలో ప్రయాణించిన హోంమంత్రి ఆటో డ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి, రాఖీ కట్టారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడంపై అభినందించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం ఎంవిపి పోలీస్ స్టేషన్ సీఐ మురళికి ఆమె రాఖీ కట్టారు. అలాగే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు కూడా రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు..శనివారం కేంద్ర కారాగారాన్ని సందర్శించిన అనే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని జైల్లోని యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. మంత్రి అనిత మొత్తం 30 మంది ఖైదీలకు స్వయంగా రాఖీలు కట్టి,వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం 8వ పేజీలో

## సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

సింహాచలం, ఆగస్టు 9, ప్రభాతవార్త

సీఎంఆర్ టెక్స్టైల్స్ అండ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మావూరి వెంకట రమణ, కుమారుడు బాలాజీ, శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదంనకు రూ.2,00,000 చెక్కు రూపంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వేంద్ర త్రినాథ్ రావు అందజేశారు. ఈ విరాళంపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఒక రోజు తన పేరున స్వామివారి నిత్య అన్న ప్రసాదం భక్తులకు అందించవలసిందిగా దాత కోరారు. దాతకు స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేయబడినవి.

## సిలిండర్ పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలను ..

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త

నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బుక్కావీధి వద్ద వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం సిలిండర్ పేలుడు జరిగి ముగ్గురు మరణించిన ఘటనలో ఆయా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సహాయం అందించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించగా ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయాన్ని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం అందజేశారు. నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో నివసిస్తున్న మృతుడు చింతకాయల ముత్యాలు ఇంటికి శనివారం విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ముత్యాలు భార్య ప్రమీల, వెల్డింగ్ షాపులో పనిచేసే మరో వ్యక్తి శ్రీను భార్య లక్ష్మిలతో మాట్లాడి వారికి ప్రభుత్వం అండగా వుంటుందని, ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల సహాయానికి సంబంధించిన చెక్కులు అందజేశారు. సున్నపు వీధిలో నివసిస్తున్న వెల్డింగ్ షాపు యజమాని మృతుడు గణేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని హోం మంత్రి పరామర్శించారు. ఆయన భార్య సుధకు ధైర్యం చెప్పి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారని, గాయాల పాలైన వారిలో ఎర్రా ఎల్లాజీ, రంగారావు కె.జి.హెచ్.లోను, పి.సన్యాసి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారికి అందుతున్న వైద్య చికిత్సలను నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా, మెరుగైన వైద్య అందించాలని అధికారులను, ఆసుపత్రి వైద్యులను ఆదేశించామని చెప్పారు. వెల్డింగ్ షాపు సమీపంలోని పలు దుకాణాల్లో వున్న వారు కూడా ఈ ఘటనలో గాయపడినట్లు తెలిసిందని, వారికి కూడా వైద్య సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో వెనువెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన నగర పోలీసు కమిషనర్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను అభినందించారు. సిలిండర్ పేలుడు ఘటనపై పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణుల దర్యాప్తు జరుగుతోందని, పేలుడుకు గల కారణాలపై ఇప్పుడే ఒక నిర్ధారణకు రాలేమని చెప్పారు. సముద్రంలో దొరికిన గుర్తు తెలియని వస్తువులను భద్రపరచడం, వాటి గురించి అధికారులకు సమాచారం ఇవ్వడంపై పోలీసు, రెవెన్యూ శాఖల ద్వారా మత్స్యకారుల్లో అవగాహన కలిగిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సర్వత్ర ఉత్కంఠ..!

7వ తరువాయి ..

చెప్పుకొస్తుంది.. అద్దడాలో మాజీ మేయర్‌ను దించేసి, స్టాండింగ్ కమిటీ ఎన్నికలను డబ్బులతో నడిపించి కూటమి ప్రభుత్వం రాజకీయం చేశారంటూ ఆరోపిస్తున్నారు.. అయితే కూటమి నాయకులు మాత్రం స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో 9 సీట్లు గెలవడం ఖాయంగా ఘన విజయాన్ని చెప్పుకొస్తున్నారు.. వైసీపీలో అసంతృప్తి తమకు బలాన్ని ఇచ్చిందని కూటమినేతలు సంబరపడుతున్నారు.ఏది ఏమైనప్పటికీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీలలో కాక రేపాయి అనడంలో సందేహమే లేదు. మరో కొన్ని గంటల్లో హైకోర్టు ఇచ్చే తీర్పుతో తెరాయింపు కార్పొరేటర్ల భవిష్యత్తు తేలనుంది.. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందనే గంపెడు ఆశతో వైసిపి ఎదురుచూస్తుంది..

## ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం ప్రతినిధి, 9 ఆగస్టు 9, ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ 144వ వ్యవస్థాపకుని దినోత్సవాన్ని గర్వంగా, ఘనంగా ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నంలో జరుపుకుంది. దేశంలోని మొట్టమొదటి స్వదేశీ బ్యాంకును స్థాపించిన సోరాబ్జీ పోచ్‌ఖనావాలా జన్మ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంభరాల్లో భాగంగా,ప్రాంతీయ అధికారి ఎ. వి. ఆర్. మూర్తి వ్యవస్థాపకుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వ్యవస్థాపకుడి జీవిత పాఠాలు, అంకితభావం, విలువలను ప్రస్తావిస్తూ ప్రేరణాత్మక ప్రసంగాన్ని చేశారు. ఉద్యోగులు తమ వృత్తి ప్రస్థానంలో సేవ, నిజాయితీ, దేశ నిర్మాణం పట్ల నిబద్ధత అనే వ్యవస్థాపకుని దృష్టిని ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయం, సమీప శాఖల సిబ్బంది పాల్గొని, వ్యవస్థాపకుని వారసత్వాన్ని కొనసాగించాలనే తమ ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు.

## అంకితభావంతో పనిచేస్తే విద్యార్థులు బంగారు భవిష్యత్



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 9, ప్రభాతవార్త

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అంతా అంకితభావంతో పనిచేస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసి నాయుడు అన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ, విశాఖపట్నం, అనకాపల్లి పార్వతీపురం , పాడేరు జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బి.సి.రెసిడెన్ స్కూల్స్ వారికి, హాస్టల్స్ లో మెరుగైన వసతులు కలిపించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ అంశాలు వారిగా అధికారుల ప్రతిభ, సేవలను అనుసరించి వారికి మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉన్నతమైన, నాణ్యమైన సదుపాయాలు విద్యార్థులకు కల్పించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ జిల్లాల వారిగా సమీక్ష చేసి తగు సూచనలు చేసారు. విశాఖ డి.డి., సోషల్ వెల్ఫేర్ మరియు డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్(ఎఫ్.ఎ.సి.) కె. రామారావు సభా కార్యక్రమమును ప్రారంభించి అధికారులందరిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఆర్ .సన్యాసి నాయుడు మాట్లాడుతూ, తాను కూడా బి.సి. బాయ్స్ హాస్టల్, జొన్నలవలస, విజయనగరం జిల్లా లో చదివి ఈ రోజు జిల్లా జడ్జి హోదాలో వున్నానని తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరు అంకిత భావముతో పనిచేస్తే చాలా మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకుంటారని అందుకు ఉదాహరణ తానే అని చెప్పారు. ప్రొఫెసర్ ఎం.వి.రాజు (సైకాలజీ డిపార్ట్మెంట్, ప్రిన్సిపల్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ, ఆంధ్ర యూనివర్సిటీ) మాట్లాడుతూ అధికారులకి లీడర్ షిప్ క్వాలిటీస్ వుండాలని, ఉన్నతమయిన విలువలు పాటించి హాస్టల్ విద్యార్థులకు ఆదర్సంగా వుండాలని, వారి జీవితాలను మార్చే శక్తి అధికారులకు వుందని అన్నారు. విద్య ఒక్కటే కాదు ప్రవర్తనలో కూడా మార్పు రావాలని, ముందు మనము మారితే విద్యార్థుల ప్రవర్తనలో కూడా మార్పు వస్తుందని అన్నారు. డి చంద్రశేఖర్ ( డైరెక్టర్ బీసీ వెల్ఫేర్, విజయవాడ), పి మాధవి లత (సెక్రటరీ మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీ విజయవాడ), ఎం చినబాబు (జాయింట్ డైరెక్టర్ ఏపీ విజయవాడ), కె.రామరావు ( డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్,విశాఖపట్నం), కె శ్రీదేవి (డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనకాపల్లి), కె అనురాధ (డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీకాకుళం), జె జ్యోతిశ్రీ (డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్, విజయనగరం), పార్వతీపురం, ఎ.ఎస్.ఆర్, పాడేరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులకు, ఖైదీలకు, ఆటో డ్రైవర్‌కు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత

7వ తరువాయి ..

తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి,చెడులను యువత తెలుసుకోవాలన్నారు. యువతకు బంగారు భవిష్యత్తు ఉందని,దాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. బ్రతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండుగను మీ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైళ్లశాఖ అధికారులకు కూడా రాఖీలు కట్టి సోదరీ స్నేహాన్ని పంచుకున్నారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆమె స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రికి రాఖీ కట్టి.. శుభాకాంక్షలు చెప్పిన హోం మంత్రి "అనిత"

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆడ పడుచులకు అన్నగా రక్షణ కల్పిస్తూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపతున్నా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు. ప్రతి మహిళలను అక్కగా, చెల్లిగా భావించి వారి భవిష్య త్తుకు భరోసా కల్పిస్తున్నారు అన్నారు. తెలుగింటి మహిళలకు నేనున్నా అనే భరోసా కల్పిస్తూ, వారి బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు రాష్ట్రంలోని మహిళలందరి తరఫున రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



7వ తరువాయి ..

ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది..

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ొ%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేక పోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్..

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఎఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

### మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

### గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం..

'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు-గొండిగూడ, కొయ్యూరు-చాప్రతిపాలెం, చింతపల్లి, రంప చోడవరం-కొయ్యూరు ఎన్ హెచ్ -516ఈ విస్తరణ పనులు, రాయపూర్-విశాఖపట్నం సెక్షన్ ఎన్‌హెచ్-130సిడి భద్రాచలం-కుంట ఎన్‌హెచ్-30 సెక్షన్, లంబసింగి-పాడేరు, చింతూరు-మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

### విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు

'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై.రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభచించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

### గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహ దారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సభలో ఇన్చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడారు.సభలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కమీషనర్ ఎంఎం నాయక్, కార్యదర్శి సదా భార్గవి,జి సిసిఎండీ కల్పన కుమారి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఈశ్వరి, మాజీ మంత్రి మణి కుమారి, దొన్ను దొర, కొట్టగుల్లి సుబ్బారావు, ఎంవివి ప్రసాద్,గంగులయ్య ,జిల్లాయంత్రాంగం వేలాది సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# మరో ఏపీఎల్‌కు తెరలేపిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్

## పూర్తిగా కమర్షియల్‌గా మార్చేసిన క్రికెట్ -రాజకీయ నాయకులు జోక్యంతో క్రీడలు -అసోసియేషన్ తీరుపై విమర్శలు

విశాఖపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరో ఏపీఎల్‌కు తెరలేపారు . రాజకీయ నాయకుల జోక్యంతో క్రికెట్ ఆట పూర్తిగా కమర్షియల్‌గా మారింది. విశాఖ మధురవాడ స్టేడియం వేదికగా ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్నాయి. గతంలో కూడా వైసిపి ప్రభుత్వ నేతలు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్లో పరోక్షంగా వేలుపెడుతూ విమర్శలు పాలయ్యారు. నేడు కూటమి ప్రభుత్వం నేతలు అయితే ప్రత్యక్షంగా అసోసియేషన్‌లో భాగస్వాములు అవుతున్నారు.అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులుగా ఇద్దరు ఎంపీలు ఉండటంపై కూడా విమర్శలు వచ్చి పడుతున్నాయి.అసోసియేషన్ ను కూటమినేతలు తమ కనుకూలంగా మార్చుకుంటూ రాజకీయాలు జొప్పించడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. మ్యాచ్‌లు ప్రారంభం సందర్భంగా దారిపొడిగిన రాజకీయ నేతల ఫొటోలను పెట్టి హడావిడి చేశారు. తర్వాత ఏమైందో తెలియదు గానీ రాత్రికి రాత్రే ఫ్లెక్సీలను తొలగించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మ్యాచ్ల ప్రారంభోత్సవానికి విశాఖపట్నం లేదా ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయస్థాయిలో క్రికెట్ ఆడి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన క్రికెటర్లను ఆహ్వానించాల్సి ఉంది. కానీ అలా చేయకుండా కేవలం రాజకీయ నేతలను ఎక్కువగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను గుర్తించి,వారిని ప్రోత్సహించడమే ఏపీఎల్ ప్రధాన లక్ష్యం,భవిష్యత్తులో ఐపీఎల్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక జట్టు ఉండేలా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కృషి చేస్తోందని అసోసియేషన్ ప్రతినిధులు ఇప్పటికే ప్రకటించడం జరిగింది. ఇది సంతోషించే దగ్గర విషయమే.మంచి ఆలోచన, సరైన నిర్ణయమే. కానీ అమలులో మాత్రం పలు లోటుపాట్లు కనిపిస్తున్నట్లు బహిరంగంగా క్రికెట్ అభిమానులు చెప్పుకుంటున్నారు.

### ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో రాజకీయాలతో ఆటగాళ్ల అణిచివేత...

జిల్లాలో ఎంతో ప్రతిభ కనబరిచి వారికి సరైన గైడెన్స్ లేకపోవడంతో కనీసం ఏపిఎల్‌లో సెలెక్ట్ అయిపోతున్నారు. ఆటలు వాడుతున్నప్పుడు మంచి స్కోర్ కనబరిచి నా ఆటగాళ్లు ఈసారైనా తమ పేరు వస్తుందని ఎంతో ఆశపడ్డారు. కానీ వారి పేర్లు కనిపించకపోవడంతో ఎంతో నిరాశ పడుతున్నారు. కేవలం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లో జరుగుతున్న రాజకీయాల వల్లే ఇటువంటి ఆట కనబడచిన ఆటగాళ్లకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీ అడ్డదోవలు

## నోటిఫికేషన్ వచ్చిన తరువాత ఎన్నికల బూత్‌లను మారుస్తారా? :ఆగ్రహం వ్యక్తం చేసిన శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 9, ప్రభాతవార్త

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార తెలుగుదేశం అన్ని అడ్డదోవలు తొక్కుతోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత పోలింగ్ కేంద్రాలను మార్చడం ఎప్పుడూ చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల్లో పోలీసులు, తెలుగుదేశం నాయకలు కలిసిపోయి పనిచేస్తున్నారని, వారి ప్రోత్సాహంతోనే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి జరిగిందని ధ్వజమెత్తారు. ఈ దాడిలో బాధితులపైనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు ఎలా పెడ తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఇటీవలే రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణిం చాయి. జవాబుదారితనం లేదు, బాధ్యతారహితంగా పాలన సాగుతున్న వైనంపై వివరించాం. వైఎస్ఆర్ కడప జిల్లాలో పులివెం దుల, ఒంటిమిట్టలో జెడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో ఇష్టారాజ్యంగా అధికార పార్టీ వ్యవహరిస్తోంది. ఒక ఎమ్మెల్సీపై దాడి చేసి, ఆయనను హతమార్చేందుకు ప్రయత్నించారు. అటు టీడీపీ నేతలు, ఇటు పోలీసులు కుమ్మక్కై వైయస్ఆర్‌సీపీకి చెందిన వారిపై ఎస్సీ, ఎస్టీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని అన్నారు. ఎన్నికల్లో క్రియా శీలకంగా పని చేస్తున్న వారిపై ఈ కేసులు నమోదు చేశారు. ఇదేనా రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాస్వామ్యం? అంటూ ప్రశ్నించారు. నిత్యం రాష్ట్రం లో ఎక్కడో ఒక చోట హత్యలు, కిడ్నాప్‌లు, దాడులు, దౌర్జన్యాలు, విచ్చలవిడిగా డ్రగ్స్, మహిళల మీద అఘాయిత్యాలు వంటివి చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. విశాఖ పట్నంలో జరుగు తున్న భూ దోపిడీపై ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశాం. విశాఖలో ఖరీదైన భూములను ఎలా దోచుకుంటున్నారో ఆ లేఖలో ప్రస్తావిం చి, దానిపై విచారణ జరపాలని కోరాం. నిత్యం మాపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వివేకానం దరెడ్డి హత్య జరిగిన పుడు చంద్రబాబు సీఎంగా ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వమే విచారణ జరిపింది. అనాడు సీబీఐకి ఇవ్వమన్నా అంగీకరిం చలేదు. వైయస్ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాతే సీబీఐకి అప్పగించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు అయ్యింది. ఏం చేశారు. రాజకీయంగా ఈ హత్యను వాడుకునేందుకే ప్రయత్నించారు తప్ప, దోషులకు శిక్ష పడేలా చేశారా? అని ప్రశ్నించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KONDRA USHA KIRAN W/O KONDRA GOURI SHANKAR previously called KONDRA USHA KIRAN YADAV R/O 50-121-18-1(6) SIVA SADAN APTS., BS LAYOUT, SEETHAMMADHARA, VIZAG now changed my name from KONDRA USHA KIRAN YADAV to KONDRA USHA KIRAN Henceforth I will be called as KONDRA USHA KIRAN for all purposes. (Ro.No. 18048 )

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | పెందుర్తి శాఖ డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891-2549504

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): ఋణగ్రహీత: శ్రీ జనపాల వెంకట రామకృష్ణ, తండ్రి : అర్జునరావు, డి.నెం. 2-129/9/4, సాయిబుల వీధి, పుల్లగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం - 531173. సహ-దరఖాస్తుదారు : శ్రీమతి సలుపు జ్యోతి, భర్త: శ్రీ జె. వెంకట రామకృష్ణ, డి.నెం. 2-129/9/4, సాయిబుల వీధి, పుల్లగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం - 531173.

డియర్ సర్ / మేడమ్

విషయం : మీ యొక్క శ్రీ జనపాల వెంకట రామకృష్ణ (ఋణగ్రహీత) & శ్రీమతి సలుపు జ్యోతి (సహ-దరఖాస్తుదారు) హోమ్ లోన్ అకౌంట్ నెం.6583658542 మరియు పర్సనల్ లోన్ అకౌంట్ నెం.7469163938 ఇండియన్ బ్యాంక్, పెందుర్తి బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:24-07-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Home Loan | 6583658542 | రూ.23,00,000/- | రూ.28,26,107/- |
| 2 | Personal Loan | 7469163938 | రూ.3,50,000/- | |

మీరు చెల్లించవలసిన బకాయి తేది:24-07-2025 నాటికి రూ.28,26,107/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై తేది:24-07-2025 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు. ఇందుమూలంగా తేది:24-07-2025 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:24-07-2025 నాటికి రూ.28,26,107/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినప్పటికీ మాకు తిరిగి వచ్చినది. తేది:24.07.2025 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.24.07.2025 నాటికి చెల్లించవలసిన రూ.28,26,107/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల [illegible]

స్థిరాస్తి యొక్క వివరములు

[illegible] సర్వే నెం.108/10 లో 120.00 చదరపు గజాల [illegible]

తేది : 24-07-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పెందుర్తి ఇండియన్ బ్యాంక్

## పాడేరులో ముఖ్యమంత్రికి చంద్రబాబుకు ఘన స్వాగతం

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాడేరులో ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనలో భాగంగా





శనివారం ఉదయం 10.30గం.లకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. హెలీప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు, అల్లూరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్‌పటేల్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

## సోవ్వాలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సోవ్వా పంచాయతీలో ఆదివాసి గిరిజనులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శనివారం పంచాయతీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరసింగరావు, ఆధ్వర్యంలో ఎంతో వంగ రంగ వైభవంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి సాంప్రదాయ కట్టుబొట్టులతో ఈ వేడుకలను నిర్వహించుకుంటూ దింసా నిత్యాలతో ఉల్లాసంగా గడపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు కేటాయించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గిరిజన ప్రాంతంలో కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని అమలు చేయాలని, జీవో నెంబర్ తిరిని అమలు చేయాలని, గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వాలు స్పందించి చట్టాలను అమలు చేయాలని వారు. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పరశురామ్,సీనియర్ నాయకుడు బాకా సింహచలం, గుంటసీమ సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు, రాంప్రసాద్, గ్రామం పెద్దలు, యువ, మహిళాలు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో మహేష్ బాబు జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త





శ్రీ శ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి (కృష్ణ)తనయుడు రాజకుమారుడు (ప్రిన్స్)సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమం లో ముఖ్య అతిథులుగా డా..తమర్బ నర్సింగరావు మరియు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణ మేరకు, సూపర్ స్టార్ కృష్ణ ,మహేష్ బాబు అల్లూరి జిల్లా పాడేరు కృష్ణ ,మహేష్ బాబు సేన వ్యవస్థాపకులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే కేకును కట్ చేసి, మహిళా ఆడపడుచులకు చీరలను పంపిణీ చేయడం అలాగే పాడేరు పట్టణమునందు అనాథ ఆశ్రమలైనా 100 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని అలాగే మరొక ఆశ్రమమైనటువంటి బాలసదానందం నందు 150 మంది పిల్లలకు పుస్తకాలు, స్వీట్స్, ఆడియో వాకిటాకీ అందజేశారు. అలాగే 1995 సంవత్సరం నుండి కృష్ణ మహేష్ బాబు అభిమానులైనటువంటి వియ్యపు అప్పలరాజు మదర్ ఆఫ్ చిన్నతల్లి ఆటో సర్వీసును ఆపదలో ఉన్నటువంటి వ్యక్తులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచే విధంగా ఈ యొక్క సర్వీస్ను గత 30గా వినియోగంలో ఉన్నది.

## మెగా డీఎస్సీలో నూరు శాతం రిజర్వేషన్

- టీచర్ పోస్టు ఆదివాసీలకు కేటాయించడంపై నిర్దిష్టమైన హామీ ఇవ్వని సీఎం
- ప్రకటనలా పేరుతో కాలయాపన చేయడం వల్ల ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది
- నూరు శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



మెగా డీఎస్సీ లో ఏజెన్సీ గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్, టీచర్ పోస్టు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, ఆదివాసీ స్పెషల్ డీఎస్సి సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుముల కాంతారావు, జిల్లా కన్వీనర్ సాగిన ధర్మాన్నపడాల్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్. సత్యనారాయణ తో కూడిన ప్రతినిధి బృందం లగేసి పల్లి లో హెలిఫేడ్ వద్ద వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ జీవో నెంబర్ 3 స్థానంలో, మరో ప్రత్యామ్నాయ ఉత్వర్వాలు ఇస్తామని, సుప్రీంకోర్టు తీర్పునీ దృష్టిలో పెట్టుకొని నిపుణులతో కమిటీ వేశామని, చర్చిస్తున్నామని, ఇప్పటికే గిరిజన సంఘాలు, మేధావుల నుంచి అభిప్రాయాలను సేకరించమని అతి త్వరలో 100 రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కానీ 2005 మెగా డీఎస్సీలో నూరు శాతం రిజర్వేషన్, టీచర్ పోస్టు కేటాయింపుపై నిర్దిష్టమైన హామీ ఇవ్వకుండా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా పి.అప్పలనర్స విలేకరులతో మాట్లాడుతూ ప్రకటనల పేరుతో కాలయాపన చేయడం వల్ల ఏజెన్సీ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికి పాడేరు ఏజెన్సీలో సుమారు 20వేల మంది టీచర్స్ పోస్టులకు అర్హతలు సాధించారాని, కానీ రిజర్వేషన్ కల్పించక పోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం 100 రిజర్వేషన్ కల్పించే ఉత్తర్వాలు జారీ చేసే వరకు కూడా ఉద్యమం సాగిస్తామని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తుంది. భవిష్యత్తు కార్యాచరణ పై రాష్ట్ర జిల్లా కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసి ప్రకటిస్తామని అన్నారు. వీటితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి సమర్పించిన వివిధ సమస్యలపై వినతి పత్రం గూర్చి వివరించారు. వివరాలు.ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గ్రామసభకు తెలియకుండా గ్రామాల్లో సరిహద్దురాలు వేయడాన్ని మరియు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలాని, ఆదివాసీ మాతృభాషా విద్యా వాలంటరీ లకు, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని, గురుకులం సెక్యూరిటీ గార్డ్స్ అందరికీ గురుకులం సొసైటీ నేరుగా నియమించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, ఏకలవ్య విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి వేతనాలు పెంచాలని,సిఆర్‌టిలుగా ప్రమోట్ చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ద్వారా సమర్పించడం అయినది. పై సమస్యలపై ముఖ్యమంత్రి పరిశీలిస్తామని, సమస్య పరిస్కారిస్తామని అన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల అనంతరం తిరిగి పయనమవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లగిసపల్లిలో ఆత్మీయ వీడ్కోలు లభించింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పలు ఒప్పందాలపై సంతకాలు ముగించుకొని బహిరంగ సభలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శనివారం మధ్యాహ్నం 3.30 గం.లకు సీఎం హెలీప్యాడ్ కు చేరుకొని అక్కడ నుంచి విజయవాడకు తిరుగు పయనమయ్యారు. ఆత్మీయ వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఈశ్వరి, అప్పల సరసయ్య, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి, జీసీసీ వైస్ చైర్మన్, ఎండీ కల్పనా కుమారి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తదితరులు ఉన్నారు.

### అరకు కాఫీ బ్రాండింగ్‌కి టాటా సంస్థతో

# ఎంఓయూ ఐటీడీఏలతో రబ్బర్, కాఫీ బోర్డులు ఒప్పందాలు







- పర్యాటకంలో హోమ్ స్టేల అభివృద్ధికి ముందుకొచ్చిన ఓయో
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గిరిజనుల అభివృద్ధికి కుదిరిన 21 ఒప్పందాలు

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించటం లాంటి అంశాల్లో ఏపీ ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలు ఈ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగా, విదేశాల్లో మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలికసదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటీడీఏ తో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకుగానూ జీసీసీతో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్ ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు కూడా మరో ఒప్పందం కుదిరింది. ఇక గిరిజన సహకార కార్పోరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగానూ హాతీ సర్వీసెస్ ఎల్ఎల్ సీ కంపెనీతోనూ జీసీసీ ఒప్పందం చేసుకుంది. యూఎస్ఏలోనూ జీసీసీ సంస్థ తన రీటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనుంది. గిరిజన ఉత్పత్తులను ఏపీతో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు గానూ ట్రైఫెడ్ ఏపీ జీసీసీలు సంయుక్తంగా రీటైల్ షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించి ఈ ఒప్పందం తోడ్పడనుంది. అలాగే షోరూముల వద్ద అరకు కాఫీ కియోస్క్ లను ఏర్పాటు చేయాలని కూడా ఒప్పందంలో అవగాహన కుదిరింది. ప్రముఖ కార్పోరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థ కూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జీసీసీతో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పన కోసం సబ్ కో సంస్థ ఎంఓయూని కుదుర్చుకుంది. గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేల అభివృద్ధికి ఎంఓయూలు ప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటీసీ సంస్థ ఐటీడీఏ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటీసీ కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటీడీఏతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హోమ్స్, హోమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది.

## జి.ఓ.3కు చట్టం ద్వారా ఆదివాసీలకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి హామీ:జేఏసి హర్షం

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో శనివారం పాడేరు లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రపంచ ఆదివాసీ సందర్భంగా కలిసి జి. ఓ. 3కు పరిష్కారంగా షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం చేసి ఏజెన్సీలో అన్ని లోకల్ కేడర్ పోస్టులను స్థానిక ఆదివాసీ లకు కేటాయించి ఆదివాసీలకు న్యాయం చేయాలని, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టులను మినహాయించి స్పెషల్ డిఎస్సీ ను ప్రకటించి, ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఆదివాసీ లతోనే భర్తీ చేసేలా నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రం ద్వారా ఆదివాసీ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, ఎఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర లు కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జి. ఓ. 3 ను మా ప్రభుత్వమే చేసిందని, ఇప్పుడు కూడా దీనికి పరిష్కారం ను చట్టం రూపంలో తీసుకుని వచ్చి ఆదివాసీ లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మెగాడీఎస్సిలో పోస్టులను ప్రస్తుతం మినహాయించడానికి అవకాశం లేనప్పటికి సాధ్య సాధ్యాలను పరిశీలించి న్యాయం చేయడానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు. ఏజెన్సీలో ఉపాధ్యాయ పోస్టులన్నిటిని స్థానిక ఆదివాసీ లకే చెందెలా చట్టం చేస్తామని స్పష్టమైన హామీని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆదివాసీ జెఏసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామరావు దొర, ముఖి శేషాద్రి, శ్రీనివాస్ పడాల్, సోమెలి సింహాచలం, సాగిన కేశవరావు, ఈశ్వరరావు, కిషోర్, బాబి, అంజిరావు లు పాల్గొన్నారు.

## ఏ ఎస్ ఆర్ పబ్లిక్ స్కూల్‌ల్లో క్లాస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు ఎంపిక

అరకులోయ, ఆగస్టు 9, ప్రభాతవార్త

అరకులోయ అల్లూరి సీతారామరాజు (సిబిఎస్ఇ) పబ్లిక్ స్కూల్ 20252026 అకాడమిక్ సంవత్సరం కి సంబందించి ఇన్వెస్టిట్యూర్ సెర్మనీలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్కూల్ కెప్టెన్‌గా ఎల్ బి లిఫిన్, వైస్ కెప్టెన్‌గా ఎస్. కావ్య శ్రీ, హెడ్ బాయ్‌గా బి. స్టీఫెన్, హెడ్ గర్ల్‌గా వి వైశాలి ఎంపికయ్యారు. అలాగే ఎల్ కె జి నుండి 12 వ తరగతి వరకు క్లాస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్ల ఎన్నిక కూడా జరిగింది. ఈ సందర్భంగా పబ్లిక్ స్కూల్ అకాడమీ డిన్ జీవీ నరసయ్య మాట్లాడుతూ స్కూల్ లో మొత్తం విద్యార్థిని, విద్యార్థులు, కమాండోస్, ఫైటర్స్, ఇంటర్ సప్టర్స్, వారియర్స్ అనే నాలుగు హౌసెస్‌గా విభజించి, కెప్టెన్లను, వైస్ కెప్టెన్లు ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాగా ఎన్నిక ప్రక్రియకు సహకరించిన ప్రిన్సిపాల్, పిఆర్‌ఓ, ఏఓ, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బందికి సందర్భంగా డైరెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.



### ఆదివాసులం, మూలవాసులం..

## హక్కులకై ఐక్యవాసులం...!

- మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

కొయ్యూరు ఆగస్టు 9 ప్రభాతవార్త



ఆదివాసులం.. తాము మూలవాసులం, తమ హక్కులను చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యవాసులం ఖి అంటూ గిరిజనులు నిలదించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం, గిరిజన ఉపాధ్యాయ సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గిరిజన చట్టాలను హక్కులను కాపాడేందుకు పాలకులు శ్రద్ధచూపాలన్నారు. జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయ జీవో తీసుకురావాలన్నారు. ఆదివాసి చట్టాలకు హక్కులకు తూట్లు పొడిచే ప్రయత్నాలను ఆపకుంటే, ఎదురుదాడి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మండల వైసిపి అధ్యక్షుడు బిడిజన అప్పారావు, నేతలు ఎస్.సూరిబాబు, ఇరువాడ దేవుడు, ధనార్జన్, సీదరి సన్యాసిరావు, దేవుడు మాస్టారు, పనింద్ర, నర్శి పాపారావు, నర్సి కృష్ణ, పాడి గంగాధర్, తుచ్చ రామారావు, పొట్టిక పోతురాజు, బూరుగు వెంకట్రావు, ఉల్లి సూరిబాబు, యాళ్ల సింహాచలం, అంబటి నూకరాజు, లకె ప్రశాంత్ కుమార్, పాడి లోవరాజు, అశోక్ లాల్, కాకర స్వామి నాయుడు, అటవీ శాఖ సిబ్బంది లక్ష్మణ్, గంగరాజు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవిన్యూ ఇన్ స్పెక్టర్‌గా ఎస్. శాంతకుమారి

రాజవొమ్మంగి, ఆగస్టు 9, ప్రభాతవార్త



రాజవొమ్మంగి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్. శాంతకుమారి విధుల్లోకి చేరారు. శనివారం ఆమె వెల్లడించారు. వై. రామవరం మండలం నుండి బదిలీపై శాంతకుమారి వచ్చారు. 2022 సం. నుండి 2024 సం. అక్టోబరు నెల వరకూ రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఆర్.ఐ గా ప్రమోషన్ పై వై. రామవరం వెళ్లి మరలా రాజవొమ్మంగి వచ్చారు.

## రంపచోడవరాన్ని ప్రత్యేక జిల్లా చేయాలి : ఎంపీపీ గోము వెంకటలక్ష్మీ

రాజవొమ్మంగి, ఆగస్టు 9, ప్రభాతవార్త



రంపచోడవరం, చింతూరు రెండు డివిజన్లను కలిపి రంపచోడవరాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మీ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ రంపచోడవరం చింతూరు డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపవద్దని కోరారు. ఆదివాసీ హక్కులు, సంపద కనుమరుగవుతాయని ఆమె ఆరోపించారు. ఆదివాసీ నేతలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీయులు ముందుగా సమస్యను ప్రభుత్వానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని. ఆమె అన్నారు.

# సిఎం చంద్రబాబు గిరిజనులతో మమేకం

- బంగారు గిరిజ నకుటుంబం ఇంటికీ వెళ్లిన చంద్రబాబు
- రాఖీ కట్టించుకొని మహిళ వండిన పొంగడం తిన్న సిఎం
- ఆ కుటుంబానికి జీవనిపాదిగా ధపు ఏర్పాటుకు చర్యలు
- పిల్లవాడికి చదువుకు చర్యలు: కాఫీ తోటలు పరిశీలన
- కాఫీ మహిళా రైతుతో సిఎం ముచ్చట: ప్లాంటేషన్ లో కాఫీ త్రాగిన సిఎం

పాడేరు, ఆగస్ట్ 8, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం లగిసపల్లి,వంజంగి గిరిజన గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు.సిఎం చంద్రబాబు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుగా వంజంగి గ్రామంలో సంకు దేముడును దర్శంచుకున్న పూజలు చేసారు. కాలానుగుణంగా పండే పంటలు, పండుగలు, గిరిజనుల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలుపుతూ జరిపే పండుగలు. ప్రకృతి, పంటలు, పండుగలలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం గిరిజనులతో మమేకం కావడంతో గిరిజనుల్లో ఆనందం వెల్లివిరిసింది.మాజీ జిల్లా ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ చంద్రబాబుకు అటవీ ఉత్పత్తుల వివరాలను వాటి ప్రయోజనాలను అలాగే గిరిజన ఉత్పత్తుల పంటలు సాగుపై సిఎం కు వివరించారు.వంజంగి గ్రామంలోబంగారు కుటుంబానికి చెందిన వాంతాల కొండ మ్మగిరిజన మహిళ ఇంటికి సిఎం చంద్రబాబు వెళ్ళగా కొండమ్మ సిఎం కు రాఖీ కట్టి బొట్టుపెట్టి ఆ మహిళ వండిన పొంగడాన్ని చంద్రబాబు ఇవ్వగా దానిని చంద్రబాబు తిన్నారు.రాఖీ కట్టిన మహిళకు వేయి రూపాయలను రాఖీ కానుకగా మహిళకు అందజేశారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ ఆర్థిక ఆరోగ్య పరిస్థితులను సి ఏం అడిగి తెలుసుకున్నారు.ఆ కుటుంబానికి చెందిన అబ్బాయిని చదివించడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా వంతాల కొండమ్మ జీవనాధారం కోసం పాడేరులో షాపు పెట్టిస్తానని సిఎం హామీ ఇచ్చారు.అనంతర్నవజంగి గ్రామంలో ఉన్న గ్రామస్తులకు నమస్కరిస్తూ అక్కడ ఉన్న చిన్నారులతో సిఎం ముచ్చటించారు. అలాగే గుమ్మిడి పాదును పరిశీలించి పంట దిగుబడిపై అక్కడ ఉన్న వంజంగీ కాంతమ్మ ను అడిగి తెసుకున్నారు. గిరిజనులు సేవించే కళ్ళు డిప్పను తీసుకొని చంద్రబాబు పరిశీలించారు. అక్కడ నుంచి గ్రామలోని ఉన్న కాఫీ ప్లాంటేషన్లోకి సిఎం వెళ్లి కాఫీ తోటలను,మిరియాలు మొక్కలను సిఎం పరిశీలించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ గిరిజనపెంపకందారులతో చంద్రబాబు మాట్లాడారు. అక్కడ గిరిజన మహిళలతో సిఎం మాట్లాడుతూ కాఫీని త్రాగుతూ కాఫీ రుచి చూశారు.అక్కడ నుంచి ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు సి ఎం చంద్రబాబు శంకుస్థాపనలు..ప్రారంభోత్సవాలు చేశారు.అంతేకాకుండా ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు.అనంతరం వివిధ గిరిజన ఉత్పత్తులు, కాఫీ సాగు, మార్కెటింగ్, టూరిజం, హోం స్టే, హోం హట్స్, వంటి అంశాలకు సంబంధించి పలు కంపెనీలతో ఒప్పందాలు సిఎం కుదుర్చుకున్నారు. టూరిజం శాఖ, జీసీసీ, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులతో ఎంఓయూలు వివిధ కంపెనీలతో ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఎంఓయూలు కుదుర్చుకున్న కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారులు పాల్గొన్నారు.







# పార్టీకి అంకిత భావంతో పనిచేస్తా

- పదవులు వెతుక్కుంటూ వస్తాయి
- టిడిపి సమావేశంలో
పార్టీ అధినేత చంద్రబాబు





**పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో ఐక్యంగా పార్టీ బలోపేతానికి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పాడేరులో పర్యటించిన సందర్భంగా లగిసపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన టిడిపి పాడేరు నియోజకవర్గ సమావేశానికి సి ఎం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పార్టీ కోసం ఎవరైతే అంకిత భావంతో పనిచేస్తున్నారో వారికి నామినేటెడ్ పదవులు దక్కుతాయన్నారు. నామినేటెడ్ పదవుల కోసం తన మట్టూ తిరగవలసి కష్టపడిన కార్యకర్తలు,నాయకుల వద్దకు పదవులు వెతుక్కుంటూ వస్తా యని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో పార్టీలో ఉంటూ వై సి పి ఇతర పార్టీల కోసం పనిచేసిన వారెవరో టిడిపి పనిచేసిన వారెవరో తన వద్ద సమాచారం ఉందని ఇకనైనా ఐక్యంగా పార్టీ కోసం ఐక్యంగా కృషి చేయాలని చంద్రబాబు హితవు పలికారు.పదవుల కోసం ప్రాకులాడకుండా పార్టీ కోసం పని చేస్తే పదవులు అవే వస్తాయని అధిష్ఠానం గుర్తించుకుంటుందన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి టిడిపిని నియోజక వర్గంలో బలోపేతం చేయాలన్నారు. నియోజక వర్గ సమావేశం లో పార్టీ కేడర్ పనితీరుపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సుతిమెత్తగా హెచ్చరించారు.పార్టీ అభివృద్ధికి పటిష్ఠతకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా గ్రూపులు కడితే ఉపేక్షించేది లేదని టిడిపి అధినేత,సిఎం చంద్రబాబు హెచ్చరించారు.పాడేరు టిడిపి బలో పేత్తమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త పని చేయాలని చంద్రబాబు సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి,ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి మణి కుమారి, బొర్రా నాగరాజు, కొట్టగుల్లి సుబ్బారావు,బొర్రా విజయ రాణి నియోజక వర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో టిడిపి ముఖ్య నాయకులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని విశాఖపట్నంలోని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను కలిసిన పేట ముఖ్య నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,లాలం కాసినాయుడు, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్ ,పెద్దిరెడ్డి చిట్టిబాబు, గింజల లక్ష్మణరావు, అమల కంటి అబద్ధం ,జానకి శ్రీను శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెంకటేష్ తో పాటు అందరికీ రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఘనంగా వినాయకుని గుడి ప్రతిష్ట



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని చందనాడ శివారు తమ్మయ్యపేట గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించిన వినాయక గుడి ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. ఆయనతోపాటు గంట తిరుపతిరావు, తల్లా భార్గవ్, గొర్ల గోవిందు తదితరులు ఉన్నారు.

## వినాయకుని గుడిలో "కొప్పిశెట్టి" ప్రత్యేక పూజలు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని చందనాడ శివారు తమ్మయ్య పేటలో నూతనంగా ప్రతిష్ట చేసిన వినాయకుని ఆలయంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆయనతోపాటు సురకాసుల గోవిందు, గంటా తిరుపతిరావు దర్శించుకున్నారు.

## కళకళలాడిన పాఠశాలలు.. ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**
అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలోని పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల్లో ఉన్న అన్నదమ్ములు ,అక్క చెల్లెలు చూసేందుకు వారికి ఆశీస్సులు అందించేందుకు ఓపక్క ఇళ్ల వద్దకు చేరుకుంటే మరోపక్క మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాల లో ఉన్న అక్క చెల్లెలు చూసేందుకు అన్నదమ్ములు తరలివచ్చారు. వారికి స్వీట్లు తినిపించి వారి చేత రాఖీ కట్టించుకున్నారు. పాఠశాలలోని గ్రామాల్లోని సందడి వాతావరణం నెలకొంది.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**పాడేరు, ఆగస్ట్ 9, ప్రభాతవార్త**
ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గిరిజన స్వాతంత్ర సమరయోధులు కొమరం భీమ్, గాం మల్లు ధరలకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసి ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ఏ ప్రభుత్వాలైన నిస్వార్థంగా గిరిజనులకు దక్కవలసిన అభివృద్ధి ఫలాలు అందిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించాలి. నాణ్యమైన విద్య నాణ్యమైన ఆరోగ్య ప్రగతి మెరుగైన జీవన ప్రమాణ స్థాయిని సృష్టించాలి. ఆదివాసులందరూ ఐక్యతగా ఉంటూ హక్కుల పోరాటం చేయాలి. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ తమర్బ నర్సింగరావు, సామాజిక ఆధ్యాత్మిక సేవకులు, ప్రిన్సిపల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు కుర్తాడా రామారావు, అధ్యాపకులు రమాదేవి, కోడా కామరాజు కొట్టగుల్లి కొండా జి, నాగేంద్ర, రాంబాబు, సింహాచలం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## సిఎం చంద్రబాబుకు రాఖీ కట్టిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పాడేరు పర్యటించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాఖీ సందర్భంగా ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతికి రాఖీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సదా భార్గవి సి ఎం చంద్రబాబు చేతికి రాఖీ కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలియజేసారు.ఆదివాసీ దినోత్సవ వేడుక సభలో గిరిజన యువతి చంద్రబాబుకు రాఖీ కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల దినోత్సవం

**రాజవొమ్మంగి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
ప్రపంచ ఆదివాసీ దినోత్స వ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఆదివాసీ జెండాను జె. ఏ. సి. నాయకులు వంతు బాలకృష్ణ ఎగురవేశారు. డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిటిసి లోవలక్ష్మి, సర్పంచ్ గణిలక్ష్మి, జె ఏ సి నేతలు తాము సూరిబాబు, వజ్రపు అప్పారావు, గంపా నాగరాజు పూలమాలలను వేశారు. అనంతరం ఆర్. అండ్ బి. గెస్ట్ హౌస్ నుండి అల్లూరి జంక్షన్ వరకూ ర్యాలీ చేశారు. ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నినాదాలను చేశారు. జంక్షన్ వద్ద



మానవహారాన్ని నిర్వహించారు. ర్యాలీగా తిరిగి గెస్ట్ హౌస్ వద్ద సభాస్థలికి వస్తూ మధ్యలో అల్లూరి విగ్రహానికి జె. ఏ. సి నేతలు పి. రమణ, పైడిమల్లి, అచ్చారావు, చీడి శివలు పూలమాలలను వేశారు. తదుపరి ఆర్. అండ్. బి. గెస్ట్ హౌస్ ఆవరణలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభ జె. ఏ. సి నాయకులు కానెం శ్రీను అధ్యక్షతన జరిగింది. మండలంలో గల ఏకలవ్య, ఏ. పి. ఆర్. పాఠశాల, కళాశాల, అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠ శాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబంబించే విధంగా నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీలు ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసి ప్రజలు తమ సంస్కృతి,సంప్రదాయాలను, వనరులను దోపిడీకి గురి కావడం వల్ల ఎన్నో కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ఆదివాసి ప్రాంతంలో ఆదివాసీలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆదివాసి ప్రాంతమైన 5 వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం, పిసా చట్టం, అడవి హక్కుల చట్టాలు, అధికారుల నిర్లక్ష్యత, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అమలు కావడం లేదన్నారు. నూరు ఉద్యోగాలు, ఉపాధి కల్పన ఆదివాసీలకు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వటం లేదని, ప్రాజెక్ట్ పేరుతో ఆదివాసి భూములను బలవంతంగా తీసుకొంటున్నారని అ న్నారు. తాము సూరిబాబు మాట్లాడుతూ ఉద్యోగాలను నూరు శాతం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అలాగే ఆదివాసి చట్టాలను హక్కులను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. కిర్రాబుల్లో చెక్ డ్యామ్ నిర్మాణం, రాజవొమ్మంగి పిహెచ్ సిని అప్ గ్రేట్ చేసి సిహెచ్ సి గా మార్చాలని, బస్ షెల్టర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాము సూరిబాబు, వంతు బాలకృష్ణ, కొండ్ల సూరిబాబు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఆర్. ఐ శాంతకుమారి, బీరబోయిన రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, గొల్లపూడి పెద్దిరాజు, పొట్టబోయిన రమణ, దాసరి పైడిమల్లి, మిరియాల రమేష్ బాబు, సాదనపల్లి సత్యనారాయణ, కనెం శీను వజ్రపు అప్పారావు, గంప నాగరాజు, చీడి శివ, సింగిరెడ్డి అచ్చారావు, ఈకా శ్రీనుబాబు, చోడి నరేష్ కుమార్, ఎల్లెం రాంబాబు, రెడ్డి వెంకటరెడ్డి, కొంగర మురళీకృష్ణ, జంపా రాంబాబు, సవిరాల చంద్రుడు, మిరియాల గనిలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఆదివాసీయులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నగర కార్యాలయంలో రాఖీ వేడుకలు

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త**



రాఖీ పౌర్ణమి సందర్భంగా సీతమ్మపేటలో గల జనసేన పార్టీ నగర కార్యాలయంలో దక్షిణ నియోకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఆడుపడుచులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఆడపడుచులకు చీరలు , మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ బాటలో తను నడుస్తూ ప్రజలకు తనవంతు సహాయం చేస్తున్నాను అని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతీ ప్రభుత్వం అని అన్నారు. అలాగే నియోజకవర్గంలో గల ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ నియోజకవర్గం ఇంచార్జి శివప్రసాద్‌రెడ్డి, మహిళా కోఆర్డినేటర్ అమరావు దుర్గ వార్డ్ ఇంచార్జి లు డా. మర్రివేముల శ్రీనివాస్ నారా నాగేశ్వరరావు వార్డ్ అధ్యక్షులు శ్రవణ్‌కిన రవి, వెంకట్ అరుణ్, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కారాగరాన్ని సందర్శించిన హోం మంత్రి అనిత

- యువ ఖైదీలకు రాఖీ కట్టిన మంత్రి అనిత

**ఆరిలోవ ఆగస్టు 9 ప్రభాతవార్త**



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం విశాఖపట్నంలోని కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైల్లోని యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. మంత్రి అనిత మొత్తం 30 మంది ఖైదీలకు స్వయంగా రాఖీలు కట్టి, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పారు. మంచి-చెడులను యువత తెలుసుకోవాలన్నారు. మీకు బంగారు భవిష్యత్తు ఉందని,దాన్ని నాశనం చేసుకోకండని మంత్రి అనిత అన్నారు. బ్రతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండుగను మీ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైళ్లశాఖ అధికారులకు కూడా రాఖీలు కట్టి సోదరీ స్నేహాన్ని పంచుకున్నారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ డిఐజి రవి కిరణ్, జైలు పర్యవేక్షణ అధికారి మహేష్ బాబు, అదనపు పర్యవేక్షణ అధికారులు సాయి ప్రవీణ్, సూర్య కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పెంజేరువు గట్లను ఎవరి అనుమతితో ఏర్పాటు చేస్తున్నారు..

- పూర్తిస్థాయిలో సర్వే అనంతరం చేయాలి: ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**ఎలమంచిలి, ఆగస్టు 9, ప్రభాతవార్త**



పట్టణంలోని పెంజేరువు అనుకొని ఎన్నో ఎకరాలు ఉన్నాయి వాటికి నీరు ఈ పెంజేరువు నీటిని ఉపయోగించుకుంటూ పంటలను పండించుకుంటున్నారు. ఈ చెరువు విస్తీర్ణం సుమారు 100 ఎకరాలు ఉండటంతో స్థానికులు చెబుతున్నారు కానీ గత కొద్ది కాలంగా పెంజేరువు కొంతమంది ఆక్రమిస్తున్నారంటూ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దృష్టికి తీసుకురాగా , పెంజరువు పూర్తిస్థాయిలో సర్వే చేయించి దీనిని ఒక కంపెనీకి సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయిస్తే పూర్తిస్థాయిలో చుట్టుపక్కల పంట పొలాలు పండించే వారికి నీరు ఇబ్బంది లేకుండా ఉపయోగంలో ఉంటుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎవరికి వారికి నచ్చినట్లు చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. అనుమతులు లేకుండా పెంజరువు గట్లను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ఎస్సై కు ఆదేశాలు జారీ చేశారు. అసలు అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు, పట్టణ ఎస్సై సావిత్రి పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి రాఖీ శుభాకాంక్షలు చెప్పిన హోం మంత్రి "అనిత"



**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆడపడుచులకు అన్నగా రక్షణ కల్పిస్తూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు. ప్రతి మహిళలను అక్కగా, చెల్లిగా భావించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారు అన్నారు. తెలుగింటి మహిళలకు నేనున్నా అనే భరోసా కల్పిస్తూ, వారి బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు రాష్ట్రంలోని మహిళలందరి తరఫున రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆశ్చర్యపోయిన రక్షకభటులు.. ఆమె తగ్గింపు జీవితానికి వెలకట్టలేము... ఘనంగా రాఖీ పౌర్ణమి.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**
ఆమె ఒక రాష్ట్ర హోం మంత్రి ఆమె వద్ద విధులు నిర్వహించే రక్షకబటులు ఆశ్చర్యపోయే విధంగా హోం మంత్రి వంగలపూడి అనిత రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించడం వారందరిలో ఆశ్చర్యాన్ని కలుగజేసింది. ప్రధానంగా రాష్ట్ర హోం మంత్రి హోదాల్లో ఉండి కిందిస్థాయి పోలీస్ ఉద్యోగులకు ఆశ్చర్యం కలిగించే విధంగా ఆమె నివాసం వద్దన్న రక్షక భక్తులకు పాదాభివందనాలు చేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు చెప్పి స్వీట్లు తినిపించి రాఖీ కట్టిన దృశ్యాలు ఆశ్చర్యను కలిగించే ఈ సంఘటనను చూసిన సాటి పోలీసులు, ఉద్యోగులు ఆమె తగ్గింపు జీవితానికి సెల్యూట్ చెప్పారు. ఇది ఇలా ఉండగా ఈ మధ్యన విశాఖపట్నంలో అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ ఇంటికి వెళ్లి కొర్లయ్యను పరామర్శించి అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడంపై అభినందించి రాఖీ శుభాకాంక్షలు చెప్పి రాఖీ కట్టి వస్త్రాలు అందజేశారు. ఆ సందర్భంగా కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నాను. ఎటువంటి అవసరమొచ్చినా తనను సంప్రదించాలని వారికి సూచించాను. రాఖీ పండుగను పురస్కరించుకొని కానిస్టేబుల్ కొర్లయ్యకు రాఖీ కట్టి సందర్భంతోపాటు ఇంటివద్దన్న కానిస్టేబుల్ కు కాళ్లకు నమస్కరించిన దృశ్యాలు ఆశ్చర్యానికి గురిచేసింది. రాష్ట్ర హోంమంత్రి అంటే పోలీసులు ఆమెను కలవడానికి ఎంతో ఇబ్బందులు పడాలి అటువంటిది వారందరినీ కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ఇటువంటి సందర్భాల్లో ఆమె చూపించిన ప్రేమను ఆశ్చర్యపోయిన పోలీసులు ఆమె ఆదరణకు వెలకట్టలేమంటూ సెల్యూట్ చెబుతున్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు..



**ఎలమంచిలి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
పట్టణములోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి ఆవరణలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అతి వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అర్చకులు చలపతిరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరణం రవికుమార్, భక్తులు పాల్గొన్నారు.

## బోడపాటికి సత్కారం




**నక్కపల్లి, ప్రభాతవార్త**
6వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్స్ సబ్ జూనియర్స్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమము సందర్భంగా విశాఖపట్నంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ లను ఘనంగా సత్కరించారు. విశాఖపట్నంలో జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్న శివ దత్తును విశాఖ మేయర్ పీర్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ అభినందించారు.

## ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు సూచనలతో అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. చందు అధ్యక్షతన శనివారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు నివాసం పరిధిలో గల పాడేరు స్టేట్ బ్యాంక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా నాగం నాయుడు, మాజీ సర్పంచ్ జ్యోతిరావు, గడ్డికించు మండ, కంబిడి రాంబాబు మాజీ సర్పంచ్ గూడ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి చందర్ రావు, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,నాగేశ్వర రావు, జిల్లా కోశాధికారి కూడా విశ్వనాధం,రండి చిన్నయ్య, జిల్లా మహిళా అధ్యక్షులు మండల కన్వీనర్స్ యువజన విభాగం మరియు ఆదివాసి వికాస్ పరిషత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్.ఆర్.ఐ.విరాళాలతో ఆదితల్లి విగ్రహం ఆవిష్కరణ



గరుగుబిల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త

తోటపల్లి నూతన జట్టు ఆశ్రమంలో ఆదితల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.డి.పారి నాయుడు మాస్టారు మాట్లాడుతూ తొలి శిశువుకు జన్మనిచ్చిన ఆది తల్లి విగ్రహం నూతన జట్టు ట్రస్ట్ భవనంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సౌదీ అరేబియా నివాసి ఓలేటి గౌరునాయుడు, ధాత్రీ దంపతులు లక్షన్నర రూపాయల విరాళంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఒకప్పుడు అందరం అడవుల్లోనే జీవించామని, నాగరికత పెరిగే కొద్దీ అడవులు స్థానంలో కాంక్రీట్ జంగిల్స్ పుట్టుకురావడంవలన ... పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో అనేక ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి అన్నారు. పంచభూతాలను సమన్వయం చేసుకుంటూ ప్రకృతిని కాపాడినప్పుడే మనిషి మనుగడ సాఫీగా సాగుతుందని దానికోసం అందరం కృషి చేయాలన్నారు. ఎన్.ఆర్.ఐ. గౌరు నాయుడు మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం తానుకూడా జట్టు ట్రస్ట్ లో పనిచేసానని, ఇప్పుడు జట్టు ట్రస్ట్ లేకపోయినా ట్రస్ట్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అప్పటినుండి తన వంతుగా సహకారం అందిస్తున్నట్టు చెప్పారు. సభ ప్రారంభానికి ముందుగా వీ.సన్యాసిరావు ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడిన పాట సభికులను ఆలోచింప జేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ పాటల రచయిత తుంబలి శివాజీ, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, ఎం.నూకం నాయుడు, మురళి, ప్రమోద్, సునీల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఘనంగా రాఖీ వేడుకలు



శృంగవరపుకోట,ఆగస్టు9,ప్రభాతవార్త

ఎస్.కోట పోలీసు స్టేషన్‌లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ వేడుకల్లో సీఐ వివిఎన్.మూర్తి,ఎస్ఐలకు విద్యార్థినీలు రాఖీ కట్టారు.ఈకార్యక్రమానికి ముందు దేవిబొమ్మ జంక్షన్‌లో విద్యార్థులు మానవహారం కార్యక్రమం తలపెట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.సమాజంలో మహిళలు సురక్షితంగా ఉండేలా మంచి వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శృంగవరపుకోట,ఆగస్టు9,ప్రభాతవార్త

ఎస్.కోట పుణ్యగిరికి వెళ్ళే రోడ్డు మార్గంలో ఉన్న ఎస్టీ బాలికల వసతి గృహం వద్ద మండల పరిషత్ నిధుల కింద సుమారు మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు,కాంపౌండ్ గేటు నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు శనివారం శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వర రావు, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఐ.సుధారాణి,ఎంపీటీసీ దారగిరి,ముజ్జి దేవి,ఎం.గోరీశ్వరి,సర్పంచ్ యాళ్ళ రమణ, మండల కోఆప్షన్ మెంబర్ బషీర్,జేఈ సత్యనారాయణ హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 3045 యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

విజయనగరం, ఆగస్టు9,ప్రభాతవార్త



విద్యుత్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికుల కు సంబంధించిన (ఎఐసిటియు) జి- 3045 యూని యన్ విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల ఉమ్మడి కార్మికుల సమావేశం శనివారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రం ఒంటి తాడి ప్రాంతంలో జిల్లా అధ్యక్షులు బి.గోవింద రావు అధ్యక్షతన నిర్వహించారు పార్వతీపురం మన్యం జిల్లా కొత్త సర్కిల్ ఏర్పడిన కారణంగా సర్కిల్ నూతన ప్రెసిడెంట్ సెక్రటరీలను ఎన్నుకోవడం జరిగింది పార్వతీపురం మన్యం జిల్లా3045 యూనియన్ నూతన అధ్యక్షుడిగా ముద్దాల తిరుపతిరావును అలాగే కార్యదర్శిగా బంకురు అనిల్ ట్రెజరర్‌గా దాసరి నీల కంఠంను ఎన్ను కోవడం జరిగింది అలాగే విజయనగరం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా చిన్ని కిరణ్ ను ఎన్నుకోవడం జరిగింది మిగిలిన పాత కమిటీ సభ్యులు మదక సత్యనారాయణ గరివిడి సత్యంలుకమిటీ అలాగే కొనసాగు తుందన్నారు. అలాగే రెండు జిల్లాలకి సంబంధించిన కమిటీ మెంబెర్సెని విద్యుత్ సబ్ స్టేషన్ తరువున అలాగే న బీ డివిజన్ తరువున నియమించి నట్టు యూనియన్ ప్రెసిడెంట్ గోవింద రావు తెలిపారు ఇప్పటి కే స్టేట్ కమిటీ ఆదేశాను సారం అన్ని జిల్లాల్లో నూతన కమిటీ లను ఏర్పాటు చేసారని ఈ రోజు మా రెండు జిల్లాల కమిటీ ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కమిటీల నియామకం ద్వారా భవిష్యత్తు యూనియన్ కార్యక్రమాల ప్రణాళిక ఉంటుంది అని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో ఈ కమిటీ సభ్యులు పని చేస్తారు అన్నారు. అలాగే కొన్ని పదవులు ఇంకా రెండు జిల్లాల్లో నియామకం పూర్తి చేయవలసిన అవసరం ఉందని వాటిని కూడా త్వరలో నియమిస్తామన్నారు నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుపతి నిందితులను కఠినంగా శిక్షించాలి

నెల్లిమర్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త



తిరుపతిలో దళిత యువకుడు పవన్ పై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దినేష్ రెడ్డి, అనిల్ రెడ్డిలు దారుణంగా దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ వి భాగం రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న అన్నారు. నెల్లిమర్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిందితులపై పోలీసులు తక్షణమే కేసులో నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ తరహా దాడులను నియంత్రించేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సంఘటన ప్రజా సంఘాలు ఖండించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు దాన్నాన గోవిందరావు, కింతాడ కళావతి, పొడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప రథంతో మత్తు పదార్థాలపై ప్రజల్లో చైతన్యం

గజపతినగరం, ఆగస్టు 9, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత రెండు రోజులు గా మండలంలోని పలు గ్రామాల్లో గజపతినగరం సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో సంకల్పరథంతో మత్తు పదార్థాలు వాడకం అనర్థాల పై విస్తృత ప్రచారం చేపట్టారు. గజపతి నగరం, గంగ చోళ్ళ పెంట, జిన్నాము, లోగిస, మరుపల్లి, బాలాజీ పాలిటెక్నికల్ కాలేజీ, మధుపడ, గజపతి నగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రదేశాలలో గంజాయి, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, ఆన్లైన్ మోసాలు, ఓటీపీలు తదితర అంశాలపై సంకల్ప రథంలో ఉన్న టీవీ ద్వారా షో ప్రజెంట్ చేసి అవగాహన కల్పించి ప్రజలు చైతన్యం కలిగించడం జరిగింది. విద్యార్థులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దగడ్డ రిజర్వాయర్ కాలువలో పడి వ్యక్తి మృతి

పాచిపెంట, ఆగస్టు 9, ప్రభాతవార్త

పాచిపెంట పెద్ద గడ్డ రిజర్వాయర్ కాలువలో పడి నాగేంద్ర 31 సంవత్సరం ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై కె వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము సాలూరు పట్టణం గోడ గల వీధి చెందిన ముంజేటి నాగేంద్ర ప్లాస్టిక్ బాటల్లో కవర్లు ఏరుకొని డిస్పోజల్ షాపుకు అమ్మకం చేసి జీవనం గడుపుతున్నారని గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి బయలుదేరి ఇంటికి రాకపోవడంతో భార్య ఎం.కరిష్మా వారి బంధువులు వెతకడం ప్రారంభించారని ఈరోజు పెద్ద గడ్డ రిజర్వాయర్ కాలువలో పడి తన భర్త నాగేంద్ర మృతదేహం కనిపించిందని ఆ మేరకు పాచిపెంట పోలీసులకు ఆమె పిర్యాదు చేశారని మేరకు కేసు నమోదు చేసి మృతుడిని పీఎం కి తరలించి దర్యాప్తు నిర్వహించినట్లు ఎస్సై విలేకరులకు తెలిపారు. మృతులకు మద్యం అలవాటు ఉందని భార్య ఫిర్యాదుల పేర్కొన్నారని ఆయన తెలిపారు.

## ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

కురుపాం, ఆగస్టు 9, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కురుపాం క్లస్టర్ ఇన్చార్జి సుకేష్ చంద్ర పండ అన్నారు శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కురుపాం మండలం 3వ బూత్, 4వ బూత్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసే పథకాలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం గురించి వివరించారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చడం చాలా ఆనందం వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్చార్జి సుకేష్ చంద్ర పండా,యూనిట్ ఇన్చార్జి బలగ రామకృష్ణ, కో యూనిట్ బెలగాపు గంగులు,బూత్ ఇన్చార్జి లు మంతిని త్రిపుర ,గెంబలి నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులు కలిగి ఉంటే అప్పగించాలి..

గుర్ల,ఆగస్టు,9 ప్రభాతవార్త:



అక్రమ నాడు తుపాకులు కలిగి ఉంటే వెంటనే అప్పజెప్పాలని చీపురు పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరరావు తెలిపారు: శనివారం పోలయ్యవలస, పున్నపు రెడ్డిపేట ఏరుకుల పేటలో అక్రమంగా నాటు తుపాకులు గ్రామస్తులు కలిగి ఉంటారని నేపథ్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మధ్య నాటుతుపాకులతో కొత్తవలస, శృంగవరపుకోటలో కాల్పులు చోటుచేసుకోవడం,కలకలం రేపిన నేపథ్యంలో చీపురుపల్లి సర్కిల్ పోలీసులు నాటుతుపాకుల వేట మొదలెట్టారు.ఆయా గ్రామాల ఎరుకుల కాలనీ చుట్టూ పోలీసులు మోహరించి గాలించారు. గ్రామస్థులు నుండి ఎటువంటి నాటు తుపాకులు లభ్యం కాలేదు. అలాగే నాటు తుపాకులపై కాలనీ వాసులుకి పోలీసులు అవగాహన కల్పించారు.అక్రమంగా నాటు తుపాకులు కలిగి ఉండటం నేరమని వారు ఎరుకుల కాలనీతో పాటు గ్రామస్థులకు తెలిపారు.నాటు తుపాకుల ఏరివేత ఆపరేషన్, అవగాహన కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ శంకర రావు,గుర్ల ఎస్.ఐ. నారాయణ రావు సర్కిల్ పరిధిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## మండలంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కురుపాం, ఆగస్టు 9 ప్రభాతవార్త



మండలంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆదివాసీ దినోత్సవ సందర్భంగా మండలంలో గల గుజ్జువాయి గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గుజువాయి జి.సివడ సర్పంచులు హెచ్.నాగేశ్వరరావు, బి.మిన్నా రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిని ఆదివాసి హక్కుల దినోత్సవంగా వర్ణించారు థింసా నృత్యాలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు..



గజపతినగరం, ఆగస్టు 9, ప్రభాతవార్త

అన్నా ,చెల్లెలు అనుబంధాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకగా జరిగాయి. అన్నదమ్ములు తమ చెల్లెలు ఇంటికి వెళ్లి రాఖి కట్టించుకుంటూ తమ చెల్లెలను ఆశీర్వదించారు. గజపతినగరం పట్టణంలో రక్షాబంధన్ సందర్భంగా పండగ వాతావరణం కనిపించింది. పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఆత్మీయ అనురాగాలతో వేడుకగా రక్షా బంధన్ వేడుకలు

గరివిడి ఆగస్టు,9 ప్రభాతవార్త



రక్షా బంధన్ వేడుకలు శనివారం సోదరీ, సోదరులు మధ్య ఆత్మీయ అనురాగాల మేళవింపుతో వేడుకగా జరిగాయి. తమ తమ సోదరులకి తమ అక్క చెల్లమ్మలు రాఖీ కట్టి తమ అభిమానాన్ని పంచుకున్నారు. అన్నయ్యలు ఆశీస్సులు అందుకున్న చెల్లమ్మలు, తమ్ముని ప్రేమాభిమానాలు పొందిన అక్కయ్యలు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఎక్కడెక్కడో నివాస ముండే వారంతా తమ తమ సోదరులు నివాసానికి చేరుకొని రాఖీ కట్టి తమ ఆప్యా తానురాగాలను పంచుకొని ఆనంద పరవశులయ్యారు. సోదరి, సోదరులు ప్రేమకు చిహ్నంగా నిలిచే రాఖీ బంధంతో కలకాలం వారి బంధం నిలవాలని కోరుతూ జరుపుకొనే ఈ ఉత్సవం వేడుకగా జరిగింది. గరివిడి ఓ శాంతి ఇంచార్జి లతతో పాటు ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, ఇతర ప్రముఖు లకి రాఖీ కట్టి తమ సోదరిభావాన్ని పంచుకున్నారు.రాఖీ పౌర్ణమి ప్రాధాన్యతను ఓ శాంతి ప్రతినిధులు వివరించారు.

## అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిద్దాం : మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి - ప్రభాతవార్త

సెప్టెంబర్ 23 నుంచి 25వ తేదీ వరకు జరగనున్న శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలకు హాజరమ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తుల మన్ననలు పొందేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలును నిచ్చారు. శనివారం ఆయన మండల స్థాయి అధికారులతో కొత్తమ్మతల్లి ఆలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత ఎక్కవ మంది కార్మికులను వినియోగించుకోవాలన్నారు. క్యూలైన్‌లో ఉన్న పెద్దలకు చిన్నారులకు నిత్యం మంచినీరు, పాలు అందేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడవ రోజు జంగిడితో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు కనుక ఆ సమయంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.ఈ మూడు రోజులు ఫైర్, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సీఐ కె. శ్రీనివాసరావు, ఆలయ ఈవో రాధాక్రిష్ణ, దేశం నేతలు బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు ఉన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## రోడ్డుపైకి మురుగునీరు.... కంపు కొడుతున్న మెంటాడ రోడ్డు...



గజపతినగరం, ఆగస్టు 9, ప్రభాతవార్త

మెంటాడ రోడ్డులోని సాయి నోవల్టీస్ షాపు వద్ద శనివారం కాలువ నిండి రోడ్డుపైకి మురుగునీరు చేరడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ఈ రోడ్డు దుర్గంధ భరితంగా తయారైంది. అలాగే సాయంత్రం వర్షం కురవడంతో ఆర్కే ఫ్యామిలీ మార్ట్ సమీపంలో లోని మెంటాడ రోడ్డు జలమయం అయింది. దీంతో పాద చారులు, వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. కొద్దిపాటి వర్షానికి నిత్యము ఈ రోడ్డు జలమయం కావడంతో, ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

దత్తిరాజేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాలు ఆన్లైన్ మోసాలు మొబైల్ ఓటిపిల ద్వారా జరిగే మోసాలు సంకల్పం రథంలో టీవీ ద్వారా ప్రజలకు చైతన్యం కలిగించడం జరి గిందని మానాపురం ఎస్ఐ జయంతి తెలిపారు. మానాపురం సంతలో శనివారం సంకల్పం రథం ద్వారా ప్రజలకు టీవీ ద్వారా అవగాహన కల్పించారు యువత మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని మంచి మార్గాన్ని ఎంచుకొని కుటుంబానికి మంచి భవిష్యత్తు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో వాహనదారులు ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి..

శృంగవరపుకోట,ఆగస్టు9,ప్రభాతవార్త



రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని నియోజక వర్గ బీజేపీ పార్టీ ఇంచార్జ్ కె. లోకాబి రామకోటి తెలిపారు. శనివారం ఎస్.కోట ఆర్కే ఫంక్షన్ హాల్లో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గం బిజెపి పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రామకోటి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అలాగే రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాలు మేరకు ఆగస్టు15న జరుపుకోనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతీ ఇంటిపై జెండా ఎగురవేయాలని ఇది మన బాధ్యతగా అందరూ కృషి చేయాలని తెలిపారు.ఈవిషయాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. జిల్లా బిజెపి పార్టీ నాయకులు సీహెచ్ ఆర్కే ప్రసాద్, ఐదు మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు,నాయకులు డి.సూర్యారావు, దాశరథి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కొమరాడ, ఆగస్టు 9 ప్రభాతవార్త



మండలంలో పేద కేర్జల గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు . అడవి తల్లికి పాలభిషేకం చేసిన అనంతరం గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించవలసిన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దింసా నృత్యంతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు : పశు వైద్యాధికారిణి గాయత్రి



వేపాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త

నేటి లేగదూడలే రేపటి పాడి పశువులని వాటి పోషణ పట్ల రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి కోరారు. శనివారం మండలంలోని కృష్ణా రాయుడుపేట గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించి 30 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువులు ఈనిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రు పాలును అప్పుడే పుట్టిన పెయ్యలకు పట్టడం వలన కలిగే లాభాలు, వర్షాకాలంలో పశువులు , జీవాల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశు గ్రాస పెంపకం వలన కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ చెలిబోని ముసలి నాయుడు ( బాలబాబు) , పశు వైద్య సిబ్బంది, నీలకంఠ రాజపురం గోపాలమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షా బంధన్ వేడుక..ఎక్కడ చూసిన రాఖీ దర్శనం

లక్కవరపుకోట, ఆగస్టు 9, ప్రభాతవార్త



మండలంలో శనివారం అన్నా చెల్లమ్మ అక్కా తమ్ముళ్ల అనుభందంకి ప్రతీక అయినా రాఖీ పండగ ను ఘనంగా జరుపుకున్నారు తెల్లవారు జాము నుంచే అన్నను చేరుకోవాలని చెల్లి అక్కని చేరు కోవాలి అని తమ్ముడు ప్రయాణం కొనసాగించారు అక్క చెల్లి అన్న తమ్ముళ్లను చేరుకొని తమ అనుబంధంకి పవిత్ర చిహ్నంగా భావించే రంగు రంగుల రాఖీలను ఎంతో ప్రేమతో కట్టి అన్న దగ్గర ఆశీర్వాదములు తీసుకొని తన కెప్పుడు తోడుగా నిలవాలనే హామీ తీసుకొని సంతోషంను పంచుకున్నారు. ఎక్కడ చూసిన ప్రతి ఒక్కరి చేతికి రాఖీ దర్శనం ఇచ్చి అన్ని చోట్ల సందడి నెలకొంది ఎన్నో ఏళ్ళుగా ఈ పండగ జరుగుతుంది. అయితే ప్రతి ఏడాది దీనిని అత్యంత ఉత్సాహంగా వయసుతో సంబంధం లేకుండా జరుపుకోవడం ఎంత దూరంలో వున్నా తమ సోదరుడు సోదరిని కలిసి రాఖీ కట్టి తమ అనుబంధంను గుర్తు చేస్కోవడం ఈ పండగ ప్రత్యేకంగా చెప్పాలి. అన్న అక్క తమ్ముడు చెల్లి తమ ప్రేమ ను ఆప్యాయత పంచుకొని ఇరువురు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ స్వీట్ పంచుకోవడం ఒక చక్కటి దృశ్యంగా చెప్పవచ్చు.

## మండలంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

విజయనగరం, ఆగస్టు 9 ప్రభాతవార్త:



'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం 20, 22 మరియు 23వ డివిజన్లకు సంబంధించి శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు బొడ్డు వారి జంక్షన్ వద్ద నుండి ఇంటిం టికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం బొడ్డువారి జంక్షన్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం విజయనగరం మండలం సారిక, గుండాల పేట గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అనంతరం సారిక గ్రామంలో సమావేశం నిర్వహించారు.

10-8pgCheli 9.qxd:10-8pgCheli 9.qxd 1/1/02 6:07 AM Page 1



# పట్టుదలతో నాలుగు సర్కారు కొలువులు

**నాన్న ప్రేమ తెలియకపోయినా... అమ్మ కష్టం చూసి పెరిగిందామె. పట్టుదలతో నాలుగు సర్కారు కొలువులు. ఇప్పుడు తెలంగాణలో మహిళా ఎన్సీసీ లెఫ్టినెంట్ అధికారిణిగానూ వినిపించింది కావేటి సంతోషి ఆ విశేషాలు తెలుసుకుందాం..**

నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే నాన్న లేకపోవటంతో ఊహ తెలిసినప్పటి నుంచి అమ్మ పద్మ వ్యాపారం చేస్తూ ముగ్గురు కూతుళ్లను చదివారు. ఆ కష్టం తెలుసు కాబట్టి పట్టుదలతో చదివాను. ఎంటెక్ చేశాను. 2008లో ఉమ్మడి రాష్ట్రంలోని మొదటి సీలేరులోని పవర్ ప్లాంట్‌లో సబ్ ఇంజినీర్ నా ప్రభుత్వ ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించింది. జాబ్ చేస్తూ.... మరిన్ని ప్రభుత్వ కొలువుల కోసం నాలుగేళ్లు ప్రయత్నించా. ఇందుకు నా భర్త సన్యాసిరావు ప్రోత్సాహమూ ఎంతో 2013లో జీహెచ్‌సీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జలమండలి శాఖ పాలిటెక్నిక్ లెక్చరర్‌గా ప్రభుత్వ కొలువులు పొందా. విద్యార్థులకు పాఠాలు చెప్పడమన్నా, వాళ్లను బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దమన్నా నాకు ఇష్టం. దాంతో లెక్చరర్ ఉద్యోగాన్ని ఎంచుకుని, జహీరాబాద్‌లో చేరారు. రామంతాపూర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు ఆధ్యాపకురాలిగా పనిచేశా. 2018లో ఎన్సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం కోసం మొదటిసారిగా కేర్ టేకర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆ తరవాత గ్వాలియర్‌లో మూడు నెలలపాటు శిక్షణ తీసుకున్నా. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొట్ట మొదటి మహిళా ఎన్సీసీ లెఫ్టినెంట్గా బాధ్యతలు చేపట్టారు.




ప్రస్తుతం జహీరాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మహిళా విద్యార్థులు ఇక్కడి ఎన్సీసీ విద్యార్థులను పంపించి, నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినప్పటి నుండి ఈ బాధ్యత మరింత ఆనందాన్ని పొందుతోంది. అంతేకాదు. ఎంటెక్ చదువు ఆపాలనుకోలేదు. అందుకే, పిహెచ్‌డి కూడా చేస్తున్నా. సరైన ప్రణాళికతో ఏదైనా సాధించొచ్చనే నమ్మకం నాది. ★

# అంతరిక్షంలో ఓ తెలుగమ్మాయి



**అంతరిక్షంలో ఆధిపత్యం సాధించేందుకు ప్రపంచ దేశాలు పోటీపడుతుంటే... ఆ యుద్ధంలోకి తన బుల్లి శాటిలైట్లతో అడుగు పెట్టింది ఓ తెలుగమ్మాయి. ఇప్పుడు డీప్‌టెక్ సాయంతో... శాటిలైట్ సబ్‌సిస్టమ్‌లు, యాంప్లిఫయర్లు, యాంటెనాలు... న్యూయార్క్ తయారుచేస్తూ ఇస్రో, డీఆర్‌డివో, బీఈఎల్... ఇతర పరిశోధనా సంస్థలకు సేవలందిస్తోంది హైదరాబాద్‌కి చెందిన దివ్య కొత్తమాను ఎవ్‌స్పేస్ టెక్ ఇండియా సంస్థ సీఈవో గూర్చి తెలుసుకుందాం.**

లక్ష్యం ఏర్పడ్డాక... లాభనష్టాలను తూకం వేస్తూ అక్కడే ఆగిపోతే ప్రయోజనం ఉండదు. సాహసాలు చేయాలి. సవాళ్లను ఎదుర్కోవాలి. అప్పుడే మనమేంటో ప్రపంచానికి తెలుస్తుంది. ఈ ఆలోచనలతోనే స్పేస్ టెక్ రంగంలో అడుగుపెట్టా తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకోగలిగారు గుంటూరు జిల్లా తెనాలి. నాన్న కె.ఎన్.ప్రసాద్ బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి, అమ్మ నాగజశ్రీ అనారోగ్యంతో మరణించారు. నాకో అక్క సౌమ్య... డేటా సైంటిస్ట్. నాకు చిన్నప్పటి నుంచీ సైన్స్ అన్నా, అంతరిక్ష ప్రయోగాలన్నా ఎంతో ఆసక్తి. అందులోనూ ఫిజిక్స్ నాకిష్టమైన సబ్జెక్ట్. ఖగోళ శాస్త్రవేత్త నీల్ డిగ్రీ టైసన్ చేసిన పుస్తకాలను చదివా. అయితే, అప్పట్లో ఇందులోనే కెరియర్ ఎంచుకోవాలని అనుకోలేదు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక టీసీఎస్‌లో చేరారు. కొన్నాళ్లకే రఘురామ్‌తో వివాహమైంది. తర్వాత ఉద్యోగం మానేశా. ఆయనకున్న జ్యూయలరీ సంస్థలకు సాయపడాలని డిజైనింగ్ కోర్సు చేసి కొన్నేళ్లు అందులోనే పనిచేశా అయితే, నా మనసు మాత్రం స్పేస్ టెక్నాలజీపైనే ఉండేది. దాంతో కేఎల్ యూనివర్సిటీలో ఎంటెక్‌లో చేరారు. ఆ సమయంలో ఓ శాటిలైట్ వర్క్‌షాప్నుక్కు హాజరయ్యా, అక్కడ దాని తయారీ లాంచింగ్ వంటి విషయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దాంతో మైక్రో, నానో శాటిలైట్ తయారీ రంగంలతోకి అడుగుపెట్టాలనే ఆలోచన కలిగింది. ఆ విషయాన్ని చెబితే.. అత్తింట వారు ప్రోత్సహించారు. ఆ సాంకేతికతను మరింత లోతుగా తెలుసుకోవడానికి అక్కడే శాటిలైట్ కమ్యూని కేషన్స్‌లో పిహెచ్‌డిలో చేరా.

అలా 2020లో ఆడపిల్లలు స్వతంత్రంగా ఎదగాలంటూ నన్ను ప్రోత్సహించిన అమ్మ నగజ పేరు కలిసివచ్చేలా ఎన్-స్పేస్ టెక్‌ని ప్రారంభించా. తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయాగంలో.. సంస్థను ప్రారంభించాక.. బుల్లి ఉపగ్రహాల తయారీతో పాటూ శాటిలైట్ కమ్యూనికేషన్స్ పైనా అధ్యయనం చేయడం ప్రారంభించాం. సుమారు సంవత్సర సమయం పట్టింది. తొలి ప్రయోగం కింద 1 యు క్యూబ్ శాట్ అనే పేలోడ్ తయారు చేశాం. దీన్ని ఉపయోగించి స్ట్రాటోస్ఫియర్‌లో వాతావరణ పరిస్థితులను తెలుసుకోవాలన్నదే లక్ష్యం. యూకేలోని బి2 స్పేస్ టెక్నాలజీ నుంచి దీన్ని లాంచ్ చేశాం. ఆ సమయంలో 8 నెలల గర్భిణిని అయినా ఇష్టంగా శ్రమించా. తర్వాత కొద్దినెలల్లోనే స్కైరూట్ అనే ప్రైవేటు సంస్థ విక్రమ్‌ఎస్ రాకెట్ను శ్రీహరి కోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి సబ్ ఆర్బిట్‌లోకి ప్రయోగించగా... ఆ రాకెట్ తీసుకెళ్లిన మూడు పేలోడ్‌లలో మేం తయారుచేసిన లక్ష్య శాట్2 పేలోడ్ కూడా ఉంది. ఇది దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం. నిపుణుల కొరతే ఇబ్బంది.... మొదట మూడున్నరేళ్లూ బుల్లి ఉపగ్రహాల తయారీమీదే దృష్టిపెట్టగా... క్రమంగా ఏరోస్పేస్, రక్షణ శాటిలైట్ టెక్నాలజీపై పనిచేయడం ఆరంభించాం. గత డిసెంబరులో ఇస్రో పీఎస్‌ఎల్వీ సి60/పీవోఈ ఎమ్4 మిషన్‌లో స్వేచ్ఛాశాట్ నీవో పేలోడ్‌ను ప్రయోగించాం. తాజాగా సీడాక్ కోసం హై ఆల్టిట్యూడ్ పేలోడ్‌ని విజయవంతంగా పరీక్షించాం. వీటితో పాటు విద్యాసంస్థలకు క్యూబ్ శాట్‌లు, నానో శాటిలైట్‌లను అందజేస్తాం. ఇస్రో, డీఆర్‌డివో, బీఈఎల్, బీడీఎల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ వంటి సంస్థలకు మేం అందిస్తున్నాం. ఐదేళ్లలో ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో శ్రమించాం. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన సబ్జెక్ట్ చాలా తక్కువగా అందుబాటులో ఉంటుంది. రిసెర్చ్ పేపర్లు చదివి అర్థం చేసుకుని పనిచేయాలి. దీనితో దేశీయం గా స్పేస్ టెక్ ప్రొడక్ట్స్ కోసం నిపుణుల కొరత ప్రధాన సమస్య. ఈ కారణంతోనే ఆరంభంలో మా పనంతా తెనాలి నుంచే జరిగిన తర్వాత హైదరాబాద్‌కు మారాల్సి వచ్చింది. దీనికితోడు స్పేస్ డొమైన్‌కి కోట్లలో పెట్టుబడి అవసరం. నన్ను నమ్మి అత్తింటివాళ్లే ఇంత ఇన్వెస్ట్ చేయడం గర్వంగానూ అనిపిస్తుంది. ఆరంభంలో ఆడపిల్లగా నా సామర్థ్యంపై కొందరు సంశయం వ్యక్తం చేసినా.. ఇప్పుడు అందుకుంటున్న ప్రభుత్వ, కీలక పరిశోదనా సంస్థ ప్రాజెక్టులు నన్ను నేను నిరూపించుకునేలా చేశాయి.

# పది నిమిషాలు.. కళ్లు మూసుకోండి !



**రాత్రి ఆలస్యంగా పడుకుని ఉదయాన్నే** లేవడం..మనలో చాలామందికి అలవాటే ! కాసేపు మధ్యాహ్నం అలా సేదతీరుదామంటే చాలామంది గృహిణులకు తీరదు. ఉద్యోగినులకైతే ఆ అవకాశమే ఉండదు. ఎంతో నీరసం, పనిపై నిరాసక్తత వంటివి కలుగుతాయి. నిజానికి ఇలాంటప్పుడు పది నిమిషాలు గాఢనిద్ర పోతే శరీరం ఉత్తేజంగా అనిపిస్తుంది. కానీ వీలున్నా చాలామంది ఇష్టపడరు. కారణం నిద్ర చాలక తలనొప్పి భయం, మగత త్వరగా వదలదన్న సందేహం. దీనికి పరిష్కారంగా ఓ టెక్నిక్ వచ్చింది. అదే 'నాన్ స్లీప్ డీప్ రెస్ట్' (ఎన్ఎస్‌డిఆర్) విధానం, ధ్యానం, యోగనిద్ర పదాలు వినే ఉంటారుగా! దాన్నే యువత ఎన్ఎస్‌డిఆర్‌గా పిలుచుకుంటోంది. సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్‌నీ చేస్తోంది. ఇంతకీ దీనిలో ఏం చేస్తారంటే.. విశ్రాంతిగా పడుకోవాలి లేదా కూర్చోవాలి. కళ్లు మూసుకుని ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకుని, నోటితో వదలాలి. ఇందుకోసం నోట్లో స్ట్రా పట్టేంతగా పెదాలను తెరిచి ఉంచాలి. ఇది పది నిమిషాలు చేస్తే బడలిక తగ్గడమే కాదు, మెదడుకీ విశ్రాంతి దొరుకుతుందట. దీంతో తిరిగి ఉత్సాహంగా పనిలోకి దిగొచ్చు. అంతేకాదు, తరచూ చేస్తోంటే దీనిద్వారా ఒత్తిడి, ఆందోళన కూడా అదుపులోకి వస్తాయట. సరేకానీ.. నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కూర్చుంటే శ్వాస మీద ధ్యాస ఏముంటుంది? ఆలోచనలన్నీ చుట్టు ముట్టేస్తాయి కదా అన్న సందేహాలొచ్చాయా? అలారం పెట్టుకోండి. ఇంకా వెనక్కి ఆనుకుని కూర్చున్నా, పడుకున్నా.. పాదాల దగ్గర్నుంచి తల వరకు ఏయే ప్రాంతం నేల లేదా కుర్చీకి ఆనిందో గమనించుకుంటూ రావాలట. అప్పుడు వేరే ఆటి మీదకీ ధ్యాసపోదు.. అంటున్నారు నిపుణులు. ★

# నూనె సీసాలో కుంచె




దోశలు, చపాతీలకు గరిటెతో నూనె వేస్తుంటే ఎక్కువ పడుతుంటుంది కదూ! అదేమో ఆరోగ్యానికి మంచిదికాదు.అందుకు పరిష్కారంగా వచ్చిందే నూనె సీసాలో కుంచె. బ్రష్‌నునూనెలో ముంచి ప్యాన్ మీద రాస్తే సరిపోతుంది. ఎక్కువ నూనె పడదు. సీసాలోనే ఉంటుంది కనుక అవసరమైనప్పుడల్లా కడిగి, తడి లేకుండా తుడవాల్సిన అవసరం లేదు. సిలికాన్‌తో తయారైంది కనుక పర్యావరణ హితం కూడా. ఈ సీసాను నూనెకే కాదండోయే. తేనె, సాస్ తదితరాలకూ వినియోగించవచ్చు. బ్రెడ్డు మీద జామ్ లేదా కెచప్‌ను ఈ కుంచెతో సమంగా పరిచినట్లు చేయొచ్చు. నచ్చితే మీరూ కొనుక్కోండి. ★



# శ్రావణ మిఠాయిలు

శ్రావణ మాసంలో ఎన్నో పండుగలు వస్తాయి. ఆడవారికి ఇష్టమైన మాసం శ్రావణ వరలక్ష్మీ వ్రతం, అన్నా చెల్లెలు..అక్కా తమ్ముడు అనుబంధమైన పండుగ రాఖీ ఆటపాటలతో, అల్లరి చేష్టలతో, కబుర్లూ కాలక్షేపాలతో గడిచిపోతుంది. పెళ్లిళ్లయ్యి ఎవరి దారిన వారెళ్లినా. ఆ ప్రేమ అంతే తియ్యందనం పంచుతుంది. కొండంత ఆలంబన అందిస్తుంది, సోదరుల కోసం మధుర మిఠాయిలు, శ్రీకృష్ణమి రోజు ఇష్టమైన మిఠాయిలు ఈ మాసం మెత్తంలో రుచికరమైన ఈ మిఠాయిలు.

## మటర్ బర్ఫీ



**కావలసినవి :** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి,ఎండుకొబ్బరి పొడి-కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదం పలుకులు-చెంచా

**తయారీ :** పచ్చి బఠాణీలను ఉడికించి.. చల్లారాక నీళ్ల తీసేసి గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండ కట్టకుండా కలియ తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి, జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, పైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే.

## కోకోనట్ బర్ఫీ



**కావలసినవి :** కొబ్బరికోరు-3 కప్పులు, పంచదార-2 కప్పులు, పాలు-అరకప్పు,మలై క్రీమ్-2 చెంచాలు, యాలకుల పొడి-పావు చెంచా, డ్రై ఫ్రైట్స్ పలుకులు-కొద్దిగా

**తయారీ :** కొబ్బరికోరు, పాలు, పంచదారలను అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి కలియ తిప్పుతూ సన్న సెగ మీద ఉడికించాలి. దగ్గరపడ్డాక మలై క్రీమ్ వేయాలి. పాత్రకు అతుక్కోకుండా ఉందంటే చక్కగా తయారైనట్లు. అప్పుడు యాలకుల పొడి వేసి, అర నిమిషం ఉంచి దించేయాలి. ఒక ట్రేలో నెయ్యి రాసి మిశ్రమాన్ని సమంగా పరిచినట్లు సర్దాలి. పదినిమిషాల తర్వాత డ్రై ఫ్రూట్స్ పలుకులు పైన అద్ది నచ్చిన ఆకృతిలో ముక్కలుగా చేసుకోవాలి. కేవలం అరగంటలో తయారయ్యే కోకోనట్ బర్ఫీ అద్భుత రుచితో ఆకట్టుకుంటుంది.

## కాజు కలశ్



**కావలసినవి ..** జీడిపప్పు-2 కప్పులు, పంచదార-కప్పు, కుంకుమ పువ్వు-కొద్దిగా, నెయ్యి-అరకప్పు.

**తయారీ :** జీడిపప్పును గ్రైండ్ చేసి పక్కన ఉంచుకోవాలి. కొన్ని నీళ్లు పోసి పంచదారను తీగ పాకం పట్టాలి. అందులో జీడిపప్పు పొడి వేసి కలియ తిప్పుతూ సన్న సెగ మీద గట్టిపడేలా చేసి, చివర్లో కుంకుమ పువ్వు వేయాలి. స్టవ్వు కట్టేసి చల్లారాక మిశ్రమం మరింత మృదువుగా అయ్యేట్లు కలపాలి. చిన్న ఉండలుగా చేసి, ఒక్కో దాన్నీ కలశంలా చేయాలి. పిండి ఎండినట్లయితే కొద్దిగా నెయ్యి జోడించవచ్చు. కలశం మధ్యలో బాదంపప్పు, పిస్తాలు అలంకరిస్తే రుచితో పాటు అద్వితీయమైన అందం వస్తుంది. పూజలు, వేడుకల్లాంటి సందర్భాల్లో ఈ కలశాకృతి మిఠాయి ప్రత్యేకంగా ఉంటుంది.

## బాదం పేడా



**కావలసినవి ...** బాదం పప్పు-రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి-అరకప్పుచొప్పున, కుంకుమ పువ్వు-కొద్దిగా.

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసి కలియతిప్పుతూ దగ్గరపడేలా చేయాలి. చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదం పప్పు అలంకరిస్తే సరి.. మధురమైన బాదం పేడా రెడీ

## డ్రై ఫ్రూట్స్ మోదక్



**కావలసినవి :** అంజీర-10, గింజలు లేని ఖర్జూరపండ్లు-20, బాదంపప్పు-కప్పు, వాల్‌నట్స్, పల్లీలు, ఎండు కొబ్బరికోరు-పావుకప్పు చొప్పున, జీడిపప్పు-15, పిస్తా-పది, నువ్వులు, గసగసాలు-చెంచా చొప్పున, నెయ్యి-తగినంత, యాలకుల పొడి-పావు చెంచా

**తయారీ :** అంజీర, ఖర్జూర పండ్లను రెండు గంటలు నానబెట్టాలి. బాదంపప్పు, పిస్తా, వాల్‌నట్స్, పల్లీలు, జీడిపప్పులను కచ్చాపచ్చా దంచి కడాయిలో వేయించి పక్కన పెట్టుకోవాలి. నువ్వులు, గసగసాలు వేయించి అవి కాస్త వేగాక, ఎండు కొబ్బరికోరు వేసి వేయించాలి. నానబెట్టిన డ్రైఫ్రూట్స్‌ను గ్రైండ్ చేసి, నేతిలో వేయించాలి. అందులో తక్కినవి వేసి సన్నసెగ మీద కలియ తిప్పుతూ నాలుగు నిమిషాలు ఉంచాలి. చివర్లో యాలకుల పొడి వేసి దించేయాలి. మోదకాలు చేసే అచ్చులో (మౌల్డ్) నెయ్యి రాసి ఈ మిశ్రమం ఉంచి నొక్కి తీస్తే సరి. నోరూరించే డ్రై ఫ్రైట్స్ మోదక్‌లు సిద్ధం.

## కొబ్బరి లడ్డు



**కావాల్సినవి:** కొబ్బరి తురుము-పావు కిలో, కండెన్స్‌డ్ మిల్క్, ముప్పావు కప్పు, నెయ్యి- పెద్ద చెంచా, ఇలాచీ పొడి-అర చెంచా, కాజు-గుప్పెడు.

తయారీ : పొయ్యి మీద పాన్ పెట్టి కాస్తంత నెయ్యి వేయాలి. దీంట్లో కాజు వేసి వేయించాలి. ఇవి లేత బంగారు రంగులోకి వచ్చాక తాజా కొబ్బరి తురుము వేసి చిన్న మంటపై రెండు,మూడు నిమిషాలు వేయించాలి. దీంట్లో కండెన్స్‌డ్ మీల్క్ అందుబాటులో లేకపోతే పాలు, పంచదార రెండింటినీ కలిపి వాడుకోవచ్చు. ఈ వంటకం పూర్తి అయ్యే వరకు మంట చిన్నగానే ఉండాలి. పాలు కలిపాక కాసేపువేయించి, యాలకుల పొడి వేసి మరికాసేపు కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చల్లార్చి చేతులకు నెయ్యి రాసుకుని లడ్డూలను తయారు చేసుకోవాలి. ఈ కమ్మని కొబ్బరి లడ్డూను రుచి చూసేయండి మరి. ★

# బైబిల్ ప్రాముఖ్యత తెలుసా?

'నీ వాక్యము నన్ను బ్రతికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119:50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105), 'సమస్త జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి' (కొలొస్సి 3:16). పైమూడు వాక్యాలను గమనిస్తే..దేవుడి వాక్యానికి మనం నిత్యం ధ్యానిస్తూ ఉండాలి. దీనిగురించి మరింత వివరంగా చెప్పాలంటే బైబిల్ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలి. ఈ బైబిల్ మన చేతుల్లోకి వచ్చేందుకు ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేసారు. వారి త్యాగఫలితమే నేడు మన చేతుల్లోకి బైబిల్ వచ్చింది. కానీ విచారకమైన విషయం ఏమిటంటే నేడు ఆ బైబిల్‌ను కూడా చేతులతో మోసేందుకు భారంగా భావిస్తూ, స్మార్ట్‌ఫోన్‌లో బైబిల్‌ను వినియోగిస్తున్నారు. ఆదివారం, ఇతర సమయాల్లో చర్చికి వెళ్తున్న సమయంలో కూడా కొందరు చేతుల్లో బైబిల్ కంటే స్మార్ట్‌ఫోన్లనే వాడకాన్ని అలవాటు చేసుకుంటున్నారు. ఇదే విషయాన్ని బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా రెవరెండ్ డాక్టర్ ఎం.మణి చాకో (లండన్) బైబిల్‌పై తన అభిమానాన్ని చాటుతూనే స్మార్ట్‌ఫోన్‌లలో బైబిల్ వాడకాన్ని అలవాటు చేసుకోవద్దని వేడుకున్నారు. చేతిలో బైబిల్ అనేది ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని అదే గ్యాడ్జెట్లు అయితే వాటికి చార్జింగ్ వంటి సదుపాయాలు అవసరమని చెప్పుకొచ్చారు. ప్రయాణాల్లో స్మార్ట్‌ఫోన్‌లో బైబిల్ చదవడం సౌకర్యమే అని చెబుతూనే దానిపై అధికంగా ఆధారపడవద్దని కోరారు. నిజమే బైబిల్ కళ్లతో చూస్తూ చదవడం వేరు గ్యాడ్జెట్లల్లో వాక్యాన్ని చదవడం వేరని మణి చాకో అభిప్రాయపడ్డారు. నిజమే బైబిల్‌ను చేతిలో పెట్టుకుని, చదువుతూ ఆ వాక్యాన్ని ధ్యానించడం వల్ల దేవుడి స్వరాన్ని వినగలం. స్మార్ట్‌ఫోన్, ఐపాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ వంటి సాధనాల్లో బైబిల్ చదివితే ఆ స్వరాన్ని వినేందుకు పలు అంశాలు అడ్డుకుంటాయి (ఉదా బ్రేకింగ్ న్యూస్, వ్యాపార ప్రకటనలు) వంటివి నిరంతరం వస్తుండడం వల్ల ఏకాగ్రత దెబ్బతినవచ్చు. ఏదిఏమైనా బైబిల్ ఏవిధంగా చదివినా దేవుడి స్వరాన్ని విని, ఆవిధంగా జీవించడం ముఖ్యమని గ్రహిస్తే చాలు. మెట్టుకు బైబిల్ ప్రాముఖ్యత, విశిష్ఠత గురించి విస్మరించకుండా, అది దేవుడి వాక్యమని, ఆయన ప్రేమ అని భావిస్తే చాలు.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# భాగస్వామం చేయాలి..

కొనడం, చదువులు, టీచర్లతో మాట్లాడటం, ప్రాజెక్టులు.. పిల్లలకు సంబంధించిన విషయాలన్నీ అమ్మలే చూసుకుంటారు. ఎప్పుడైనా సాయమడిగినా ' ఆ విషయాలు నాకు తెలియవు. నువ్వే చేసుకో అనో, ' ఆ బాధ్యత నీదే' అనో శ్రీవారి నుంచి సమాధానం వచ్చేస్తుంది. పిల్లల బాధ్యత కేవలం మహిళలదే ఎలా అవుతుంది?పైగా ఉద్యోగినులైతే ఒక్కరే చూసుకోవాలంటే మరీ ఇబ్బంది. తండ్రీ పట్టించుకుంటేనే కదా పిల్లలతో అనుబంధం పెరిగేదీ,వాళ్ల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలిసేదీ! కాబట్టి, పిల్లల విషయాలన్నింటిలో మగవారిని భాగస్వాములను చేయాల్సిందే మీరూ అలా భావించి, చేశారా? ★

9.9-TERA PAGE 8.qxd:9.9-TERA PAGE 8.qxd 1/1/02 6:04 AM Page 1



# ఈపాత్ర చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా..

## అప్‌కమింగ్ మిస్టరీ థ్రిల్లర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, కౌశిక్ పెగల్లపాటి, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ 'కిష్కిందపురి' సెప్టెంబర్ 12న రిలీజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అప్ కమింగ్ హారర్‌మిస్టరీ థ్రిల్లర్ కిష్కిందపురిలో బోల్డ్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ మహిళా కథానాయికగా నటించింది. హారర్, మిస్టరీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో వస్తున్న కిష్కిందపురి ఈ సీజన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీలో ఒకటి. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో పాటు అదిరిపోయే పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. బెల్లంకొండ శ్రీనివాస్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ సస్పెన్స్ మరింత పెంచింది, ఆయన ముందు ఒక వింటేజ్ రేడియో విరిగి ఎగిరిపోతూ కనిపిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో టెర్రిఫిక్ మాన్షన్ తో పాటు మంటల్లో కాలి పోతున్న వాన్ కనిపించడం థ్రిల్లింగ్ గా వుంది. ఫస్ట్ గ్లింప్స్‌లోనే ప్రేక్షకులు సినిమా సస్పెన్స్ ప్రిమైజ్ ని ఫీల్ అయ్యారు. తాజాగా రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఉండిపోవే నాతోనే మాత్రం పూర్తిగా వేరే మూడ్ సెట్ చేసింది. కథలో టెన్షన్‌తో పాటు ఒక రొమాంటిక్ షేడ్ ని ప్రజెంట్ చేసింది. డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి, కిష్కిందపురి డార్క్, మిస్టీరియస్ వరల్డ్‌ను చూపిస్తూ, దానికి కాంట్రాస్ట్‌గా ఎమోషనల్ మూమెంట్స్ ని చక్కగా మిక్స్ చేశారు. కథ ముందుకు సాగే కొద్దీ థ్రిల్స్‌తో పాటు ఎమోషన్స్ కలిసిన లేయర్డ్‌ఎక్స్పీరియెన్స్ ఇవ్వబోతోంది.

బొల్లమ్మ కానిస్టేబుల్ కనకం థ్రిల్లింగ్ ట్రైలర్

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ వర్ష

బొల్లమ్మవర్ష బొల్లమ్మ టైటిల్ రోల్ లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. ఆగస్ట్ 14 నుంచి ఈ సిరిస్ ఈటీవి విన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కానిస్టేబుల్ కనకం ట్రైలర్ ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈటీవీ విన్ ఫ్యామిలీలో ఒక పార్ట్ అని చెప్పుకోవడం చాలా గర్వంగా భావిస్తున్నాను. నితిన్ సాయి కృష్ణ గారు సుహాస్ గారికి థాంక్యూ సో మచ్. సాయిబాబాకి హేమంత్‌కి థాంక్యూ సో మచ్. వారు చాలా అద్భుతమైన వ్యక్తులు. చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్ ని లాంచ్ చేసిన మెగాస్టార్ చిరంజీవికి ధన్యవాదాలు. డైరెక్టర్ ప్రశాంత్ ఈ సిరీస్ ని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఒక అమ్మాయి గౌరవం పెంచేలా ఈ సిరీస్ ఉంటుంది. నాకు కానిస్టేబుల్ కనకం రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ కి థాంక్యూ సో మచ్. ఈ సిరీస్ చూసిన తర్వాత నాకు ఆనందంతో మాటలు రాలేదు. రాజీవ్‌తో కలిసి నటించడం గొప్ప ఎక్స్పీరియన్స్. ఆయన ఎంతో ఆదరణ



చూపించారు. ఆయన వెరీ నైస్ పర్సన్. శ్రీనివాస్ అవసరాల వెరీ ఫన్ అండ్ నైస్ హ్యూమన్ బీయింగ్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇక్కడకు విచ్చేసి సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యూ సో మచ్. ఆగస్టు 14న కానిస్టేబుల్ కనకం సిరీస్ ని ఈటీవీ విన్ లో తప్పకుండా చూడండి. మీరందరూ ఎంజాయ్ చేస్తారు అన్నారు డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెగాస్టార్ చిరంజీవి ఈ ట్రైలర్ లాంచ్ చేయడం నేను ఎప్పటికీ మర్చిపోలేను.

దీనికి కారణమైనటువంటి మా సాయిబాబాకి థాంక్యూ సో మచ్. ఈ కథను నమ్మి నాతోపాటు ట్రావెల్ చేసిన సాయిబాబాకి థాంక్యూ సో మచ్. ఆయన లేకపోతే ఎక్కడ వరకు రీచ్ అయ్యే వాడిని కాదు. ఈటీవీ విన్ నుంచి సాయి కృష్ణ నితిన్‌కి థాంక్యూ సో మచ్. వారు మొదటి నుంచి కూడా గైడెన్స్ ఇస్తూ వచ్చారు. నాకంటే ఎక్కువగా నమ్మారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. నా టెక్నికల్ టీమ్ అంతా నన్ను చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. ఆగస్టు 14న తప్పకుండా ఈ సిరీస్ ని ఈటీవీ విన్ లో చూడాలని కోరుకుంటున్నాను. ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. .సాయిబాబాకి థాంక్యూ. ఇది ఈటీవీ విన్ లో వచ్చే మొట్టమొదటి క్రైమ్ త్రిల్లర్.

మళ్లీ మళ్లీ చూస్తారు ప్రశాంత్ డైరెక్షను యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అని అద్భుతంగా ఉంటాయి. సురేష్ సురేష్ బొబ్బిలి మ్యూజిక్ కట్టిపడేస్తుంది. తప్పకుండా ఈ సిరీస్ ని ఈటీవీలో చూడండి అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. .రాజీవ్ కనకాల మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాలో మంచి పాత్ర ఇచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ కి థాంక్యూ,. వర్షా చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. ఈ సినిమాతో బిగ్ స్టార్ అవుతుంది. మిగతా నటినట్లు అందరూ కూడా చాలా చక్కగా పెర్ఫార్మ్ చేశారు. షూటింగ్ అంతా చాలా సరదాగా గడిచింది. డైరెక్టర్ ప్రశాంత్ ఎఫెక్టివ్‌గా పెర్ఫార్మన్స్ ని రాబట్టుకున్నారు. ఆయనకి అద్భుతమైన కెరీర్ ఉంటుంది. నేను ఫస్ట్ టైం ఈటీవీ విన్ లో ఎంత మంచి ప్రాజెక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈటీవీ నితిన్ సాయికి థాంక్యూ. శ్రీనివాస్ అవసరాల అద్భుతంగా తన క్యారెక్టర్ ని పండించారు. తప్పకుండా ఈ సినిమాని అందరూ ఈటీవీ విన్ లో చూడాలని కోరుకుంటున్నాను.



## మెగా రక్షా బంధన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారుమెగా రక్షా బంధన్: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మెగా ఫ్యామిలీ ఈ పండుగను ఆనందంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నిహారిక కొణిదెల తన అన్నలైన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'అంటూ నిహారిక తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. నెటిజన్లు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు .

## చాయ్‌వాలా ఫస్ట్‌లుక్



యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి ఎప్పుడూ కూడా డిఫరెంట్ స్టోరీలతో ప్రయోగాలు చేస్తుంటారు. ఎంతో వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు వీలున్న కథల్ని మాత్రమే ఎంచుకుంటూ ఉంటారు. ఇలాంటి తరుణంలో శివ కందుకూరి హీరోగా" చాయ్ వాలా" అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. చాయ్ వాలా నుంచి శుక్రవారం (ఆగస్ట్ 8) నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో శివ కందుకూరి, రాజీవ్ కనకాల స్కూటీపై అలా జాలీగా తిరుగుతూ కనిపిస్తున్నారు. చూస్తుంటే అది హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వారిద్దరి నవ్వుల్ని చూస్తుంటే ఆడియెన్స్ ఇట్టే కనెక్ట్ అయ్యేలా కనిపిస్తోంది. ఈ కథ ప్రేమ, వారసత్వం అనే అంశాల చుట్టూ తిరుగుతుంది. ఓ పర్ఫెక్ట్ చాయ్, కప్పులా ఉంటుంది. భావోద్వేగాలు, సంప్రదాయం, కలలతో నిండిన అద్భుతమైన ప్రయాణాన్ని చూసేందుకు సిద్ధంగా ఉండండి. టీజర్ అతి త్వరలో వస్తుంది అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం సమకూరుస్తుండగా, క్రాంతి వర్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. . కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## హార్ట్ టచింగ్ ఫిలిం కాగితం పడవలు

ఎంజీఆర్ తుకారాం, ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్"కాగితం పడవల్లు"హార్ట్ టచ్చింగ్ గ్లింప్స్ రిలీజ్

ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో ఓ బ్యూటీఫుల్ లవ్ స్టోరీ తెరకెక్కుతోంది. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కాగితం పడవలు అనే టైటిల్ పెట్టారు. మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ ఆడియన్స్ ని కట్టిపడేసింది. చాలా దూరం వెళ్ళిపోయావు గోదావరి. నిన్ను ఎక్కడ వదిలేశానో అక్కడే నిలబడి ఉన్నాను రామ్ అనే డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్ ని తెలియజేస్తున్నాయి. తీరంలో ఓ జంట కలుసుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా వున్నాయి. సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచాయి. దర్శకుడు ఎంజీఆర్ తుకారాం లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమోతోంది.



సోషల్ మీడియాలో గ్లింప్స్ వీడియో విస్తృతంగా షేర్ అవుతుంది. గ్లింప్స్ రానున్న ప్రమోషనల్ కంటెంట్ పై చాలా మంచి అంచనాలు పెంచింది.

ఈ చిత్రానికి ఎస్ఐ నౌఫల్‌రాజా మ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి జానా డీవోపీగా పని చేస్తున్నారు జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

రచన , దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాం , నిర్మాతలు: కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప, సంగీతం : ఎస్ఐ నౌఫల్‌రాజా, డీవోపీ: రుద్రసాయి,జానా,ఎడిటర్: జెస్విన్ ప్రభు , కాస్ట్యూమ్స్: కిరణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందు, సాహిత్యం: రెహమాన్ పీఆర్వో: తేజస్వి సజ్జా ...

## . మరొక్కసార్లి ఫస్ట్‌లుక్‌విడుదల

నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ మరొక్కసారి సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి.చంద్రకాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేసుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తంగా ఆరు పాటలుంటాయి. ఈ పాటను టాలీవుడ్ టాప్ సింగర్లు ఆలపించారు. ప్రముఖ గాయకులు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీగిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబంధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో మరొక్కసారిచిత్రీకరణ జరుపుకుంది. 5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్‌లో షూటింగ్ చేసిన ఏకైక, మొట్టమొదటి ఇండియన్ మూవీగా"మరొక్కసార్తి నిలిచింది. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## తెలుగులో పరిచయం ఆనందంగా ఉంది

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా పరిచయమవుతున్న చిత్రం ఫీనిక్స్. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ తో వుండబోతుంది. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి అన్ల్ అరసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇపప్టికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్, సాంగ్స్ ని మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సూర్య సేతుపతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఫీనిక్స్ తెలుగులో రిలీజ్ కాబోతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అనల్ అరసుకి, నిర్మాతలకి ధన్యవాదాలు. ఈ సినిమాని తెలుగులోకి తీసుకొస్తున్న ధనుంజయన్ గారికి థాంక్యూ సో మచ్. వర్ష చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరు కూడా చాలా సపోర్ట్ చేశారు. అనల్ అరసు ఈ సినిమా కోసం నన్ను ఎంపిక చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. ఈ సినిమా కోసం దాదాపు ఏడాదిన్నర పాటు ట్రైనింగ్ తీసుకున్నాను. యాక్షన్ సీక్వెన్స్ ని ముందే ప్రాక్టీస్ చేయించారు. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు అద్భుతమైన ఎమోషన్ ఉంది. త్వరలోనే సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ అనల్ అరసు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. . త్వరలోనే ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తప్పకుండా సినిమాని సపోర్ట్



సూర్య సేతుపతి

చేయాలని కోరుకుంటున్నాను. హీరోయిన్ వర్ష మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ సినిమా. తెలుగులో రిలీజ్ కావడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్యూ త్వరలోనే రాబోతుంది. అందరూ ఈ సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ., అందరికి నమస్కారం. ఫీనిక్స్ అనే టైటిల్ సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ ధనంజయన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. అనల్ అరసు యాక్షన్ కొరియోగ్రాఫర్ ౖ ఫీనిక్స్ వండర్ఫుల్ సినిమా. విజయ్ సేతుపతి అబ్బాయి ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. అలాగే నా హస్బెండ్ డైరెక్టర్ గా చేస్తున్న ఫస్ట్ మూవీ ఇది. మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను

## టిఆర్ ప్రొడక్షన్స్ తాజా గ్లింప్స్




టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ టైటిల్ గ్లింప్స్ విడుదల – సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కు ముడిపడిన ఆసక్తికర కంటెంట్

టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం దిమంత నుంచి గ్లింప్స్‌ను చిత్ర బృందం ఇవాళ విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

క్లాసిక్ థ్రిల్, ఎమోషనల్ డెప్త్ కలగలిసినట్లుగా కనిపించే ఈ గ్లింప్స్‌లో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రేగ్నెంట్ మహిళ చేతులు వెనక్కి కట్టిన దృశ్యం, రక్తపు మడుగులు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే చర్యలు. దర్శకుడు సుధాకర్ పాణి ఈ సినిమాను కొత్తగా చూపించడానికి ప్రయత్నించినట్టు గ్లింప్స్ ద్వారా తెలుస్తోంది. ప్రశాంత్ టాటా నిర్మాతగా, గాయత్రీ సౌమ్య గుడిసెవా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. సుహాస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు బలాన్ని చేకూర్చింది. చిత్ర బృందం ప్రకారం, మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్టు కూడా తెలిపారు. మూవీ: దిమంతం మూవీ కాన్సెప్ట్: సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్, తారాగణం: హీరో : వజ్రయోగి, హీరోయిన్ : శ్రేయ భర్తీ తదితరులు. టెక్నికల్ టీమ్ డైరెక్టర్ : సుధాకర్ పాణిబ్యానర్ : టీ అర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్: ప్రశాంత్ టాటాసహ నిర్మాత: గాయత్రీ సౌమ్య గుడిసెవాడీ ఓ పీ : శ్రీనివాస్ విన్నకోట, ఎడిటర్: అమర్ రెడ్డి, మ్యూజిక్: ఎస్. సుహాస్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: వీరవల్లి శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ : వీరవల్లి మురళి కృష్ణ, ఫైట్ మాస్టర్స్: రామ కృష్ణ, వెంకట్ కొరియోగ్రాఫర్ : దుర్గేష్ ,మేనేజర్ : కరణ్ జోహార్ ,పోస్టర్ డిజైన్: గీతికా సౌమిక్ పోస్ట్ ప్రొడక్షన్: రోషినిస్టూడియోస్, పీ అర్ ఓ : హారీష్ దినేష్ .

## సంచలనం సృష్టించిన లవ్ మెలోడీ సాంగ్..

దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సెల్వమణి సెల్వరాజ్, వేఫేరర్ ఫిల్మ్స్, రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా కాంత నుంచి ఫస్ట్ సింగిల్ వింటేజ్ లవ్ మెలోడీ హే పసి మనసే రిలీజ్దుల్కర్ సల్మాన్ పీరియాడికల్ మూవీ 'కాంత' టీజర్‌తో సంచలనం సృష్టించింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ తమిళతెలుగు ద్విభాషా చిత్రంలో దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. కాంత ఫస్ట్ సింగిల్ హే పసి మనసేను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ని వింటేజ్ వరల్డ్



రోమాన్స్ ని ప్రజెంట్ చేసేలా కంపోజ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ ఝాను చంతర్. మెలోడీతో నిండిన ఆ కాలపు మ్యూజిక్ ఫీలింగ్‌ని మళ్లీ గుర్తు చేశారు. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ ప్రేమలోని ప్రయాణాన్ని అందంగా ప్రజెంట్ చేస్తే, ప్రదీప్ కుమార్ – ప్రియాంకా ఎన్‌కే వోకల్స్ మనసుని హత్తుకున్నాయి. విజువల్స్ రెట్రో మ్యూజిక్ థీమ్‌కే తగ్గట్టు, అద్భుతమైన సెట్స్, కాస్ట్యూమ్స్‌తో వింటేజ్ సినిమా వాతావరణాన్ని తెరమీదకు తెచ్చాయి. దుల్కర్ సల్మాన్ – భాగ్యశ్రీ బోర్స్ కెమిస్ట్రీ వింటేజ్ ప్రేమకథకి రియల్ ఫీల్ ని తీసుకొచ్చింది.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ డానీ సాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్షన్‌ను థా. రామలింగం. అదనపు స్క్రీన్‌ప్లేను తమిళ్ ప్రభ ఇచ్చారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వేస్ ఎడిటర్.కాంత సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజ్ కానుంది.

తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే.సాంకేతిక సిబ్బంది:దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్‌బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్

లైన్ ప్రొడ్యూసర్ ,శ్రవణ్ పాలపర్తి. డాని శాంచెజ్ లోపెజ్,ఆర్ట్ డైరెక్టర్, తా. రామలింగం,అదనపు స్క్రీన్ ప్లే తమిళ్ ప్రభ

, సంగీతం: ఝు.ను చంతర్,ఎడిటంబి లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్

, కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్.: వంశీశేఖర్.



## ఓపెన్ డబ్ల్యూటిఎలో వీనస్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** టెన్నిస్ సర్క్యూట్‌లోకి గత నెలలో పునరాగమనం చేసిన అమెరికన్ దిగ్గజం వీనస్ విలియమ్స్ కు సిన్సినాటి ఓపెన్ డబ్ల్యూటీఏ-1000 టోర్నీలో చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె 4-6, 4-6తో స్పెయిన్‌కు చెందిన బౌజస్ మనిరో చేతిలో వరుస సెట్లలో సంచలన పరాజయం చవిచూసింది. ఈ ఏడాది చివర్లో గ్రాండ్‌స్లామ్ టోరఈనన యూఎస్ ఓపెన్‌లో బరిలోకి దిగేందుకు సిద్ధమైన వీనసన సన్నాహకంగా ఈ హార్ట్‌కోర్ట్ టెన్నస్ టోర్నీలో తలపడింది. 7 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు, 14 డబుల్స్ టైటిళ్లు నెగ్గిన అమెరికన్ వెటరన్ స్టార్‌కు స్వదేశంలోని యూఎస్ ఓపెన్ నిర్వాహకులు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. 45 ఏళ్ల అమెరికన్ వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచే నాటికి బౌజస్ మనీరో పుట్టనే లేదు. తాజాగా 51వ ర్యాంకర్ మనీరో వరుస సెట్లలోనే ఓ దిగ్గజ ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది.



## చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో ప్రణవ్‌పై విన్సెంట్ ఆధిక్యం

### విదిత్, అనిష్, నిహాల్ ఓటమి

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్-2025లో విన్సెంట్ కీమర్ భారత్ గ్రాండ్ మాస్టర్ వి ప్రణవ్‌పై ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. అలాగే రాబ్సన్ భారత్ మరో ప్లేయర్ విదిత్‌ను ఓడించాడు. ఇక భారత్ మరో గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్, అనిష్ గిరి, నిహాల్ సరిన్ డ్రా పంచుకున్నారు. చెన్నైలోని హాయత్ రీజెన్సీలో జరుగుతున్న క్వాంట్‌బాక్స్ చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ భారతదేశానికి చెందిన వి. ప్రణవ్‌పై కమాండింగ్ విజయంతో మాస్టర్స్ విభాగంలో ఏకైక లీడర్‌గా నిలిచాడు. అలాగే అమెరికన్ గ్రాండ్ మాస్టర్ రే రాబ్సన్ అతిపెద్ద సంచలనాన్ని సృష్టించాడు. పదునైన వ్యూహాత్మక పోరాటంలో రాబ్సన్ గుజరాతీ విదిత్‌ను ఓడించాడు. కాగా టాప్ సీడ్ అర్జున్ ఎరిగైసిని డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డెన్ వాన్ ఫారెస్ట్ డ్రాగా ముగించగా, అనిష్ గిరి మరియు నిహాల్ సరిన్ బాగా సమతుల్యమైన ఘర్షణలో ఓడిపోయారు.
కార్తికేయన్ మురళి మరియు అవోండర్ లియాంగ్ మధ్య జరిగిన పోరు కూడా డ్రాగా ముగిసింది. ఇక ఛాలెంజర్స్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ఇనియాన్ పా గ్రాండ్ మాస్టర్ హారిక ద్రోణవల్లిపై క్లినికల్ విజయంతో ఆకట్టుకోగా, గ్రాండ్ మాస్టర్ అభిమన్యు పురాణిక్ లియోన్ ల్యూక్ మెండోంకాపై విజయంతో తిరిగి పుంజుకున్నాడు. మిగిలిన ఆటలు దీప్తయన్-ప్రాణేష్, అధిబన్- వైశాలి, హర్షవర్ధన్-ఆర్యన్ క్లోజ్ మధ్య మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.



# ఆసియా కప్ టీం.. స్టార్స్‌కు నో ఛాన్స్

### గిల్, మరో నలుగురు ఔట్

### టీమిండియాలో గంభీర్ మాయ

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ కోసం భారత జట్టును మరికొద్ది రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉంది. దానికి ముందే ఈ టోర్నమెంట్‌లో టీమిండియా తరపున ఆడే ఆటగాళ్ల ఎంపికపై కసరత్తు జరుగుతోంది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లకు స్థానం దక్కే అవకాశం కనిపించట్లేదు. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఇంగ్లాండ్‌లో అద్భుతంగా రాణించింది. ఇక ఇప్పుడు రాబోయే ఆసియా కప్‌లో శుభ్‌మన్ గిల్ ఆడే అవకాశం కనిపించట్లేదు. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో శుభ్‌మన్ గిల్‌తో సహా నలుగురు ఆటగాళ్లను పక్కన పెట్టాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్ల భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. కానీ అతడు ఆసియా కప్‌లో ఆడతాడా లేదా అనేది సందిగ్గమే అవుతోంది. దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. టీ20 ఫార్మాట్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనికి స్థానం దొరకడం కష్టం. అభిషేక్ శర్మ, సంజు శాంసన్ ఇద్దరూ ఓపెనర్లుగా వ్యవహరిస్తారని టాక్. యశస్వి జైస్వాల్ కూడా ఆసియా కప్‌లో పాల్గొనే టీమిండియాలో అవకాశం లభించే వీలు లేదు. ఈ ఆటగాడు దులీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ తరపున ఆడతాడు. జైస్వాల్ టీ20 ఫార్మాట్‌లో అద్భుతంగా రాణించాడు. ఇటీవల రాజస్థాన్ రాయల్స్ తరపున 14 మ్యాచ్‌ల్లో 559 పరుగులు సాధించాడు. ఇక కెఎల్ రాహుల్ కూడా ఆసియా కప్ టీమిండియాకు దూరంగా ఉంటాడు.
ఈ టోర్నమెంట్‌కు అతన్ని ఎంపిక చేయడం కష్టం. నిజానికి, టాప్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్ పూర్తిగా ఫైల్ అయింది. అలాగే టీ20 జట్టులో వికెట్ కీపర్ కూడా ఉన్నాడు. రిషబ్ పంత్ టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పటికే ఆసియా కప్ నుంచి తప్పుకున్నాడు. ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లోని నాల్గవ టెస్ట్‌లో రిషబ్ గాయపడ్డాడు. ఈ ఆటగాడు 6 వారాల పాటు మైదానానికి దూరంగా ఉండాలి. వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో కూడా అతను ఆడటం కష్టమని తెలుస్తోంది. అలాగే జస్ప్రీత్ బుమ్రా కూడా గాయపడ్డాడు. ఆసియా కప్‌లో కూడా ఆడటం కష్టమే.

# న్యూజిలాండ్ అతిపెద్ద విక్టరీ

## 359 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

**న్యూఢిల్లీ:** జింబాబ్వే పర్యటనను న్యూజిలాండ్ అద్భుతమైన విజయంతో ముగించింది. జింబాబ్వేను ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో ఓడించి 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన న్యూజిలాండ్ అతిపెద్ద టెస్ట్ విజయాన్ని నమోదు చేసింది. ఇది జింబాబ్వేకు అత్యంత భారీ ఓటమి కూడా అయింది. బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో శనివారం జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు ఆట ప్రారంభంలో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్లు చెలరేగడంతో కేవలం 125 పరుగులకే కుప్పకూలింది. కివీ పేసర్ మాట్ హెన్రి 5 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, జకారీ ఫౌల్క్స్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రెండన్ టేలర్ (44), వికెట్ కీపర్ బ్యాటర్ టఫాజ్వత్సింగా (33 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. అనంతరం న్యూజిలాండ్ తమ తొలి న్నింగ్స్‌ను 601/3 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో డెవాన్ కాన్వే (245 బంతుల్లో 153), హెన్రీ నికోల్స్ (150 నాటౌట్), రచిన్ రవీంనరద (165 నాటౌట్) భారీ సెంచరీలతో చెలరేగారు. వీరి ముగ్గురుతో పాటు, విల్ యంగ్ (74) పరుగులతో రాణించాడు. దీంతో మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌కు జింబాబ్వే కంటే 476 పరుగుల ఆధిక్యం లభించింది.
ఈ భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 117 పరుగులకే చాపచుట్టేసింది. కివీస్ బౌలర్లలో జకారీ ఫౌల్క్స్ 5 వికెట్లు పడగొట్టగా, హెన్రీ, డఫీ తలా రెండేసి వికెట్లు సాధించారు. కాగా ఈ విజయంతో న్యూజిలాండ్ భారీ తేడాతో విజయం సాధించిన అతి పెద్ద రికార్డును తమ ఖాతాలో వేసుకుంది.









## ప్రపంచ క్రీడల్లో భారత్‌కు రిషబ్ తొలి వ్యక్తిగత కాంస్యం

**న్యూఢిల్లీ:** పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించడం ద్వారా, 2025 ప్రపంచ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకాన్ని సాధించి చరిత్ర పుస్తకాలలో తన పేరును లిఖించుకున్నాడు. శనివారం జరిగిన విలువిద్య పోటీలో 10వ సీడ్, సీనియర్ సహచరుడు, బహుళ ప్రపంచ కప్ బంగారు పతక విజేత అభిషేక్ వర్మను 149-147తో కాంస్య పతక మ్యాచ్‌లో రిషబ్ ఓడించాడు. యాదవ్ ప్రారంభం నుండి స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించాడు, వరుసగా తొమ్మిది పర్ఫెక్ట్ 10లతో ముగించడానికి అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అతని సెమీఫైనల్ విజయాన్ని అమెరికన్ కర్టిస్ లీ బ్రాడ్‌నాక్స్ (145-147) ఆపగా, వర్మ నెదర్లాండ్స్‌కు చెందిన టాప్ సీడ్ మైక్ ష్లోసెర్ (145-148) చేతిలో ఓడిపోయాడు. ఇక మహిళల కాంపౌండ్ విభాగంలో, పార్నీత్ కౌర్, మధుర ధమాన్‌గోంకర్ ఉన్నతసీడ్ ప్రత్యర్థులకు తలొగ్గడంతో, సవాలు క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు అతిపెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అక్కడ టాప్ సీడ్స్ వర్మ మరియు ధమాన్‌గోంకర్ అర్హత సాధించిన తర్వాత ఫేవరెట్‌లు దక్షిణ కొరియాకు చెందిన మూన్ యాయున్-లీ యున్హో చేతిలో తొలి రౌండ్‌లో వెనుకబడ్డారు. రెండవ ఎండ్‌లో భారత్ తప్పిదాలను కొరియన్లు సద్వినియోగం చేసుకుని 154-151తో విజయం సాధించారు. కాగా డెన్మార్క్‌కు చెందిన మథియాస్ ఫుల్లెర్టన్, సోఫీ లూయిస్ డామ్ మార్కెస్సెన్ 156-155 తేడాతో మెక్సికోను ఓడించి స్వర్ణం గెలుచుకున్నారు.

### ఐసిఐసిఐ పొదుపుఖాతా కనీస నిల్వ

# ఇక రూ.50 వేలు!

### తాజా నిబంధనలు అమలు చేసిన ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం




**ముంబయి, ఆగస్టు 9:** ఐసిఐసిఐబ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస నిల్వపరిమతులను పెంచేసింది. పట్టణ ప్రాంతాల్లోని పొదుపు ఖాతాదారులు తమ ఖాతాల్లో నిరంతరం రూ.50 వేలవరకూ కనీస నిల్వ కొనసాగించాలని నిర్ణయించింది. ఆగస్టు ఒకటవ తేదీనుంచి ఈ ప్రతిపాదన అమలులోకి వచ్చింది. అంతకుముందు రూ.10వేలు మాత్రమే ఉన్న ఈ నిల్వలపరిమితి ఇపుడు ఏకంగా కనీస సగటు నిల్వను ఇతర భారతీయ బ్యాంకులన్నింటికంటే ఒకేసారి 50 వేలకు పెంచింది. ఇతర ప్రైవేటు రంగంలోని ప్రముఖ బ్యాంకులు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకులు కనీస నిల్వ రూ.10వేలుగా నిర్ణయించాయి. మెట్రో లేదా అర్బన్‌ప్రాంతాల కస్టమర్లకు ఇది వరిస్తోంది. ఇతర ప్రైవేటు బ్యాంకులు ఇండస్ ఇండ్‌బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఎస్‌బ్యాంకు,డిబిఎస్ బ్యాంక్ ఇండియాలు కూడా తమ కస్టమర్లను రూ.10వేలు కనీస నిల్వ కొనసాగించాలని ఆదేశాలు జారీచేసాయి. ఐసిఐసిఐ బ్యాంకు కొత్త నిబంధన విదేశీ బ్యాంకుల తరహాలో మరింతగా ప్రీమియం కేటగిరీ కస్టమర్లు అవసరమని భావిస్తోంది. అయితే భారత్‌లోని కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు కనీస నిల్వల పరిమితులు రద్దు చేసాయి. బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు కనీస నిల్వలపరిమితులు 2020 నుంచే ఎత్తివేసింది. అన్ని సేవింగ్‌నస ఖాతాలు జీరోబ్యాలెన్స్ ఖాతాలుగా ఎలాంటి పెనాల్టీలు లేకుండా కొనసాగిస్తోంది. ఇక కెనరాబ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా కనీసనిల్వల పరిమితులను ఎత్తివేసాయి.
ఆర్థిక సమ్మిళితం, చేకూర్పు, కస్టమర్ల స్వేచ్ఛకు అనుగుణంగా కనీస నిల్వల పరిమితులను ఎత్తివేసినట్లు ప్రకటించాయి.

## గోల్డ్‌బాండ్స్ ముందస్తు ఉపసంహారణ ధర ప్రకటించిన ఆర్బీఐ!




**ముంబయి, ఆగస్టు 9:** బంగారంపై పెట్టుబడుల కోసం గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ వంటివి చాలానే ఉన్నా ఆర్బీఐ నుంచి సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ అత్యంత ఆదరణ పొందింది. ఇటీవల ప్రభుత్వానికి భారం కావడంతో ప్రస్తుతానికి కొత్తగా వీటిని జారీ చేయట్లేదు. అయితే గతంలో ఇష్యూ చేసిన బాండ్ల కాలపరిమితి ఇంకా ముగియని వాటికి సంబంధించి ఇన్వెస్టర్లకు డబ్బులు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఇప్పుడు ఐదేళ్ల పూర్తయిన రెండు గోల్డ్ బాండ్ ట్రాంచీలకు సంబంధించి ఆర్బీఐ ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ప్రైస్ (ముందస్తు ఉపసంహారణ ధర) ప్రకటించింది. అవి 2019-20 సిరీస్ 2020-21 సిరీస్. వీటి ఐదేళ్ల గడువు 2025, ఆగస్ట్ 11 అని ప్రకటించింది. రిడెంప్షన్ ప్రైస్ గ్రాముకు రూ. 10,070 అని ప్రకటించింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు బంపర్ రిటర్న్లు వస్తున్నాయి. అప్పట్లో ధర చాలా తక్కువ ఉండటం తెలిసిందే. 201920 సిరీస్ గోల్డ్ బాండ్ ఇష్యూ ధర గ్రాముకు రూ. 4070 కాగా రూ. 50 డిస్కౌంట్‌తో రూ. 4020 కే వచ్చింది. ఇక్కడ ఇక 150 శాతానికిపైగా రిటర్న్లు వచ్చాయి. ఇంకా వార్షిక ప్రాతిపదికన 2.50 శాతం వడ్డీ అదనం. ఇప్పుడు రూ. లక్ష ఇన్వెస్ట్ చేస్తే ఎంతొచ్చిందో చూస్తే గ్రాముకు రూ. 4020 లెక్కన రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి 24.87 గ్రాముల బంగారం వచ్చింది. ఇప్పటి రూ. 10,070 లెక్కన ఈ మొత్తం రూ. 2.50 లక్షలకు చేరింది. దీనికి వడ్డీ అదనం. 2020-21 సిరీస్ విషయానికి వస్తే ఇష్యూ ధర రూ. 5334 గా ఉండగా రూ.50 డిస్కౌంట్‌తో రూ. 5,284 అయింది. ఇక్కడ రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి వడ్డీ కాకుండా రూ. 1.90 లక్షలు వరకూ వచ్చాయి. ఇపుడు ఈ బాండ్లకు చెల్లింపులు చేయాల్సి వస్తోంది.



## రూ.138 కోట్ల సమీకరణకు టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ ఐపిఒ

**ముంబయి, ఆగస్టు 9:** టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ సంస్థ కొత్తగా ఐపిఒకు వస్తోంది. మురుగుజలాల శుద్ధిచేసే వ్యవస్థలున్న ఈ కంపెనీ మౌలికవనరుల వృద్ధికి ఎక్కువ కృషిచేస్తోంది. సెబీ వదనద ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. కొత్తగా 95.05 లక్షల ఈక్విటీ వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్ పద్ధతిలో 23.76 లక్షల వాటాలు ప్రమోటర్ కార్తికేయ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఐపిఒద్వారా విక్రయిస్తుంది. మొత్తం 138 కోట్లు రాబట్టాలని అంచనావేసింది. వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకోసం వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది 1998లో ప్రారంభం అయిన ఈసంస్థ టర్న్‌కీ ఇంజినీరింగ్; ప్రొక్యూర్‌మెంట్; కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టులుచేపడుతుంది. వృధాజలాల శుద్ధి వ్యవస్థలకు ఎక్కువ పనిచేస్తుంది. అలాగే విద్యుత్ ట్రాన్స్‌మిషన, పంపిణీ ప్రాజెక్టుల నిర్వహణ పర్యవేక్షణను కూడా నిర్వహిస్తుంది. నమామి గంగే, అటల్‌మిషన్ ఫర్ రిజువనేషన్, అర్బన్‌ట్రాన్స్‌ఫార్మేషన్, పిఎం గాంవ్‌సడక్ యోజనలతోపాటు ఎడిబి వంటి బ్యాంకు ప్రాయోజితనిధులతోచేపట్టే ప్రాజెక్టులుక ఊడా చేస్తున్నది. ప్రస్తుతం సంస్థకు ఉన్న ప్రాజెక్టులు రూ.685.3 కోట్లవిలువైనవి ఉన్నాయి. వీటిలో జెవీ ప్రాజెక్టులు 383.86 కోట్లు ఉన్నాయి. టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ రాబడులు 279.56 కోట్లుగా ఉంటే నికర లాభం కూడా 28.20 కోట్లరూపాయలు ఆర్జించినట్లు ప్రకటించింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో లిస్టింగ్‌చేయాలనినిర్ణయించింది. కంబాట్టా సెక్యూరిటీస్ బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్; బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రారుగా వ్యవహరిస్తున్నది.




## 43% పెరిగిన ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రభుత్వరంగ బ్యాంకులు తొలిత్రైమాసికంలో గతంలో ఎన్నడూలేనంతగా అధిక లాభాలు ఆర్జించాయి. తొలిత్రైమాసికంలో 44,218 కోట్లరూపాయలు ఆర్జించాయి. గత ఏడాది తొలిత్రైమాసికంతో పోలిస్తే 11 శాతంగా ఉన్నాయి. వీటిలో బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ భారీస్థాయిలో రాబడి, లాభాలు సాధించింది. మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాల్లో 43శాతం వాటా ఎస్‌బిఐకే ఉంది. మొత్తం 12 ప్రభుత్వరంగా బ్యాంకులు సమిష్టిగా గత ఏడాది ఇదే కాలంలో రూ.39,974 కోట్లు ఆర్జించాయి. ఈ ఏడాది తొలిత్రైమాసికంలో 12 పిఎస్బీల్లో 4244 కోట్లు అదనంగా లాభాలు సమకూరాయి. ఎస్‌బిఐ గత ఏడాదికంటే 12శాతం లాభాలు పెంచుకుని రూ.19,160 కోట్లు ఆర్జించింది. ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు 76శాతం లాభాలు పెంచుకని 1111 కోట్లు ఆర్జించింది. పంజాబ్ సింధ్‌బ్యాంకు 48శాతం వృద్ధిని నమోదుచేసి రూ.269 కోట్లు ఆర్జించింది. ఇక బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 23.2శాతం పెరిగి 1593 కోట్లు, ఇండియన్ బ్యాంకు 23.7శాతంపెరిగి 2973 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32.8శాతంపెరిగి 1169కోట్లు నికరలాభాలు పెంచుకోగలిగాయి. ఇక పంజాబ్‌నేషనల్ బ్యాంకు మాత్రం కొంత క్షీణించింది. తొలిత్రైమాసికంలో 48శాతం క్షీణించి 1675 కోట్లు ఆర్జించింది. ఇదే గత ఏడాది తొలిత్రైమాసికంలో 3252కోట్లు సాధించిన బ్యాంకుఈసారి క్షీణించింది. తొలిత్రైమాసిక ఫలితాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు స్థిరాస్తులపరంగాను, లాభాల పరంగాను కొంత రికవరీ సాధించినట్లే చెప్పుకోవచ్చు.

## వాణిజ్యం



## స్వల్పంగా దిగివచ్చిన పసిడి ధర!

**ముంబయి, ఆగస్టు 9:** బంగారం ప్రియులకు గుడ్‌న్యూస్ చెప్పింది బులియన్ మార్కెట్. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారంధరలు చుక్కలను తాకిన సంగతి తెలిసిందే. గడచిన ఐదారు రోజులుగా బంగారంధరలు ఒక్కసారిగాపెరిగాయి. దీనివల్ల కొనుగోళ్లు కాస్త మందగించాయి. కొనాలంటేనే హడలెత్తిపోయేపరిస్థితి అయితే శనివారం బులియన్ మార్కెట్‌లో తులం బంగారంధర రూ.270తగ్గింది. వెండిధరలు కూడా ఉపశమనం కలిగిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.270 తగ్గి 1,03,040 వద్దట్రేడ్ అయింది.22 క్యారెట్ల బంగారంధర రూ.250 తగ్గి తులం బంగారంధరలు రూ.94,450వద్దట్రేడ్ అయ్యాయి. మరోవైపు 18 క్యారెట్ల బంగారంధరలు కూడా రూ.210 తగినగ పదిగ్రాములు రూ.77,280 వద్దట్రేడ్ అయింది. వెండిధర మాత్రం కాస్త ఉపశమనం కలిగించింది. కిలో వెండి రూ.1.17 లక్షలగా ట్రేడ్ అవుతోంది. చెన్నైలో మాత్రం కిలో వెండిధర రూ.1.27 లక్షలు ఉండా ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరులో మాత్రం 1.17 లక్షలుగా ట్రేడ్ అయింది.



## భారత్ మత్స్య ఉత్పత్తులకు అమెరికా టారిఫ్ ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన 50శాతం సుంకాలపుణ్యమా అని భారత సముద్రచేపల ఎగుమతులకు విఘాతం కలిగింది. గత ఏడాదిసుమారు రెండు బిలియన్ డాలర్ల విలువైన మత్స్య ఉత్పత్తులను అమెరికాకు పంపించిన భారత్ ఇపుడు సుంకాలపుణ్యమా అని చేయలేనిపరిస్థితి ఉంది.
ఎక్కువగా నెమలి, చెర్రీలు తినేవారు. బారత్ వాటిని ఎక్కువగా ఎగుమతిచేసేది. ఇపుడు ఈ పన్నుల పెరుగుదలవల్ల ధరలు పెరుగుతాయి. పదేళ్లక్రితం మత్స్యపరిశ్రమ వాటా దేశ జిడిపిలో 0.4శాతం ఉండేది. అలాంటిది ప్రస్తుతం 0.6శాతంవరకూ ఉంది. భారత్ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 4.4శాతంకంటే ఎక్కువ వాటాతో ఉంది. భారత సముద్రచేపల్లో 74శాతం నెమలి, చెర్రీ, క్రాబ్, లాబ్‌స్టర్ వంటి వాటినే ఎక్కువ పెంపకం చేస్తారు. అమెరికా ఆర్డర్లు తగ్గితే సముద్రచేపల వ్యాపారం భారీగా తారుమారు అవుతుంది. ప్రస్తుతంభారత్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల పరంగా చైనా, అమెరికా మార్కెట్లపైనే ఎక్కువ ఆధారపడింద.ఇ ఇపుడు కొత్త దేశాల మార్కెట్లను అన్వేషించుకోవాల్సి ఉంటుంది. ఒక మార్కెట్‌పై ఎక్కువ ఆధారపడటం కూడా ఇపుడు అనర్థాలను తెచ్చిపెడుతోంది. పన్నుల పెరుగుదలు, అమెరికా సుంకాలతో ఇపుడు ఈ రంగానికి పెద్ద ఆర్థిక భారం పడుతుంది. ఎగుమతులపై పెరిగిన సుంకాలతో ఉత్పత్తులధరలు పెరుగుతాయి. దీనితోసముద్రచేపతల అమ్మకాలు తగ్గి రాబడులు కూడా గణనీయంగా తగ్గిపోతాయి.
దీనివల్లమత్స్యకారులు, వ్యాపారులు, ఎగుమతిదారులకు విపరీతనష్టం తప్పదని అంచనాలు వేస్తున్నారు. ఉత్పత్తిదారులతోపాటు వాటిని శుద్ధిచేసే రంగంలోను, ప్యాకేజింగ్ ఇతర అనుబంధ రంగాల్లో లక్షలాదిమంది కార్మికులు లబ్ధిపొందుతున్నారు. వీరంతా ఇపుడు ఉపాధినష్టపోయే ప్రమాదం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.